స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంగ్రేజీ దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 185 | హైదరాబాదు గురువారం 5-10-89 | పుటలు: 8 వెల: రు. 1-30 పైసలు

ఢిల్లీలో పేలుడు: 5గురిమృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: ఉత్తర ఢిల్లీలోని సదార్‌బజార్ ప్రాంతంలో సంభవించిన బాంబు పేలుడువలన బుధవారం ఐదుగురు చనిపోయారు.

ఘోర్‌వాలీ గలీలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు.

ఈ పేలుడులో పతిమా, పాబిబా అనే మహిళలతోపాటు, మమ్మో, నల్మా అనే పిల్లలు చనిపోయారు. ఒకపురుషుడి వివరాలుమాత్రం ఇంకా తెలియలేదు. ఒకమర్రిచెట్టు క్రిందడన్న బెంచిక్రింద ఈ బాంబు పేలినట్లు ప్రత్యక్షసాక్ష్యాల కథనం. ఒకే కుటుంబానికిచెందిన మహిళలు, పిల్లలు ఈ బెంచిపై కూర్చుని ఉండగా ఈ బాంబు పేలింది.

పేలుడువలన మృతదేహాలు 30 అడుగుల దూరంలో చెల్లాచెదురుగా పడిపోయాయి. చెట్టుపైనకూడా కొన్నిభాగాలు పడిఉన్నట్లు తెలుస్తోంది.

ఆ ప్రాంతంలోని దుకాణాలు తెరిచిన తరువాతగనక బాంబు పేలిఉంటే మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండేదని పోలీసులు తెలిపారు.

అబ్దుల్ రజ్జాత్ అలియాస్ నన్ను అనే అతను ఈ ప్రాంతంలో స్కూటర్, సైకిల్‌స్టాండును నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

బషీర్ అనే 45 ఏళ్ల అతను ఈ ప్రమాదంలో గాయపడినట్లు నన్ను చెప్పారు. బషీర్‌ను స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. పేలుడు సంభవించిన 20 నిముషాల్లోపు పోలీసు, అగ్నిమాపక పారెన్సిక్‌దళాలు ఈ ప్రాంతానికి హుటాహుటిన చేరుకున్నాయి.

లెఫ్టినెంట్ గవర్నర్ రోమేష్ భండారి ఈ ప్రాంతాన్ని సందర్శించి మృతుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సహాయాన్ని ప్రకటించారు.

ఈ ప్రాంతంలోని కొంతమందిని ప్రశ్నించటానికి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో పేలినబాంబువంటిదే ఈ బాంబు అని పోలీసులు అనుమానిస్తున్నారు. అదే విధంగా ఈ పేలుడువెనక ఉగ్రవాదుల హస్తం ఉండవచ్చునికూడా పోలీసులు భావిస్తున్నారు.

ఆర్వీ విచారం

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ సదార్‌బజార్‌లో సంభవించిన బాంబుపేలుడుపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఘాతుక చర్యని తీవ్రంగా ఖండించారని ఆయన ఒక ప్రత్యేక సందేశంలో పేర్కొన్నారు. అయితే జాతిసమైకత్యను, మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని మరువరాదని ఆయన స్పష్టం చేశారు.

గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుతూ మరణించిన వారికుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రైతుబాబు 'సంక్షేమ ప్రకటనకు రామముద్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 4:

రాష్ట్ర కర్షకపరిషత్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, విత్తూరు, శ్రీకాకుళం, కరీంనగర్ జిల్లాలలో ఎగువభూములలో రైతుల అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించాలని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

విత్తూరు జిల్లాకు రెండు కోట్లు, శ్రీకాకుళం జిల్లాకు రెండుకోట్లు, ఆదిలాబాద్, కరీంనగర్‌జిల్లాలలో ఎగువభూములకు కలిపి రెండు కోట్లు రూపాయలను కర్షక అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

4 జిల్లాల రైతులకు 8 కోట్లఖర్చుతో అభివృద్ధికార్యక్రమాలు చేపడుతున్నట్లు కర్షకపరిషత్ మాజీవైర్మన్ శ్రీ నారా చంద్రబాబునాయుడునిన్ననే ప్రకటించారు.

కర్షక అభివృద్ధికార్యక్రమాలను సమర్థవంతంగా సత్వరం అమలుచేయడానికి ప్రతిజిల్లాకు ప్రత్యేకఅధికారిని నియమిస్తున్నామని విత్తూరుజిల్లాకు శ్రీ గోపీనాథ్‌రెడ్డిని, కరీంనగర్, ఆదిలాబాద్‌జిల్లాలకు, ప్రకాశంజిల్లా కలెక్టర్‌గా ఉన్న శ్రీ శాస్త్రిని, శ్రీకాకుళంజిల్లాకు ప్రత్యేకఅధికారిగా మరొక సమర్థవంతుడైన అధికారిని నియమిస్తున్నామని ఆయన తెలిపారు.

వ్యవసాయఅభివృద్ధికార్యక్రమాలలో ప్రజల సన్నిహితత్వం పెంపొందింపచేయడానికి, అనుభవంతోకూడిన అభివృద్ధికార్యక్రమాలను చేసిచూపడం, భూగర్భజలాలను ఏ విధంగా అభివృద్ధిచేసి వినియోగించాలో రైతులకు తెలియచెప్పడం కర్షక అభివృద్ధి కార్యక్రమాల ఆక్కుమని ముఖ్యమంత్రి వివరించారు.

ఆధునిక వ్యవసాయ పరికరాలతో పంటలను ఉత్పత్తిని ఏ విధంగా పెంచాలి, రైతులగిట్టుబాటుధరలు, లాభాలు ఏ విధంగా ఉండాలి అనే అంశాలనుకూడా ఈ కార్యక్రమంలో ఉంటాయని వ్యవసాయసిబ్బంది ఈ కార్యక్రమాల అమలులో రైతులకు తోడ్పడతారని ఆయన తెలిపారు.

కర్షకపరిషత్ అభివృద్ధికార్యక్రమాలను ప్రయోగాత్మకంగా ఈ నాలుగుజిల్లాలలో అమలుజరిపిన తరువాత మిగిలిన జిల్లాలలో ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.

రాష్ట్ర ఎన్టీపోల డిమాండ్లపాదనకు నిరవధికసమ్మె జరుపుతామని ఎన్టీపో నాయకులుచేసిన ప్రకటనను ముఖ్యమంత్రి, దృష్టికితీసుకురాగా ఆ విషయం నాకు తెలియదు. వారి సమస్యలు నాకు చెప్పారు. ఈ విషయంలో మంత్రిమండలి ఉపసంఘాన్ని వేసాం. ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని పరిశీలించవలసిందిగా ఆదేశించాను అని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన పరిశ్రమలకు వాణిజ్యసన్నుల రాయితీలు పారిశ్రామికవర్గాలలో ప్రోత్సాహాన్ని కల్గించాయని గుజరాత్ రాష్ట్రంలో అహమ్మదాబాద్‌కుచెందిన నిర్మా ఇండస్ట్రీస్‌సంస్థ రాష్ట్రంలో 300 కోట్ల రూపాయల పెట్టుబడులతో రెండు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ముందుకు వచ్చిందని, 200 కోట్ల రూపాయలవ్యయంతో విశాఖపట్నంలో లీనాల్ అల్కాహాల్ బెంజిన్ ఫ్యాక్టరీని, మచిలీపట్నంలో 100 కోట్ల రూపాయలవ్యయంతో షోధా ఫ్యాక్టరీని ఈ సంస్థ నెలకొల్పుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు తెలిపారు.

బుధవారం అబిడ్స్‌లో తననివాసగృహంలో జరగిన రాష్ట్రమంత్రివర్గం అత్యవసరం సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ రెండు పరిశ్రమలకు కేంద్రప్రభుత్వం పారిశ్రామిక లైసెన్స్‌లను

(మిగతా 2వ పేజీలో)

విశ్వామిత్రుని సస్పెన్స్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 4:

తాను నిర్మిస్తూ, నటిస్తూ, దర్శకత్వంవహిస్తున్న "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చలనచిత్రం ఎప్పుడు విడుదలచేసేది ఇప్పుడే చెప్పను. సస్పెన్స్‌లో ఉంచుతాను అని ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అన్నారు.

బుధవారం సాయంత్రం అబిడ్స్ [illegible] ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "బ్రహ్మర్షివిశ్వామిత్ర" చలనచిత్రం ఎప్పుడు విడుదలచేస్తారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

బ్రహ్మర్షి విశ్వామిత్ర చలనచిత్రం విడుదలకు సెన్సార్‌సమస్యలుకూడా ఉన్నాయి. నదిలోదూకినపుడు అన్ని సమస్యలను ఎదుర్కోవాలి, సహించాలి. ఏదోవిధంగా దీక్ష, దక్షతతో ఈ చిత్రాన్ని నిర్మించి విడుదలచేస్తాం అని ఆయన అన్నారు.

"బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రం నిర్మాణంవిషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన రిట్‌పిటీషన్లపై తన తరపున ప్రముఖన్యాయవాది శ్రీ శశిభూషణ్ వాదిస్తారని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

నిరవధికసమ్మెకు ఎన్జీఓలనిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు రాష్ట్రంలోని 10 లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల వారి పొక్కులను కాలరాస్తూ, న్యాయబద్ధమైన వారి కోర్కెలను హరించివేస్తూ, నియంతృత్వ, నిరంకుశ, పాసిస్టు విధానాలను అవలంభిస్తున్నారని, ఆయన ధోరణికి వ్యతిరేకంగా ఈ నెల 31వ తేదీ తరువాత ఏ క్షణంనైనా నిరవధిక సమ్మెను చేపట్టి ప్రభుత్వాన్ని చావుదెబ్బ తీస్తామని పేర్కొంటూ సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు శ్రీ పి.వి.రమణయ్య, శ్రీ బి.స్వామినాథం, శ్రీ భట్టాపురం మోహనరెడ్డిలు బుధవారం మధ్యాహ్నం విలేఖరుల సమావేశంలో తీవ్రంగా హెచ్చరించారు.

ప్రతి ఏడాది ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఎన్జీవోలను ఎప్పటికప్పుడు క్షుభ్యపెడుతూ, వారి కన్నీటినితుడుస్తూ తన సహజ ట్రిక్కులతో కాలంవెళ్ళబుచ్చుతున్నారే తప్ప ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఎన్జీవో నాయకులు విమర్శించారు.

సమ్మెకాలంనాటి జీతంయివ్వండి

"సమ్మెకాలం నాటి 53 రోజుల వేతనం ప్రభుత్వం ఇవ్వి తీరాలనీ, ఈ విషయంలో ముఖ్యమంత్రి మమ్మల్ని తప్పదారి పట్టిస్తే క్షమించం" అని శ్రీ పి.వి. రమణయ్య అన్నారు. ఈ సమ్మె ప్రతిపాదనను 1000 మంది ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల నాయకులు ఏకగ్రీవంగా అంగీకరించారని ఆయన అన్నారు. కాగా సమ్మెకు ముందునా ఈనెల 26వ తేదీన పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపచేస్తామని చెప్పారు.

సచివాలయస్థంభన

ఉద్యోగులను కార్యాలయాలకు వెళ్ళనియ్యకుండా, ఉపాధ్యాయులను కళాశాలలకు, పాఠశాలలకు పోనియ్యకుండా, కార్మికులను వర్క్‌షాపులకు, కర్మాగారాలకు వెళ్ళనియ్యకుండా తాము నిర్బంధిస్తామనీ, ఆ మేరకు 26వ తేదీన ప్రభుత్వ కార్యకలాపాలను పూర్తిగా స్తంభిం

(మిగతా 2వ పేజీలో)

బుధవారం జైల్‌భరో సందర్భంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు, శ్రీ వి. హనుమంతరావు. అల్వాల్ పోలీస్ స్టేషన్‌వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న పి.సి.సి(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రసేనారెడ్డి.

'జైల్‌భరో'లో 74వేలమంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:

తెలుగుదేశ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పి.సి.సి(ఐ) చేపట్టిన సత్యాగ్రహ ఉద్యమంలో రెండవదశగా నగరశివారు ప్రాంతాల్లోని వివిధ మునిసిపాలిటీలలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ఆయా పోలీసు స్టేషన్ల వద్ద సత్యాగ్రహం నిర్వహించి అరెస్ట్ అయ్యారు.

రాష్ట్రవ్యాప్తంగా 74వేల మంది కార్యకర్తలు అరెస్టయినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

మున్సిపాలిటీలలో దాదాపు 4,500 మంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారని పోలీస్‌అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ సి.జగన్నాథరావు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఉమాదేవి, పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి.హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ నరహరి, ఉప్పల్ మునిసిపల్ చైర్మన్ శ్రీ పి.శివారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఆదిత్‌లీ, ఘట్‌కేసర్ మండలాధ్యక్షులు శ్రీ కె.సురేందర్, కౌన్సిలర్లు శ్రీమతి టి.రాజ్యలక్ష్మి, శ్రీ అంజిరెడ్డి, శ్రీ కుర్షీద్ తదితర నాయకులతోపాటు యూత్‌కాంగ్రెస్ కార్యకర్తలు, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అరెస్టయిన కార్యకర్తలు మున్సిపాలిటీల వారీగా ఉప్పల్‌లో 699 మంది, మల్కాజ్‌గిరిలో 800 మంది, అల్వాల్‌లో 800 మంది, బాలానగర్‌లో 350 మంది,

(మిగతా 2వ పేజీలో)

మళ్ళీ రామ'దండుయాత్ర'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:

రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి, పార్టీపరంగా విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టాలి, పార్టీ కాడర్‌ను విధిగా పటిష్ఠం చేయాలనే విషయాలను అంచనా వేయడానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ జనచైతన్య యాత్రలను నిర్వహించాలని తలపెట్టింది.

రేపు పార్టీ అధిష్ఠానవర్గంతో ఈ అంశాలను చర్చించి జనచైతన్య యాత్రలను ఖరారు చేస్తామని తెలుగుదేశం పార్టీ విధానపరిషత్ సభ్యుడు, కర్షక పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు, పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ పి.అశోక గజపతిరాజు బుధవారంనాడు పత్రికావిలేఖరులకు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నామని ఈ ప్రణాళిక ఇంకా పూర్తికాలేదని ఎన్నికలలో ఈ ఎన్నికల ప్రణాళిక ఖరారు అవుతుందో ఇప్పుడే చెప్పలేమని గత మూడు రోజులనుంచి పార్టీ ఎన్నికల ప్రణాళిక అంశాలను చర్చిస్తున్నామని వారు తెలిపారు.

తెలుగుదేశంపార్టీలో చేరడానికి అనంఖ్యాకంగా ప్రజలు ముందుకు వస్తున్నారని వారు చెప్పారు.

రాష్ట్ర కర్షక పరిషత్ సభ్యుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకటరావు తెలుగుదేశంపార్టీలో చేరడానికి ఆసక్తిని కనబరుస్తున్నారని వారు తెలిపారు.

సీట్లసర్దుబాటు

రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు ఇంకా ఖరారు కాలేదని ఇంకా సంప్రదిం

(మిగతా 2వ పేజీలో)

చెన్నాసాబ్! తానాషాహీ ఛోడో!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా. మర్రి చెన్నారెడ్డి అందరినీ కలుపుకొని పోతూ, అందరి సలహాలను స్వీకరిస్తూ నిర్ణయాలు తీసుకోవాలేగానీ మనసుకు తోచినట్లు చేస్తే మంచిదికాదనీ, 'తానాషాహీ' పనికిరాదని పి.సి.సి. ప్రధాన కార్యదర్శి, అసమ్మతి వాదవాయకుడు డా. కె. కేశవరావు వ్యాఖ్యానించారు.

పి.సి.సి.లో వెనుకబడిన తరగతులవారి పట్ల కొనసాగుతున్న వైఖరిగూర్చి చర్చించి ఢిల్లీ నుంచి ఈవాళ నగరానికి వచ్చిన శ్రీ కేశవరావు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ పైవిధంగా వ్యాఖ్యానించారు. పార్టీలో మెజారిటీగా వున్న బలహీన-వెనుకబడిన వర్గాలవారికి గౌరవంతో పాటు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని శ్రీ కేశవరావు శ్రీ చెన్నారెడ్డిని సూచించారు.

ఇదే విధంగా పార్టీకి విధేయులైన యువకులకి ప్రాధాన్యత కల్పించాలనీ, మొన్నటికి మొన్న వచ్చిన కొత్తవారికి పదవుల పగ్గంచి తమ నెత్తిన రుద్దరాదని కూడ ఆయన సూచించారు. "పి.సి.సి. అంటే ఏమిటనుకుంటున్నారు? కేవలం ముగ్గురు, నలుగురు సభ్యులతో కూడిన కమిటీ కాదనే విషయాన్ని వారు గమనించాలి" అని ఆయన పేర్కొన్నారు.

"ఇకనైనా ప్రిస్టేజీకి పోకుండా వెనుకబడిన తరగతుల వారికి 50శాతం ప్రాతినిధ్యం కల్పించాలి" అని ఆయన శ్రీ రెడ్డిని కోరారు.

"మేము పార్టీని వదిలే ప్రసక్తే లేదు. మాకు రాజీవ్‌గాంధీ లీడర్. గతంలో పార్టీని వదిలేసి మళ్ళీ వచ్చిన వాళ్ళే మాపై పెత్తనాన్ని చెలాయిస్తున్నారు. అయితే వొక విషయం-మా అందరిమీద వొక ప్రత్యేక బాధ్యతవుంది. పి.సి.సి. ఏం చేస్తుందో చూడకుండా వారి గ్రూపిజానికి లోనుకాకుండా, పి.సి.సి. నాయకత్వాన్ని విన్నచూపును ఖాతరు చేయకుండా జనానికి రాజీవ్‌గాంధీ సందేశాన్ని అందిస్తాం. ఈ నెల మధ్యలో పార్టీలోని వెనుకబడిన తరగతులవారితో, బలహీన వర్గాలవారితో నగరంలో బహిరంగ సభను ఏర్పాటు చేస్తాం" అని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చెన్నారెడ్డి వెనుకబడిన తరగతుల వారికి వ్యతిరేకి అని తాను చెప్పబోవటంలేదనీ, అయితే వె.బ.త వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించమని ఎ.ఐ.సి.సి. ఆదేశించినా ఆచరణలో చూపకపోవటం విచిత్రమని ఆయన జవాబిచ్చారు.

పదకొండు డి.సి.సి.ల మార్పులను ఎ.ఐ.సి.సి. చేయలేదనీ, శ్రీ చెన్నారెడ్డే చేశారనీ, దమ్ముంటే డి.సి.సి.లలో 50 శాతం వె.బ.త వర్గాలవారికి ప్రాతినిధ్యమిస్తే అధిష్ఠాన వర్గం సైతం సంతోషిస్తుందని ఆయన అన్నారు.

పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మదన్‌మోహన్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతర కరమైనవిగా వున్నాయని శ్రీ కేశవరావు విమర్శించారు. "పదకొండు డి.సి.సి.లు ఇంకా అప్రూవ్ కాలేదని ఇవాళ మదన్‌మోహన్ అన్నారు. తొలిసారిగా మదన్ నిజం మాట్లాడాడు. అయితే అక్రమంగా డి.సి.సి.లకు కార్యవర్గాలను ప్రకటించడమేమిటి" అని ఆయన ప్రశ్నించారు.

11నుండి పార్లమెంటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: పార్లమెంట్ ఉభయసభలు ఈ నెల 11న తిరిగి సమావేశమవుతాయి. ఈ సమావేశాలు ఈ నెల 16వరకు జరుగుతాయని బుధవారం ఇక్కడ వెలువడిన ఒక అధికార ప్రకటన పేర్కొన్నది.

నాదియాడ్ ఘటనపై రామ్‌మనోహర్ న్యాయవిచారణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: గుజరాత్‌లోని నాదియాడ్ ప్రధాన న్యాయమూర్తికి పోలీసులు సంకెళ్లువేసి అగౌరవంగా ప్రవర్తించిన సంఘటనపై విచారణ జరపడానికి అలహాబాద్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ రామ్‌మనోహర్ సాహిని సుప్రీం కోర్టు బుధవారం నియమించింది.

జస్టిస్ రామ్‌మనోహర్ 4 వారాలలో విచారణ నివేదికను సమర్పిస్తారు.

గమనిక: ఈ చిత్రంలోని పాటను రేపురాత్రి ప్రసారమయ్యే చిత్రలహరి కార్యక్రమంలో చూసి ఆనందించండి.



నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

*దేవి 70ఎం.ఎం.(ఎ.సి.)హైదరాబాద్*మీరా డీలక్స్(ఎ.సి.)ఖైరతాబాద్ *అంజలి-సికింద్రాబాద్*శోభన (ఎ.సి.)బాలానగర్ 11-00,2-00,6,00,9-00*సత్యం 70ఎం.ఎం. (ఎ.సి.)అమీర్‌పేట *కోఠార్క్ 70 ఎం.ఎం. (ఎ.సి.)దిల్‌సుఖ్‌నగర్*నవరంగ్ ఎ.సి.-జాంబాగ్*శ్రీదేవి (ఎ.సి.)మలకపేట*శ్రీనివాస-ఉప్పల్ 11-45,2-45,6-45,9-45*సుప్రీమ్ 70 ఎం.ఎం.(ఎ.సి.)పటన్‌చెరువు *జ్యోతి(ఎ.సి.)రామచంద్రాపురం 12-00,3-00,7-00,10-00 *రాఘవేంద్ర 70 ఎం.ఎం(ఎ.సి.)మల్కాజ్‌గిరి *శ్రీరమణ 70 ఎం.ఎం.(ఎ.సి.) అంబర్‌పేట*మేనక థియేటర్(ఎ.సి.) లాల్‌దర్వాజ11-00,2-00,6-00,9-00* 9-10-89 సోమవారం నుండి వెంకటరమణ70ఎం.ఎం. (ఎ.సి.)కాచిగూడ ఉదయం 11-15గం.ఆటలు *తెమిని పిక్చర్స్‌ప్యాలెస్-వరంగల్*వెంకటరమణ-వరంగల్ *శ్రీదేవి-హనుమకొండ*శ్రీనివాస-ఖమ్మం*సుందర్-ఖమ్మం *రాజరాజేంద్ర-నిజామాబాద్*నటరాజ్-నిజామాబాద్ (ఉదయం ఆటలు)

అడ్వాన్స్‌బుకింగ్: దేవి 70ఎం.ఎం.(ఎ.సి.)లో రోజూ ఉదయం 11 గం.నుండి 1 గం.వరకు మరియు సాయంత్రం 4 గం. నుండి 5 గం.ల వరకు కలదు. డిస్ట్రిబ్యూటర్స్.

స్త్రీ, శిశుసంక్షేమానికి 280 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4: స్త్రీ, శిశుఆరోగ్యం, పోషకాహారం కోసం రూ. 280 కోట్ల బృహత్ పథకాన్ని ప్రపంచబ్యాంకు సహాయంతో రాష్ట్రంలో అమలుపరచనున్నామని, దీనికి సంబంధించి అనుమతికోసం నివేదికను కేంద్రప్రభుత్వానికి కూడా పంపిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ, అప్పల సూర్య నారాయణ తెలిపారు.

బుధవారం మంత్రి ఇక్కడ ఒక పత్రికాప్రతినిధుల సమావేశంలో పైవిధంగా పేర్కొంటూ ఈ పథకంగురించి ప్రపంచబ్యాంకు అధికారులతో చర్చలుజరిపామని, అరు సంవత్సరాల్లో ఈ పథకం పూర్తవుతుందని అన్నారు. ప్రతియేట రాష్ట్రంలో ప్రభుత్వం తమ వాటా క్రింద రూ. 10 కోట్లు కేటాయిస్తుందని మిగతా డబ్బు ప్రపంచబ్యాంకు ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భవనాలనిర్మాణంకోసం రూ. 5 కోట్లు కేటాయించామని, ఒక్కొక్కభవనానికి రూ. 8 లక్షలు ఖర్చవుతుందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో రూ. 2,210 ఎస్.సి. హాస్టళ్లు ఉండగా అందులో 900 భవనాలు నిర్మించామని, 13,045 బి.సి. హాస్టళ్ళు ఉండగా 260 నూతనభవనాలు నిర్మించామని ఆయన తెలిపారు.

ఇంకా మిగతాభవనాలు నిర్మించడానికి 'వాడ్కో' ను రూ. 100 కోట్లు, బ్యాంకులను రూ. 10 కోట్లు ఆర్థికసహాయం అడిగామని ఆయన అన్నారు.

1987నుంచి ప్రభుత్వం నిర్ణయంమేరకు వెనుకబడిన తరగతులవారికి తక్కువసంఖ్యలోనే ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నామని మంత్రి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

రక్షణరంగంలోనే పెద్దదైన అంబేద్కర్ భవనాన్ని రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించామని, పెళ్లిళ్ళకు, ఉత్సవాలకు ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వడానికి ఎవ్వరికి అధికారం ఇవ్వాలన్న విషయం ముఖ్యమంత్రితో చర్చించిన తరువాత ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఘట్‌కేసర్‌లో భాగ్యనగర్ బగీచా

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4: రంగారెడ్డిజిల్లాలోని ఘట్కేసర్ మండలంలోవున్న 700 ఎకరాలలో గురువారం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు "భాగ్యనగర్ నందనవనము"ను ప్రారంభిస్తారని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ కె. సురేందర్ రెడ్డి తెలిపారు.

బుధవారం మంత్రి సచివాలయంలో ఏర్పాటుచేసిన పత్రికావిలేకరుల సమావేశంలో పైవిధంగా పేర్కొంటూ ఈ నందనవనంకోసం రూ. 15 లక్షలు కేటాయించామని, ఇందులో పులులు, చిరుతలు, సింహాలు తప్ప మిగతా అన్ని రకాల జంతువులు స్వేచ్ఛగా పెరుగుతాయని అన్నారు.

కొంతస్థలాన్ని సందర్శకులకోసం కేటాయించి, పార్కును అభివృద్ధిచేస్తామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో 18 అభయారణ్యాలువున్నాయని, దేశంలోనే అతిపెద్దదైన అభయారణ్యం నాగార్జునసాగర్-శ్రీశైలంలో వుందని ఆయన అన్నారు.

అభయారణ్యాలను అభివృద్ధిచేయడానికి రాష్ట్రప్రభుత్వం రూ. 90 లక్షలు కేటాయించగా, రూ. 50 లక్షలు కేంద్రప్రభుత్వం ఇచ్చిందని ఆయన తెలిపారు.

1976లో ప్రవేశపెట్టిన 265 మొసళ్ళసంఖ్య ప్రస్తుతం 400కు పెరిగిందని, 1972లో ప్రవేశపెట్టిన 36 పులులసంఖ్య ప్రస్తుతం 235కు పెరిగిందని, 1986లో ప్రవేశపెట్టిన 3 పక్షులు ప్రస్తుతం 60కి పెరిగాయని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో నల్లచారలున్న పులుల సంఖ్య 235, చిరుతలసంఖ్య 301 వున్నాయని అన్నారు.

పులులలో 79మగవి, 91 ఆడవి, 25 పిల్లలుకాగా 40 గుర్తుపట్టనివున్నాయని ఆయన వివరించారు.

రాష్ట్రంలోవున్న 23 జిల్లాల్లో ఈ పులులు కేవలం 13 జిల్లాల్లోనే వున్నాయని మంత్రి తెలిపారు.

వంటింటి మంటల్లో మాడి మసిఅయిన శ్యామలమ్మ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4: ఏటాన్ చెరు సమీపంలోగల రామచంద్రాపురంలోవుంటున్న శ్రీమతి శ్యామలమ్మ (40) వంట చేస్తున్నపుడు ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోవడంతో ఒళ్ళుకాలి మరణించినట్టు పోలీసులు తెలిపారు. రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

కళాసిగూడలోవుంటున్న శ్రీమతి శోభారాణి (22) స్టౌమీద టీ కాస్తున్నపుడు ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోవడంతో తీవ్రంగా ఒళ్లుకాలి మరణించినట్టు పోలీసులు తెలిపారు. క్షమాంకాళి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిలకలగూడప్రాంతంలో శ్రీరాములు కుమార్తె అంజలి (17) వంటచేస్తున్నపుడు ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని తీవ్రంగా కాలిపోయి మరణించినట్టు పోలీసులు తెలిపారు. చిలకలగూడ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌పరిధిలో శ్రీమతి శోభన స్టౌప్రమాదంలో మరణించినట్టు పోలీసులు తెలిపారు.

బావిలోపడిబాలునిమృతి

చిలకలగూడపోలీస్ స్టేషన్‌పరిధిలో గుర్తుతెలియని బాలుడు బావిలోపడి మరణించినట్టు పోలీసులు తెలిపారు. శవాన్ని గుర్తింపుకోసం గాంధీఆసుపత్రి మార్చురీకి తరలించారు.

గుర్తుతెలియనిశవం

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని శవాన్ని పోలీసులు కనుగొన్నారు.

శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కూకట్‌పల్లి పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీమంత్రిఇంట్లోచోరీ

నారాయణగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకమాజీమంత్రి ఇంట్లో పనిచేస్తున్న వాకిలి 5 వేల రూపాయలు దొంగిలించాడన్న అనుమానంతో గన్‌మాన్ మారన్న, వంటమనిషి లింగన్న, డ్రైవర్‌పాషా వాకిలి యాదగిరిని తీవ్రంగాకొట్టినట్లు పోలీసులు తెలిపారు.

నారాయణగూడా పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

వ్యభిచారిణులఅరెస్టు

నారాయణగూడా పోలీస్ స్టేషన్‌పరిధిలో బస్‌స్టాండ్‌లవద్ద విటులను ఆకర్షించేందుకు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 30మంది మహిళలను నారాయణగూడా పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకట్రాజ్ అరెస్టుచేశారు.

తూర్పుమండలం డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ ఆర్. సీతారామారావు పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి.

వొళ్లుకాలిన మహిళ

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌పరిధిలో శ్రీమతి కుమారి (23) పాలుకాస్తున్నపుడు ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని తీవ్రంగాకాలినట్టు పోలీసులు తెలిపారు. శ్రీమతి కుమారికి గత ఏడాది రాజారావుతో వివాహమైంది.

తీవ్రంగాకాలిన శ్రీమతి కుమారిని చికిత్సకోసం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

ఇద్దరుదొంగలఅరెస్టు

అల్వాల్ సమీపంలో మచ్చుబొల్లారంకు చెందిన ఇద్దరుదొంగలు కిష్టయ్య (16), పాండు (18)లను బొల్లారం పోలీసులు అరెస్టుచేసి వారివద్దనుంచి 3వేల 500 రూపాయలవిలువచేసే దొంగసొత్తును స్వాధీనపర్చుకున్నట్టు రాంగోపాల్‌పేట ఎ.సి.పి. శ్రీ సి.వి. సుధాకర్ రావు తెలిపారు.

బొల్లారం పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కుల్‌దీప్ పెర్సాని నిందితుడిని అరెస్టుచేసి రిమాండుకుపంపారు.

టి.వి.ఎస్ అపహరణ

సికింద్రాబాద్ విమాన్‌నగర్ ప్రాంతంలో ఇంటిబయట పార్కుచేసిన శ్రీ వి. సాంబశివరావుకువెందిన టి.వి.ఎస్ మోపెడ్ (ఎపిఎచ్‌బి 1646)ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. బేగంపేట పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

ఇంటిదోపిడీ

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌పరిధిలో లాలాపేట డైరీ డెవలప్‌మెంట్ క్వార్టర్స్‌లో శ్రీ వి. సూర్యప్రకాశరావుఇంట్లో మంగళవారం రాత్రి గుర్తితెలియని దొంగలుప్రవేశించి 70వేల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలను దొంగిలించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

నిరవధికసమ్మెకు ఎస్జీవోలనిర్ణయం

(1వ పేజీ తరువాయి)

పజేసి ప్రభుత్వాన్ని ఎదురు దెబ్బతీస్తామని శ్రీ రమణయ్య వివరించారు.

చర్చలకుఅవకాశం.

ఇవ్వం

ముఖ్యమంత్రి శ్రీ రామారావు దేసే ఎత్తులు, జిత్తులు, ట్రిక్కులు అన్నీ మాకు తెలుసునని, ఇప్పటికే రాష్ట్రంలోని విద్యావిధానం చిన్నాభిన్నం అయిందని, రామన్న కాలంలో ప్రభుత్వం రాష్ట్రంలోని ఉపాధ్యాయులనుంచి గట్టి దెబ్బను ఎదుర్కొనవలసి ఉంటుందనీ, ఈ విషయంలో విద్యార్థులు నష్టపోయేది చాలా ఉంటుందనీ, అయితే అందుకు బాధ్యత వహించాల్సింది కేవలం ముఖ్యమంత్రేనని శ్రీ బి.మోహన్ రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని దశలలోను విఫలం అవుతోందని శ్రీ మోహన్ రెడ్డి తెలిపారు. 'సబ్ కమిటీ' అని ఒకసారి, మంత్రి మండలి సమావేశమని ఒకసారి, ప్రధానకార్యదర్శితో చర్చలంటూ ఒకసారి చెప్పి ఇప్పటికే ముఖ్యమంత్రి మమ్మల్ని ఎన్నోసార్లు వంచించారు. అయితే నిర్మాణాత్మకమైన చర్చలకు మాత్రమే విలువ ఇస్తామని శ్రీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

గంటలోతేల్చివేయవచ్చు

ముఖ్యమంత్రి శ్రీ రామారావు తలుచుకుంటే ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలను ఒక గంటలో పరిష్కరించివేయవచ్చునని, అయితే ఆయన మొండితనం అందుకు అనుమతించకపోవటం శోచనీయమనీ జంటనగరాల ఎస్జీవోల నాయకుడు శ్రీ గారపాటి విజ్‌డమ్ చౌదరి విమర్శించారు.

గడ్డురోజులువస్తున్నాయ్

రాష్ట్ర ప్రభుత్వానికి రానున్న కాలంలో గడ్డురోజులు వస్తున్నాయనీ, సమ్మెకాలం నాటి 53రోజుల జీతం ఇవ్వని క్షణంలో ఉద్యోగుల క్షణంనుంచి ప్రభుత్వం తీవ్రమైన స్పందనను ఎదుర్కోవలసివస్తుందని శ్రీ బి.స్వామినాథం అన్నారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్రంలోని 1000 మంది ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక వర్గాల ప్రతినిధులు నగరంలో సమావేశమయ్యామనీ, ఈ సమ్మె నిర్ణయం అందరి ఏకగ్రీవ నిర్ణయం అని ఎస్జీవో నాయకులు వివరించారు.

సమ్మెకాలంనాటి 53 రోజుల వేతనంతోపాటు 3 సంవత్సరాల బోనస్, ప్రాజెక్టు అలవెన్స్, అర్జిత సెలవు ప్రభుత్వ ఉత్తర్వు 137 అమలు, కనీస వేతనం రు.740, జంటనగరాలలోని ఉద్యోగులకు 1000 ఎకరాల ఇండ్ల స్థలం కేటాయింపు మొదలైన 40 డిమాండ్లను నాయకులు ప్రతికలవారికి చెప్పారు.

విలేఖరుల సమావేశంలో పాల్గొన్నవారిలో శ్రీ యుతులు సి.వి.రమణయ్య, బి. మోహన్ రెడ్డి, బి.స్వామినాథం, వి.బాబూరావు, కె.ఎం.రసూల్, జి.పూర్ణచంద్రరావు, యు.దస్తయ్యనాయుడు, ఎ.కృష్ణారెడ్డి, కె.ఎల్.ఎన్.రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, ఎ.చంద్రయ్య, జి.రామచందర్, ఆర్.రవీందర్ రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, వి. వెంకట్రావు, ఎ.కుప్పస్వామి, ఎం. ఎ.రహీమ్, రవిప్రకాష్, కె.నారాయణ, గారపాటి విజ్‌డమ్ చౌదరి, రాజమల్లయ్య మొదలగువారు ఉన్నారు.

జగన్నాథుని నియమాలు ఉల్లంఘించిన భజన్‌లాల్

భువనేశ్వర్, అక్టోబర్ 4: పూరి జగన్నాథస్వామి ఆలయంలోకి తుపాకి ధరించి ఉన్న భద్రతాధికారితో కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ భజన్‌లాల్ ప్రవేశించి తప్పుచేశారని, పాపపరిహారంగా శ్రీ భజన్‌లాల్ ఉపవాసం పాటించి గోదానం చేయాలని పూరి జగద్గురు శంకరాచార్య అన్నారు.

ఈ ఆలయంలో మైలబడ్డ మూడు విగ్రహాలను వెయ్యి కుండల మంచినీటితో కడిక్కి మహాభిషేకం చేయించి సంప్రోక్షణం చేయాలని స్వామి నిరంజన్ దేవా మంగళవారం ప్రకటించారు.

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఎప్పుడూ ఇలా భద్రతాధికారులతో ఆలయ ప్రవేశం చేయటానికి సాహసించలేదని స్వామిజీ తెలిపారు.

ఆలయంలోకి బూట్లు, గొడుగులు, ఆయుధాలు నిషేధించిన తరువాత కూడా కేంద్రమంత్రి ఇలా నియమాలను ఉల్లంఘించటం ఏ మాత్రం సమంజసంగా లేదని స్వామిజీ వ్యాఖ్యానించారు.

రామజన్మభూమి, బాబ్రి మస్జీద్ వివాదాన్ని రాజకీయం చేయడంపట్ల ఆయన నిరసనను వ్యక్తం చేస్తూ, ఆ ప్రాంతాన్ని ఆలయ నిర్మాణానికి ఒప్పగించటమే సరైన పరిష్కారం అని ఆయన అభిప్రాయపడ్డారు.

హోనోలులులో మార్కోస్‌కు అంత్యక్రియలు

హొనలూలు, అక్టోబర్ 4: ఫిలిప్పైన్స్ మాజీ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ మృతదేహాన్ని హొనాయిలో ఆదివారంనాడు సమాధి చేస్తారు. కానీ ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే అని ఆయన కుటుంబస్థులు చెప్పారు.

దీర్ఘకాల అనారోగ్యంతో మార్కోస్ 72 ఏళ్ళ వయస్సులో గత గురువారం మరణించారు. ఆయన కుటుంబసభ్యులు [illegible] మార్కోస్ మృతదేహాన్ని మాతృదేశంలో ఖననంచేయాలని సంకల్పించారు. అయితే దాని వల్ల ఫిలిప్పైన్స్ ప్రశాంతతకు భగ్నం కలుగుతుందన్న భయంతో మార్కోస్ తరువాత అధికారంలోకి వచ్చిన కొరజాన్ అక్వినో మార్కోస్‌ను స్వదేశంలో ఖననం చేసేందుకు విరాకరించారు.

మార్కోస్ మృతదేహాన్ని తాత్కాలికంగా విండ్‌సార్డ్ ఓహాలోని దేవాలయాల సంస్మరణ పార్కువద్ద సమాధిచేస్తారు.

"నా తండ్రి అంతిమప్రణాళిక ఇలోకాస్

తిరగబడిన ఈతగాడు అమెరికా వెళ్ళాచ్చు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 4: చైనాలో తిరుగుబాటు బావుటానెగరేసిన చైనా ఈతగాడు యాంగ్ యాంగ్ అమెరికా వెళ్ళేందుకు హాంగ్‌కాంగ్ ప్రభుత్వం అనుమతించింది.

చైనా ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమంలో తాను చురుగ్గా పాల్గొనే సభ్యుడుని ప్రకటించుకున్న యాంగ్ చైనా తిరిగి వెళ్ళాలని. గతంలో ఉత్తర్వులు స్నాయి.

యాంగ్‌యాంగ్‌ను జైలునుండి విడుదలచేసి, హాంగ్‌కాంగ్ నుండి శెలవు తీసుకునేందుకు వలస విభాగాల అధికారి అనుమతి ఇవ్వటంతో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకు యాంగ్ మంగళవారం బయలుదేరారు.

అయితే ఈ కేసును రాజకీయ ప్రాధాన్యత ఉండటంవల్ల, బ్రిటన్, చైనామధ్య సంబంధాలపై ప్రభావాన్ని మాపేదిలా ఉండటం వల్ల ఈ నిర్ణయం ఉన్నత వర్గాలు తీసుకుని ఉంటాయని భావిస్తున్నారు.

యాంగ్ స్వదేశానికి తిరిగివస్తాడని భావించినట్లు చైనా అధికారులు స్పష్టం చేశారు. యాంగ్ చైనాలో పేరెన్నికగన్న క్రీడాకారుడు. చైనాలో ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమాన్ని అణచివేసే సమయంలో యాంగ్ హాంగ్‌కాంగ్‌లో ఉన్నాడు.

తిరుగుబాటు విఫలం

పనామాసిటీ, అక్టోబర్ 4: జనరల్ మాన్యుల్ అంటోనియో నొరీగా ప్రభుత్వాన్ని కూలదోయటానికి ప్రయత్నించిన తిరుగుబాటు దళాలను, విశ్వాసపాత్రులైన సైనికదళాలు తిప్పికొట్టాయి. ఈ ఉభయదళాలమధ్య ఆరుగంటలపాటు హోరాహోరీ పోరాటం జరిగింది. తిరుగుబాటుదారులు ప్రభుత్వాన్ని కూలదోయాలన్న ప్రయత్నాన్ని [illegible] తెలిపాయి.

తిరుగుబాటుదారులు ప్రధాన కార్యాలయాన్ని ఆక్రమించినప్పటికీ, జనరల్ నిమాత్రం పట్టుకోలేకపోయారు. ఆ తరువాత విశ్వాసపాత్రులైన ప్రభుత్వసైనికులు తిరిగి ప్రధాన కార్యాలయంపై దాడిజరిపి తిరుగుబాటుదారులను తిప్పికొట్టారు.

న్యాయ, అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ ఓల్‌మెడో మిరాండా ఒక ప్రకటనచేస్తూ ఇక్కడి పరిస్థితి పూర్తిగా ప్రభుత్వ అదుపులోవుందని, ప్రజలు ఆందోళనపడవలసిన అవసరంలేదని తెలిపారు. ఇదిలావుండగా రాత్రి 8నుండి ప్రొద్దున 5గం.లవరకు ఇక్కడ కర్ఫ్యూ విధించారు. పత్రికలు ప్రభుత్వం జారీచేసిన వార్తలనుమాత్రమే ప్రచురించాలనికూడా ఆజ్ఞవిధించారు.

పరిస్థితిపూర్తిగా జనరల్ నొరీగాచేతిలోవున్నప్పటికీ ప్రధాన కార్యాలయానికి వందమీటర్లదూరంలో మంగళవారం సాయంత్రం కాల్పులు జరిగినట్టు తెలిసింది.

తిరుగుబాటుదారులు మంగళవారం నొరీగాప్రభుత్వాన్ని కూలదోసినట్టుచేసిన ప్రకటనను ఒక అధికారి ఖండించారు. జనరల్ నొరీగా అజ్ఞాతంలోవుండి తిరుగుబాటుదారులను తిప్పికొట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ అధికారి వివరించారు. అదేవిధంగా వివిధ హోదాలకుచెందిన సైనిక అధికారులందరు జనరల్ నొరీగాకు తమవిధేయతను, ఆయనపట్ల తమకున్న విశ్వాసాన్ని ప్రకటించారు.

రైతుబాబుకు....రామముద్ర

(1వ పేజీ తరువాయి)

ఇవ్వందని తెలిపారు.

మున్సిపాలిటీలకు 50శాతంనిధులు

రాష్ట్రంలో మున్సిపాల్టీలకు బడ్జెట్‌లో కేటాయించిన 50 శాతం నిధులను ఇవ్వమని చెప్పడం జరిగిందని, స్థానిక సంస్థలుకూడా వనరులు పెంచుకోవలసివుందని ఆయన అన్నారు.

మున్సిపాలిటీలను మేము నిర్లక్ష్యం చేయడం లేదు. వాటి బాధ్యతను కూడా తీసుకోవడం జరిగింది. నెదర్లాండు ప్రభుత్వం సహాయంతో రక్షిత నీటిపథకంకూడా అమలుజరుపుతున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో వీడియోకాసెట్లరికార్డుల ఉత్పత్తికి ఇ.టి అండ్ టి.డి. కంపెనీ పరిశ్రమను స్థాపించడానికి ముందుకు వచ్చిందని 50 కోట్ల రూపాయలవ్యయంతో ఏడాదికి 10 లక్షల సెట్లను ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో సంటలవద్దిత్తి, పొరన రవరాలు, ప్రభుత్వసంపిణీవ్యవస్థ తీరుతెన్నులు తదితర అంశాలనుకూడా ఈ రోజు జరిగిన అత్యావసర మంత్రివర్గసమావేశం చర్చించారు.

'దేశం'యాత్రలు

(1వ పేజీ తరువాయి)

పుల స్థాయిలోనే ఉన్నదని శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ అశోకగజపతిరాజు తెలిపారు.

సీట్లసర్దుబాటు విషయంలో సి.పి.ఎం., బి.జె.పిలతో చర్చలు జరపడం జరిగిందని ఇంకా చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకోవలసి ఉన్నదని వారు తెలిపారు.

ఖమ్మం లోక్‌సభ స్థానంలో వివాదాన్ని గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ అశోక గజపతిరాజు సమాధానం చెబుతూ మిత్రపక్షాలతో సీట్ల విషయంలో ఇంకా అవగాహన రానందువ వివాదం సమస్య తలెత్తలేదని అన్నారు.

ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ (ఐ)పార్టీని ఓడించడానికి కాంగ్రెసేతర పార్టీలను ఏకం చేయడమే తెలుగుదేశంపార్టీ ధ్యేయమని ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ పైఖరి ఎప్పుడో స్పష్టం చేసిందని శ్రీ అశోకగజపతిరాజు అన్నారు.

జైలుకెళ్ళమనండి

కాంగ్రెస్ (ఐ) పార్టీలు నిర్వహిస్తున్న జైలుభరో కార్యక్రమం గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ఒకరోజు జైలుకు వెళ్ళడం దేనికి ఆరు నెలలో, ఎనిమిది నెలలో జైలుకు వెళ్ళమనండి ఎవరికి అభ్యంతరంలేదని శ్రీ చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీవారి జైల్‌భరో, సత్యాగ్రహ కార్యక్రమాలను మా పార్టీ విమర్శించటం లేదు.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయాలని కాంగ్రెస్ (ఐ) పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమాన్ని మేము విమర్శించామని శ్రీ చంద్రబాబునాయుడు అన్నారు.

జైల్‌భరో రెండవదశ

(1వ పేజీ తరువాయి)

వనస్థలిపురంలో 261మంది, సరూర్‌నగర్‌లో 100 మంది, కుషాయిగూడలో 105మంది, నాచారంలో 200 మంది, శేరిలింగంపల్లిలో 660 మంది కార్యకర్తలు అరెస్టయ్యారని పోలీసు అధికారులు చెప్పారు.

'అల్లుళ్ళపాలన నశించాలి', 'స్త్రీకి రక్షణ కల్పించలేని ప్రభుత్వం నశించాలి', 'రాజీవ్ గాంధీ జిందాబాద్', 'చెన్నారెడ్డి జిందాబాద్', 'ఎన్.టి.ఆర్ డౌన్‌డౌన్' అన్న నినాదాలతో పోలీసు స్టేషన్ దద్దరిల్లింది.

ఉరేగింపులో శ్రీ ఎన్.టి.ఆర్‌కు వ్యతిరేకంగా, శ్రీ రాజీవ్‌గాంధీకి మద్దతుగా కార్యకర్తలు వినాదాలుచేశారు.

నాచారంలో:

నాచారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సత్యాగ్రహ కార్యక్రమాన్ని సిద్దిపేట మాజీ లోక్‌సభ సభ్యులు శ్రీ నంది ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సత్యాగ్రహంలో కాంగ్రెస్ నాయకులు శ్రీ పి.రాములు, కాన్సిలర్లు శ్రీ బి.సుబ్బారావు, శ్రీ జి.మల్లయ్య, శ్రీ అశోక్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రలో:

కుషాయిగూడా పోలీసుస్టేషన్ ముందు కాప్ర మునిసిపల్ చైర్మన్ శ్రీ రాజిరెడ్డి తన కౌన్సిలర్లతో పెద్ద ఎత్తున జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. కార్యకర్తలనుద్దేశించి శ్రీ రాజిరెడ్డి ప్రసంగించారు.

మల్కాజ్‌గిరి:

ఉదయం 10 గంటలకు మల్కాజ్‌గిరి పురపాలక సంఘం వెనుక గ్రౌండులో నున్న గాంధీ విగ్రహానికి చైర్మన్ శ్రీ జి.మూర్యనారాయణరెడ్డి పూలమాలవేసి జైల్‌భరో ఉద్యమాన్ని ప్రారంభించారు. మాజీ శాసనసభ్యురు శ్రీ మల్కేందర్‌రావు, రాష్ట్ర పి.సి.సి. సంయుక్త కార్యదర్శి శ్రీ డి.వి.మధుసూదనరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఉమాదేవి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలో ఒకరైన శ్రీ టి. శివలింగం, ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఉన్నారు.

స్త్రీలు, పురుషులు, యువజనకార్యకర్తలు సుమారు 1000 మంది ఇద్దరు బట్టలు ధరించి తెల్లలోపీలు పెట్టుకుని, జెండాలు ధరించి మల్కాజ్‌గిరి పట్టణంలో చైర్మన్ నాయకత్వంలో ఊరేగింపు జరిపారు. ముందుగా మండలరెవిన్యూ కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా జరిపారు.

మొయినుద్దౌలా గోల్డ్‌కప్

కుండా ఓపెనర్లలో ఒకరైనా అజీమ్ రనాట్ కావడంతో పరిస్థితి తారుమారైంది. అజీమ్ 7పరుగులకు, మరో ఓపెనర్ రాహుల్ 5పరుగులకు ఔట్ అయ్యారు.

తరువాత బ్యాటింగ్‌కువచ్చిన కిర్మాని కేవలం 11పరుగులుచేసి రజ్జాన్‌బౌలింగ్‌లో వికెట్‌కీపర్ సంజయ్ క్యాచ్‌పట్టగా ఔట్ అయ్యాడు. అశోక్ మల్హోత్రా కూడా రజ్జాన్‌బౌలింగ్‌లోనే హాక్‌చేయబోయి వికెట్‌కీపర్‌కు క్యాచ్‌యిచ్చి వెనుదిరిగాడు. తరువాత బ్యాటింగ్‌కువచ్చిన గుడ్‌గే పరుగులేమీ చేయలేదు. ఆటముగిసే సమయానికి యశ్పాల్ 6పరుగులతో, బిన్నీ 3పరుగులతో ఆడుతున్నారు. ఎం.ఆర్.ఎఫ్. బౌలర్ రజ్జాన్ చక్కని ప్రతిభను కనబరచి 7ఓవర్లలో కేవలం 13పరుగులు యిచ్చి 3 ప్రధాన వికెట్లు పడగొట్టాడు.

కష్టాలలో ఎస్.బి.ఐ.

(ఆంధ్రపత్రికక్రీడాప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4: నగరంలోని లాల్‌బహదూర్ స్టేడియంలో బుధవారంప్రారంభమైన మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్ పోటీలో ఎం.ఆర్.ఎఫ్. జట్టు 177 పరుగులు సాధించింది. దీనికి సమాధానంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టు ఆటముగిసే సమయానికి 15 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి కేవలం 40పరుగులు సాధించి కష్టదశలోవుంది.

ఈ రోజు ఉదయం టాస్‌గెలిచి ఎస్.బి.ఐ. జట్టు ఎం.ఆర్.ఎఫ్ జట్టును బ్యాటింగ్‌చేయమని కోరింది. ఎం.ఆర్.ఎఫ్. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ వి.బి. చంద్రశేఖర్ ప్రేక్షకులను నిరాశపరుస్తూ కేవలం 11పరుగులకే ఆర్.పి. సింగ్ బౌలింగ్‌లో థయ్యూం క్యాచ్‌పట్టగా ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అశిశ్ కపూర్‌మాత్రం చక్కగా బ్యాటింగ్‌చేసి రెండు బౌండరీలతో 26పరుగులుచేసి రోజర్‌బిన్నీ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తరువాత బ్యాటింగ్‌కువచ్చిన అశ్వనికపూర్, డబ్ల్యు.వి.రామన్‌లు పెద్దగా పరుగులు సాధించలేదు. అయితే రాబిన్‌సింగ్ అత్యంతవేగంగా మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 23 పరుగులు చేసి బిన్నీ బౌలింగ్‌లో కిర్మాని అత్యుత్తమైన క్యాచ్‌పట్టగా ఔట్‌అయ్యాడు. ఈ క్యాచ్‌పట్టడంలో కిర్మానిచూపిన వేగం తన ప్రతిభ ఏమాత్రం తగ్గలేదని నిరూపిస్తున్నట్టుగావుంది. రాబిన్ ఔట్ అయినతర్వాత వివేక్ రజ్దాన్, సంజయ్‌లు కొంతసేపు నిలదొక్కుకున్నారు. కాని సంజయ్ గుడ్‌గే బౌలింగ్‌లో 21పరుగులకు వెనుదిరిగాడు. తరువాత రజ్దాన్ రాజీవ్ సేథీతోకలిసి 9వ వికెట్ భాగస్వామ్యానికి 56 విలువైన పరుగులు చేయడంతో స్కోర్ 177పరుగులకు చేరింది. రజ్దాన్ చక్కగా బ్యాటింగ్‌చేసి 141 నిముషాలలో 105 బంతులనెదుర్కొని 2బౌరీ సిక్సర్లతో, 3బౌండరీలతో 52పరుగులుచేసి ప్రకాశ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. అతను గుడ్‌గే బౌలింగ్‌లో 32పరుగులు సాధించడం విశేషం. తరువాత బ్యాట్స్‌మన్ శేఖర్ పరుగులేమీ చేయలేదు. ఎం.ఆర్.ఎఫ్. జట్టు మొత్తం 62.2ఓవర్లలో

ఖాకీలకు బేడీలు: సుప్రీంకోర్టుఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4: చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్. ఎల్. వకేల్‌పల్ల గతవారం దురుసుగా ప్రవర్తించి చేతులకు సంకెళ్ళు తగిలించిన సంఘటనలో బాధ్యులుగా పేర్కొనబడుతున్న ఐదుగురు పోలీసు అధికారులను అరెస్టు చేయవలసిందిగా సుప్రీం కోర్టు మంగళవారం ఆదేశించింది.

వీరిని నాదియాడ్‌లోని ఇన్‌చార్జి చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ముందు రెండు రోజులలోగా హాజరుపరచాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. శ్రీ వకేల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులైన పోలీసు అధికారులపై ఇన్‌చార్జి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ విచారణ జరపాలని కూడా సుప్రీంకోర్టు పేర్కొంది.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్, ఆయన డిప్యూటీ ఈ సంఘటన జరిగిన పోలీసు స్టేషన్ వర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీపై బుధవారం ఉదయంలోగా వివేదికను కోర్టుకు సమర్పించాలని గుజరాత్ ప్రభుత్వం తరఫున కోర్టుకు హాజరైన అదనపు సాలిసిటర్ జనరల్ శ్రీ జి. రామస్వామిని సుప్రీం కోర్టు ఆదేశించింది.

ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను శిక్షించాలని కోరుతూ ఢిల్లీ న్యాయాధికారుల సంఘం గత శుక్రవారం దాఖలు చేసిన దరఖాస్తుపై ప్రాథమిక వాదనలు విన్నతరువాత ముగ్గురు సభ్యులతోకూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ధర్మాసనంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇ.ఎస్. వెంకట్రామయ్య, జస్టిస్ కె.ఎన్.సింగ్, జస్టిస్ ఎస్. నటరాజన్‌లు సభ్యులుగా ఉన్నారు.

అంతకుముందు ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులు బదిలీ విషయంపై రాష్ట్ర హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ అమర్‌సింగ్ చౌదరి ఆదేశాలను తెలుసుకునేందుకు కోర్టు శ్రీ రామస్వామికి గడువు మంజూరు చేసింది. ఈ కేసుపై విచారణ జరుగుతున్న సమయంలో రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి కూడా గ్వాలియర్‌లో ఉన్నారు.

ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులకు ఇన్‌చార్జి చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గతనెల 27న అరెస్టువారంట్లను జారీ చేసారని కోర్టుకు శ్రీ రామస్వామి తెలియజేసారు. అయితే స్థానిక పోలీసుల నమోదు నిరాకరణ కారణంగా ఈ వారంట్లను అమలు పరచలేదని కూడా కోర్టు దృష్టికి తీసుకురాబడింది.

ఢిల్లీ న్యాయాధికారుల సంఘం తరఫున శ్రీ కె.కె. వేణుగోపాల్ వ్యాఖ్యానిస్తూ వ్యవహరిస్తున్నారు.

బహిరంగ ప్రకటన

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

ఐ.ఎస్.ఆర్.ఓ : షార్ సెంటర్, శ్రీహరికోట.524124, నెల్లూరు జిల్లా

నం. HPS/PT/25/89 ఈ క్రింది వాటికి సీలుచేసిన టెండర్లు హెచ్ పి పర్చేస్&స్టోర్స్, షార్ సెంటర్, శ్రీహరికోటవారిచే కోరబడుచున్నవి.

వరుస నెం.	స్టోర్ నం.	వివరణ	పరిమాణం	టెండరు ఖరీదు
1)	PM/N89 00421	నాన్ ఫ్లాగ్ వెర్టికల్ సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్.	3 న.టి	రు. 50
2)	CE/89F/ 35048	1) 10ఎంఎం టార్ స్టీల్ 2) 12ఎంఎం టార్ స్టీల్ 3) 16ఎంఎం టార్ స్టీల్ (అవన్నియు IS. 1139 లేదా 1786-1985 నకు సరిపోలు నట్లుండాలి)	40 ఎం.టి. 30 ఎం.టి. 30 ఎం.టి.	రు. 100
3)	CE/89M/ 35049	1. 8ఎంఎం టార్ స్టీల్ (IS 1139 లేదా IS 1786-1985నకు సరిపోయినట్లుండాలి)	180 ఎం.టి.	రు. 100

పై అంశాలకు సంబంధించిన అన్ని స్పెసిఫికేషన్లు టెండరు డాక్యుమెంట్లను హెచ్ : పర్చేస్ అండ్ స్టోర్స్, షార్ సెంటర్, శ్రీహరికోట, పిన్-5/24124, నెల్లూరు జిల్లా (ఎ.పి.) నుండి టెండరు ఖరీదు క్రింద పైన చూపిన సొమ్మును అకౌంట్స్ ఆఫీసర్, షార్ సెంటర్ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీహరికోటపై క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించి అభ్యర్థించి పొందవచ్చును. ఇలువండి అభ్యర్థనలుగాని కవరుమీద "టెండరు డాక్యుమెంటు కోసం అభ్యర్థన" అని స్పష్టంగా వ్రాయవలెను. టెండరు ఖరీదును డిమాండ్ డ్రాఫ్టుద్వారా మాత్రమే చెల్లించవలెను, ఇతర రూపంలో చెల్లింపు ఆమోదించబడవు. టెండరు డాక్యుమెంట్లు అడిగే సమయంలో మా పైలు రిపరెన్సు యివ్వవలెను.

సీలువేసిన టెండర్లు అందుకొనే గడువు తేదీ 8.11.89 మ. 12 గం. వరకు టెండర్లు అదేరోజు మ. 2.00 గం.లకు తెరువబడును, ఏ పరిస్థితులలోనూ గడువు తేది పొడిగించబడదు. ఏ కారణములు తెలుపకుండా ఏదీని లేదా అన్ని టెండర్లను అంగీకరించుటను లేదా తిరస్కరించుటకు అధికారం రిజర్వు చేసుకొనబడింది. davp 643 (239)89

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్ టెండరు నోటీసు

క్రింద తెల్పిన పనులు చేయుటకుగాను అమోదిత మరియు అర్హత కాంట్రాక్టర్లనుండియును, ఎంఇఎస్ మరియు రాష్ట్ర పిడబ్ల్యుడి, రైల్వేలు, సివిడబ్ల్యుడిలను చెందిన జాబితాలోగల కాంట్రాక్టర్ల నుండి బదలు రేటు టెండర్లు ద్వారా రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైద్రాబాదు సెంట్రల్ డివిజన్ III: సి.పి.డబ్ల్యు.డి. కోఠి, హైదరాబాదు-500195 వారిచే 20.10.1989నాడు మ. 3గంటల వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఖరీదు రూ.	అంచనా ఖరీదు రూ.	ధరావత్తు సొమ్ము రూ.	అనుమతించిన కాలం
1)	నిజామాబాద్ వద్ద NIMH నిర్మాణం IIIవ దశ క్రింద పడ్‌హెడ్: c/o బ్యాంకు, పోస్టు ఆఫీసు మరియు సెంటర్ బాక్సులో కలిపి బ్యాంకు మరియు పోస్టు ఆఫీసు కొరకు ప్లంబింగ్ పని	100/- + ఎస్.టి. నగదు రూపంలో	1,89,497	4,737	6 నెలలు
2)	సికింద్రాబాద్ వద్ద NIMH నిర్మాణం. III దశ క్రింద సబ్‌హెడ్: C/o వార్డెన్ క్వార్టర్లు మరియు వర్కింగ్ క్వార్టర్లు నిర్మాణంలోకలిపి ప్లంబింగ్ పని.	100/- + ఎస్.టి. నగదు రూపంలో	1,21,827	3,046	6 నెలలు

టెండర్లు అదేరోజు మ. 3.30గం.కు తెరువబడును. ధరావత్తు సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. III. సి.పి.డబ్ల్యు.డి హైద్రాబాదు పేర్న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు జమకట్టి ఆపై పొందిన చలాను టెండరుతో పాటు సంపవలెను. లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఏదేని షెడ్యూల్డ్ బ్యాంక్‌లోడిపాజిట్ యట్‌కాల్ రిసీట్ రూపంలోనైనా జమకట్ట వలెను. వరుసలు మరియు టెండరు పారములకు గాను అదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలుపర్చి రు. 100/- (నూరు రూపాయలు మాత్రం) + అమ్మకపు పన్ను చెల్లించి (వాపసు చేయబడదు) ఈ క్రింది సంతకందారుని నుండి 18.10.1989 వరకు ఏ పని రోజునైనా సా. 4గం. వరకు పొందవచ్చును.

తగిన తరగతికి చెందిన నాన్-సివిడబ్ల్యుడి కాంట్రాక్టర్లకు గత 5 సంవత్సరాలలో ఏదేని ఈ తరహా స్వభావం గల్గిన పుండి 1వ పనికి సంబంధించి ఒక్కొక్కటి రూ. 1.00.000 (ఒక లక్ష రూపాయలు మాత్రం) మరియు 2వ పనికి సంబంధించి ఒక్కొక్కటి రూ. 60,000 విలువకు తక్కువగాని కనీసం రెండు పనులను చేసినట్లు తగిన అధికారుల నుండి నిర్దిష్టమైన ధృవపత్రం దాఖలు పర్చితేనే టెండరు ఫారాలు జారీచేయబడుతాయి.

పైన చెప్పిన పద్ధతి ప్రకారం దరావత్తుసొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

[సం] ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. III
సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాద్500195

తప్పుదోవపట్టిస్తున్న కర్నూలుమున్సిపల్ ఛైర్మన్

కర్నూలు, అక్టోబరు 4: కోటి తొంభైఏడు లక్షల రూపాయలు కర్నూలు మునిసిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిందని మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఎం.సుధాకర్‌బాబు ఆందోళన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కర్నూలు మునిసిపాలిటీతో ప్రతిపక్షానికి చెందిన టి.డి.పి., సి.పి.ఎం., కౌన్సిలర్లు ఇక్కడ తీవ్రంగా విమర్శించారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇరవైఆరు లక్షల ఎనభైనాలుగువేల రూపాయలు మాత్రమే మంజూరు చేయవలసి ఉందని టి.డి.పి కౌన్సిలర్లు శ్రీ వెంకటేశ్వరులు, శ్రీ రామచంద్రరావు, సి.పి.ఎం., కౌన్సిలరులు శ్రీ ఇ.పుల్లారెడ్డి, శ్రీ పి.సురేష్‌లు పేర్కొన్నారు. ఛైర్మన్ హోదా, వ్యక్తిగత ప్రాముఖ్యత పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై అనవసరంగా ఛైర్మన్ నిందలు మోపుతున్నారని వారు విమర్శించారు.

అస్తి, నీరు ఇతరత్రా పన్నులు మొత్తం కోటి రూపాయలు వసూలు చేసికోవటంలో మునిసిపాలిటీ అధికారులు, ఛైర్మన్ విఫలమైనారని, కౌన్సిలర్లు ఆరోపించారు. మునిసిపాలిటీకి ఉన్న వనరులకు సమకూర్చుకోలేకపోగా, ప్రతి విషయానికి రాష్ట్ర ప్రభుత్వంపై నిందమోపడం ఛైర్మన్‌కు తగదని వారు హితవుచెప్పారు. మునిసిపాలిటీ పరిధిలో గుంతలుపడి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నాయి. డ్రైనేజి కాలువలు బ్లాక్ అయి నీరంతా రోడ్లమీద ప్రవహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ అనారోగ్యానికి గురిచేస్తున్నాయని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తంచేస్తూ ఎన్ని పర్యాయాలు ఛైర్మన్ దృష్టికి తీసుకుపోయినప్పటికీని పరిష్కారం లభించలేదన్నారు.

కోటి తొంభైఏడు లక్షల రూపాయలు బకాయిపడిందని ఛైర్మన్ శ్రీ సుధాకర్‌బాబు చూపుతున్న గణాంక వివరాలను త్రిప్పికొడుతూ పాపులారిటీ కోసం బోగస్ లెక్కలు చూపి మాయాజాలం చేస్తున్నారని టి.డి.పి.కి చెందిన మునిసిపాలిటీ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ జె.వెంకటేశ్వరులు ఆరోపించారు. మంజూరైన నిధులను రానట్లు చూపుతున్నారని, మార్చిమాసం వరకు నిధులు విడుదల అవుతున్నా బకాయిలూ చిత్రీకరిస్తున్నారని వెంకటేశ్వరులు విమర్శించారు. రావలసిన ఇరువైఆరులక్షల ఎనభైవేల రూపాయలను ప్రభుత్వం రెండునెలలో విడుదల చేస్తుందన్నారు. ఎలిమెంటరీ పాఠశాలల టీచరుల జీతాల బకాయి పద్దులు సరైన లెక్కలు సమయానికి పంపకపోవడం మూలంగానే 50,23,000 రూపాయలు పెండింగులో ఉందని, ఈ మొత్తాన్ని గూడా రెండురోజుల క్రితం డి.ఇ.వో విడుదల చేశారన్నారు.

కర్నూలు జిల్లా మంత్రి అయిన శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి సహకారంతో హైదరాబాదులో చర్చించి మంత్రి సంబంధిత అధికారులను సంప్రదించగా అసలు బండారం బహిర్గతమైందని, టి.డి.పి. కౌన్సిలరులు శ్రీ వెంకటేశ్వరులు, శ్రీ రామచంద్రరావు, సి.పి.ఎం. కౌన్సిలరులు శ్రీ ఇ.పుల్లారెడ్డి, శ్రీ పి.సురేశ్‌రావులు వెల్లడించారు.

నులేరియా గ్రాంటు క్రింద 1988-89వ సంవత్సరానికి 12,32,228.89 రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంను తీసివేయకుండా 22,99,250 రూపాయలుగా మాపుతున్నారని వారు ఆరోపించారు. తక్కిన 10,99,251 రూపాయలను విడుదల చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబరువరకు గడువు ఉండగా బకాయిఎలా అవుతుందని కౌన్సిలర్లు ప్రశ్నించారు. యూక్లిన్ ప్లాన్ క్రింద ఖర్చుచేసిన 84 లక్షల రూపాయలలో సగం మొత్తం నలభైరెండు లక్షలు రావలసినట్లు ఛైర్మన్ సూచిస్తున్నారని, యూక్లిన్‌ప్లాన్ నిధులక్తై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని ఆ కమిటీ నిర్ణయం రావాలని వారు పేర్కొన్నారు.

1987-88సం.నకు 4,11,465 రూపాయలు అదే సంవత్సరములోను, విడుదల చేశారని వారు తెలిపారు. 1988-89 సంవత్సరంనకు 1,03,00,289 రూపాయలు రావాలని ఛైర్మన్ కోరారని 12,78,000 రూపాయలు ఆ సంవత్సరమే విడుదల చేశారని, 18,00,083 రూపాయలను రెండునెలల్లో విడుదల చేయటం జరుగుతుందని వారు ప్రకటించారు.

1988-89 సంవత్సరమునకు మలేరియా, వెటర్నరీ గ్రాంట్సు క్రింద 38,00,000 రూపాయలు రావాలని ఛైర్మన్ శ్రీ సుధాకర్‌బాబు చెపుతున్నా నిధులు రాకపోవడానికి కారణం మునిసిపాలిటీయే నని విమర్శించారు. మునిసిపాలిటీ అధికారులు ప్రతి సంవత్సరం ఆడిట్‌చేయించి సంబంధిత డైరెక్టర్‌లు, హెల్త్ మెడికల్ సర్వీసుకు సకాలంలో ప్రభుత్వంనకు లెక్కలు అందచేయవందుననే గ్రాంట్లు విడుదల కాలేదన్నారు. ఎల్.ఎ.సి.కి సంబంధించి 94,245 రూపాయలు చెల్లించినట్లు ప్రభుత్వం తెలిపింది. 1988-89 సంవత్సరంనకు రు.40,16,000 రావాలని ఛైర్మన్ కోరినదాంట్లో రు.13,30,000లు విడుదల చేశారని, రు.18,50,000లు రాలోయే మార్చి మాసంకు విడుదలచేస్తారని వారు పేర్కొన్నారు.

1988-89వ సంవత్సరంకు సంబంధించి విడుదల చేసిన రు.12,00,000 డిరోజులలో అందుతుందని వారు పేర్కొన్నారు. వాస్తవంగా నిధులు ఎంతరావాలో తెలుసుకోవటం మంచిదని వారు ఛైర్మన్ శ్రీ సుధాకర్‌బాబును కోరారు.

25 లక్షల రూపాయలతో శ్రీశైలంలో స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఉపరాష్ట్రపతి, శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, మంత్రి శ్రీ మోహన్‌రెడ్డి

కాలుష్యాన్నిఅరికట్టని కంపెనీలపై కఠినచర్యలు తీసుకుంటాం

నాచారం, అక్టోబరు 4: ప్రభుత్వం అందజేసిన కాలవ్యవధిలోపల నగరశివారు ప్రాంతాలలోనున్న పరిశ్రమలు కాలుష్య నివారణకు వెంటనే చర్యలు తీసుకొనకపోతే కంపెనీలను ప్రభుత్వం మూసివేయిస్తుందని, రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ కె. సురేందర్‌రెడ్డి పరిశ్రమల యజమానులను తీవ్రంగా హెచ్చరించారు.

నాచారం పారిశ్రామికవాడకు ఆనుకునివున్న చిలుకానగర్‌లో గాయత్రి సమాజంవారు నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలను మంత్రి ప్రారంభించారు. ఆ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ మంత్రి పైవిధంగా హెచ్చరించారు.

ఇంతకుముందుకూడా చిలుకానగర్ కుచెందిన ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యలను వివరించారనిచెబుతూ, వాటిని వెంటనే ఒక నెలరోజుల లోపల పరిష్కరించటానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీయిచ్చారు. ముఖ్యంగా ఉప్పల్, కాప్ర, కుకట్‌పల్లి మున్సిపాలిటీలలోని పరిశ్రమలలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులతోపాటు స్థానిక ప్రజలుకూడా తీవ్రమైన కాలుష్యానికి గురౌతున్నారని మంత్రి వివరించారు.

ఈ ప్రాంతాలలో కాలుష్య నివారణకు "ట్రీట్‌మెంట్" ప్లాంటులు కట్టించే ఏర్పాటుచేయిస్తామన్నారు. అదేవిధంగా మంజీరా 3వ ఫేస్ పూర్తికాగానే ఈ ప్రాంతానికి పుష్కలంగా మంచినీరు అందించే ఏర్పాటుచేస్తామని మంత్రి హామీయిచ్చారు.

స్థానిక వార్డు కాంగ్రెస్ (ఐ) కౌన్సిలర్ శ్రీమతి టి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అనేక సమస్యలతో సతమతమౌతున్న ఇక్కడి ప్రజలకు కనీసం ఒక్క మంచి నీటిసరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన రంగారెడ్డిజిల్లా, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ సల్ల వీరారెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. పరిష్కారానికి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

గాయత్రి జ్ఞానసమాజ్ అధ్యక్షులు శ్రీ రామాచారి గాయత్రిమంత్రం, పూజలు, నవరాత్రి ఉత్సవాలవల్ల కలిగే ఆధ్యాత్మిక లాభాలను వివరించారు.

ఆ తరువాత స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి మంత్రి హాజరైనారు. స్థానిక ప్రజలకు వెంటనే బస్‌సౌకర్యం, మంచినీటి సరఫరా కల్పించాలని మెమోరాండం ఇచ్చారు. దానిని పరిశీలించిన మంత్రి ఒక నెలరోజులలో తప్పక చర్యలు తీసుకుంటానని మంత్రి కార్యకర్తలకు హామీయిచ్చారు.

అటుపిమ్మట, ఫుట్‌కేనర్ లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో చిలుకానగర్ ప్రధాన రహదారులమీద మంత్రి సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ సల్ల వీరారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ శేషాచలం చేట్లు నాటారు.

ఉప్పల్ మున్సిపాలిటీకిచెందిన తెలుగుదేశం కౌన్సిలర్లు శ్రీ బజార్ బుచ్చన్నగౌడ్, శ్రీ లింగమయ్య, శ్రీ వి. యాదగిరి, కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ యాదయ్య, కాప్ర మున్సిపల్ తెలుగుదేశం పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ శ్రీ దనుంజయులతోపాటు స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు శ్రీ ఆర్.ఎస్.ఎస్. ప్రసాద్, శ్రీ బి. దాస్, శ్రీ అర్జున్‌రెడ్డి, శ్రీ బ్రహ్మయ్యలు పాల్గొన్నారు. (కం)

ల్యాండ్ అసైన్‌మెంట్, పుడ్ అడ్వయిజరీ సమావేశం

ఆదోని, అక్టోబరు 4: ఆదోని బ్లాక్ ల్యాండ్ అసైన్‌మెంట్, ఆహారసలహాసంఘ సమావేశం సెప్టెంబర్ 25న ఆర్డీవో శ్రీ ఎం.సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. కోసిగి మండలంలోని సాతనూరు గ్రామంలో 11.52 ఎకరాల 5 ఎస్.సి.లకు, 6 బి.సి.లకు, ఆర్లబండ గ్రామంలోని 6.58 ఎకరాలు 3 ఎస్.సి.లకు, 3 బి.సి.లకు తుంబిగనూరు గ్రామంలోని 4.53 ఎకరాలు 2 ఎస్.లు, 2 బి.సిలకు పట్టాలు ఇచ్చుటకు తీర్మానించినట్లు కోసిగి ఎం.ఆర్.వో. శ్రీ శేషగిరిరావు తెలిపారు.

ఆదోని మండలంలోని సంతేకూడ్లూరు గ్రామంలోని 10.86 ఎకరాలు 12 మందికి పట్టా ఇచ్చుటకు తీర్మానించడం జరిగింది. అందులో ఎస్.సి.లు 6, బి.సి.లు 4, ఇతరులు ఇద్దరు.

ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని మంత్రాలయ మండలంలోని కల్లుదేవకుంట గ్రామంలోని 5 ఎకరాలు 5 ఎస్.సి.లకు, 5 ఎకరాలు బి.సి.లకు, 1 ఎకరం 1 ఓ.సి.కి ఇవ్వడానికి తీర్మానించడం జరిగింది.

దనరాపండుగకు అదనపు చెక్కెర కోటా విడుదలచేయడం జరుగుతుందని, డీలర్లు వెంటనే డబ్బుకట్టి డి.డి.లు అందచేసి చెక్కెరను ఎత్తాలని ఆర్డీవో తెలిపారు. పండుగ ప్రారంభంలోనే అదనపు చెక్కెర కోటా ఇవ్వాలని సభ్యురాలు శ్రీమతి కె.వనజారెడ్డి కోరారు.

ఈ మాసానికి ఆదోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు 4470 క్వింటాళ్ల బియ్యం, 825 క్వింటాళ్ల చెక్కెర, కోసిగి మండలానికి 951 క్వింటాళ్ల బియ్యం, 132 క్వింటాళ్ళ చెక్కెర, కౌతాళం మండలానికి 1067 క్వింటాళ్ల బియ్యం, 171 క్వింటాళ్ళ చెక్కెర పెద్దకడబూరు మండలానికి, 729 క్వింటాళ్ళ బియ్యం, 82 క్వింటాళ్ళ చెక్కెర విడుదల చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ అధికారులు తెలిపారు. (కం)

బి.జె.పి.కార్యకర్తల సామూహిక నిరాహారదీక్ష

రామంతాపూర్, అక్టోబరు 4: ఉప్పల్ మున్సిపల్ పరిధిలోనున్న రామంతపూర్‌లో పనుల అభివృద్ధిలో జరుగుచున్న విపరీతమైన జాప్యానికి, నిర్లక్ష్యానికి నిరసనగా రామంతాపూర్ వల్లికీ స్కూల్‌ముందు బి.జె.పి. కార్యకర్తలు ఒకరోజు సామూహిక నిరాహారదీక్షను జరిపారు.

ఉప్పల్ మున్సిపల్ బి.జె.పి. కౌన్సిలర్ శ్రీ రవీందర్ నేతృత్వంలో స్థానిక బి.జె.పి. కార్యదర్శి శ్రీ జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బి.జె.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ ఇతర పార్టీ కార్యకర్తలు ఈ సామూహిక దీక్షను నిర్వహించారు.

ముఖ్యంగా రామంతాపూర్‌లోని వివిధవార్డులలోనున్న ప్రధాన రహదారులలో వెంటనే మెటలింగ్ వేయాలని వారు డిమాండ్‌చేశారు. ఉప్పల్ మున్సిపాల్టీలో పారిశుద్ధ్య పనివారల సంఖ్యనుపెంచి, పనులు వేగంగా జరిగేటట్లు చూడాలని వారుకోరారు.

అదేవిధంగా రామంతాపూర్‌లోనున్న ప్రభుత్వ పాఠశాలను హైస్కూలు స్థాయిని పెంచేందుకు మున్సిపాలిటీ కృషిచెయ్యాలనీ, గత 19నెలలనుండి కౌన్సిల్ ఆమోదించిన వివిధ పనులు, పథకాలు అమలుకాకుండా పెండింగ్‌లోవున్నవాటిని వెంటనే అమలుపరచాలని కౌన్సిలర్ శ్రీ రవీందర్, శ్రీ ప్రభాకర్, శ్రీ జంగారెడ్డి, శ్రీ రాంరెడ్డిలు సంయుక్తంగా డిమాండ్‌చేశారు. (కం)

జూదరులకుజరిమానా

ఎమ్మిగనూరు, అక్టోబరు 4: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర టూరింగ్ టాకీస్‌వద్ద బహిరంగ స్థలంలో జూదం ఆడుతున్న 12 మందిని స్థానిక పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచారు. ఎమ్మిగనూరు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పుల్లయ్య ఈ 12 మంది జూదరులకు తలా రు.50లు జరిమానా విధించారు.

కళాశాలవిద్యార్థిసంఘం

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కళాశాల విద్యార్థి సంఘం కార్యవర్గం: అధ్యక్షుడు: జనార్దన్, ఉపాధ్యక్షుడు: ఆల్ ఫ్రెడ్‌రాజ, కార్యదర్శి: మారుతాత్మజ, సంయుక్త కార్యదర్శి: షేక్ షావలి, మహిళా ప్రతినిధులు: శారద, భాగ్యరేఖ.

ఆకాశవాణి 5వ తేదీ గురువారం

హైదరాబాద్'ఎ'

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగీతాలు
6-05	ఇంగ్లీషులోవార్తలు
6-10	భక్తిరంజని
7-15	ఉదయతరంగిణి
8-30	కర్నాటకసంగీతం
11-40	చిత్రసీమ
మ. 12-15	కర్నాటకసంగీతం
సా. 5-30	జానపదగేయాలు
6-30	గ్రామసీమలు
రా. 7-45	కర్నాటకసంగీతం
9-30	జాతీయసంగీత కార్యక్రమం
10-30	చిత్రసీమ
11-10	వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6-30	వందేమాతరం, మంగళధ్వని
7-10	సుగమ్‌సంగీత్
7-45	కర్నాటక సంగీతం
8-00	తెలుగులో యువవాణి కార్యక్రమాలు
9-15	వాతావరణసూచన, శాస్త్రీయసంగీతం
మ. 1-30	రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
2-45	హరిప్రసాద్‌చౌరగియ-వేణువాదం
సా. 6-45	డి.ఫణికుమార్-మృదంగవాద్యం
7-45	సి.హెచ్.లీలావతి-గాత్రసంగీతం
రా. 8-40	హరిప్రసాద్‌చౌరగియ-వేణువాదం
9-00	హిందీకార్యక్రమాలు
9-30	రైల్వేసమాచారం, నయీరంగ్-ఉర్దూ కార్యక్రమాలు
10-30	ఆం.ప్ర.సార్వత్రికవిశ్వవిద్యాలయంపాఠాలు

దినఫలం

5-10-1989 గురువారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఆశ్వయుజ మాసం శు. పంచమి : గురువారం

1989వ సం. అక్టోబరు 5, గురువారం. గురు: శు. పంచమి : వ. 3-12, అమా : వ.11-44, వర్జ్యం: సా. 5-52 మొదలు 7-37 వరకు.

1989వ సం. అక్టోబరు 6, శుక్రవారం. శుక్ర: శు. షష్ఠి: సా. 4-54, జ్యేష్ఠ : వ. 2-02, వర్జ్యం: రా. 10-37 మొదలు 12-20 వరకు.

మేషం: ఒకానొక సమయంలో కొంత శ్రమించి వదలిన వ్యవహారం, మరలా పైకెత్తి ముగించుట దినవిశేషం. ఎవరు మనవారో, ఎవరు కారో గ్రహించుట ఈనాడు కష్టం.

వృషభం: సహకారంగాన ప్రసిద్ధి ఏర్పడుట గమనింపదగిన అంశం. ఏది మేలో ఏది కాదో, తెలియక యిబ్బందిపడుతారు. ప్రయాణించుట దినం అవకాశమివ్వదు. ధనలోపం లేదని సంతోషిస్తే చెప్పరాని వ్యయమున్నది.

మిధునం: ఉత్తముల సహాయమున్నది. సహకారంగాన ప్రసిద్ధియున్నది. జరుగువలసిన దొకటి, జరిగినదొకటిగా గ్రహిస్తారు. వస్తుసేకరణకై ప్రయాణమున్నది.

కర్కాటకం: ఇష్ట బంధు సహాయం. అనుకూల మిత్ర సమాగమం. రాజకీయమందు చొరవచేసికొనవగునా? అని మీ సందేహం. ముందడుగు శ్రేయోదాయకమని శాస్త్రం.

సింహం: అదేమిదేమని ధైర్యంతో, ముందుకు సాగిపోండి. కళారంగ ఖ్యాతియున్నది. కీర్తిగౌరవానికి అస్కారమైన దినం. సభాగౌరవమున్నది. ప్రసిద్ధుల స్నేహమున్నది. గ్రహించాలి.

కన్య: ఎవరు మనవారో, ఎవరు అనుకూలరో, ఎవరు మిత్రులో, తెలిసుకొనలేక యిబ్బంది పడుతారు. బాధాకరమైన దినంగా పరిగణన.

తుల: ఉత్తముల స్నేహమున్నది. పూర్వపు మిత్రులు దూరమైనారని లెంగపడకండి. సాధుసజ్జన సాంగత్యం సర్వశ్రేయోదాయకం గదా!

వృశ్చికం: డబ్బురాలేదు, పనులు కాలేదు, చిక్కిన అవకాశాలు జారిపోయాయి. ఏ పనికి వెళ్లినా యిబ్బందులే, అని లెంగపడకండి, గ్రహబలం అంతే.

ధనుస్సు: 'శనికి రాశిస్థితి' మంచిగా దినమంతా జరుగుతుదనుకొనుటమేగాని, ఎలాంటి మేలులేదు. పోనీయండి, కష్టం మీద పడకపోతే మేలేగా!

మకరం: దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం ఏర్పడుట గమనిస్తారు. సుఖశాంతులున్నాయి. అనవసర ప్రసంగాలకు దిగకండి. అలాంటి దినమే!

కుంభం: శుభదాయక దినం. మాట మంచితనంతో పదిమందిలో ప్రసిద్ధి తెచ్చికొంటారు. స్వగృహ నిర్మాణానికి కొందరకు నాందిపలికే దినమే!

మీనం: కార్య

శైలజ మనోజ్ డైలీ సీరియల్ 19

కథానాయిక



"ఈ దేశంలో మగవాడు తాను కృష్ణుడిలా తన భార్య సీతలా వుండాలని కోరుకుంటాడు. సినీతారల్లో సీతలుండరు." మరాళ కంఠంనిండా విషాద మే వుంది.

ఆశ్చర్యపోయింది మరాళ! కోడిసేవు ఆమె నోట మాట రాలేదు.

దూరంగా ఘోష పెడుతోంది సముద్రం!

"ఎన్నాళ్ళ నుంచి సాగుతోంది ఇది?"

"ఊరోజే....."

స్వప్న అప్పుడే ఇంత పెద్దదయిందా? మరాళకు ఆశ్చర్యంగా వుంది. నమ్మశక్యం కాకుండా వుంది!

"నమ్మా, నాజీవితాన్ని ప్రత్యక్షంగా చూస్తూ కూడ ఎందుకే, సినిమా తార కావాలనుకుంటున్నావు! ఇది ఒక నుడిగుండం స్వప్నా! ఇందులో పడితే ఇక లేవటం, బయటికి రావటం ఏ మాత్రం సాధ్యం కాదు. మత్తుమందుల అలవాటు నుంచి తేలిగ్గా బయటపడచ్చు. కాని కెమెరా ముందు నటించి ఒక సారి తెరమీదికి వెళ్ళామా మనకు తెలియకుండానే మనం డబ్బు గ్లామర్ అన్న ఊబిలో కూరుకుపోతాం. తరువాత మనంతటి విషాద జీవితాలు ఎవరికీ వుండవు. ఏ క్షణమూ మనదికాదు" ఆవేదనగా అనునయంగా చెప్పింది మరాళ

అక్కనే చూస్తోంది స్వప్న మౌనంగా. ఈ అక్కను తానెప్పుడూ చూడలేదు. అక్క.....అక్క స్థానంలో ఇవాళ ఎవరో మాట్లాడుతున్నారు. ఈ మాట్లాడుతున్న మనిషి తనకు తెలియదు! స్వప్నకు అంతా ఆశ్చర్యంగా వుంది.

"తాంగా పైకి రావటం అనుకున్నంత తేలిక కాదమ్మా! ప్రతిభ వుండాలి. అదృష్టం కలసి రావాలి. అంతవరకు ఇలాంటి మనోహర్‌లకు ఎందరికో కళ్ళు మూసుకుని, మనసు చంపుకుని శరీరాన్ని అర్పించాలి. అలా చేసినా పైకి వస్తామన్న నమ్మకం లేదు! కొండంత ఆశతో హీరోయిన్ కావాలని మద్రాసు వచ్చిన ఎందరో అమ్మాయిలు పడక గదులకే పరిమితం అయిపోయారు. ఆఖరుకు, అక్కడా పనికిరాక వీధుల్లోకి విసిరివేయబడ్డారు.

"చివరకు పడక గదులో కూడ నటించాలే! అంతా అయి తారగా పైకి వచ్చినా జీవితంలో అశాంతి తప్ప మరేమీ వుండదు. ప్రతి క్షణం టెన్షన్....." ఆగి చెల్లి వైపు చూసింది మరాళ.

బొమ్మలా కూర్చుని వుంది స్వప్న.

"వద్దు స్వప్నా. నేను నా జీవితాన్ని కర్పూరంలా కరిగించుకుంటున్నది మీరు సుఖంగా వుండాలని! నాలా మీ జీవితం కాకూడదని. ఒక భర్తకు భార్యగా, అతని పిల్లలకు తల్లిగా, ఇల్లాలిగా స్త్రీకి లభించే ఆనందంలో వెయ్యోవంతు కూడ నటిగా నీకు లభించదు. ఇక్కడ అంతా కృత్రిమ మత్సరం. గ్లామర్ కాంతిలో మెరుస్తున్న తార వెనుక కదిలే నీడలో ఎన్ని భయంకర దృశ్యాల జాడలుంటాయో అందరికీ తెలీదు!" విషాదంగా అంది మరాళ.

"కాని అక్కా నటికి లభించే డబ్బు, కీర్తి అందరికీ వస్తాయా"

"పిచ్చిదానా కీర్తి ఓ ముళ్ళకిరీటం లాంటిది. చూసే వారికి అందంగా కనిపిస్తుందేమో కాని, ధరించిన వారిని ప్రతి నిమిషం బాధపెడుతుంది. స్వేచ్ఛగా బయటికి వెళ్ళటానికి లేదు. అందరినీ కలవటానికి లేదు. కోరిన తిండి తినటానికిలేదు. ఓ నటిలో అందరూ గుర్తించేది ఆమె శరీరాన్ని, మనసును కాదు. డబ్బు కూడ. అంతేనే అవసరానికి మించితే ఆ తరువాత ఏం చేసుకోవాలో తెలీదు!"

ఆమె మాటల్లో వున్న బాధ ఆవేదన పూర్తిగా అర్థం కాకపోయినా ఆలోచనలో పడింది స్వప్న. అక్క జీవితం గురించి ఆమెకు అంతా కొకపోయినా చాలా భాగం తెల్సు.

చెల్లెలు ముఖంలోకి చూస్తుండిపోయింది మరాళ. ఆమె ఒక మవానటి కాక మామూలు స్త్రీ ఆ క్షణం.

"మరి నువ్వెందుకు ఈ జీవితం కోరుకున్నావు?"

చెల్లెలి నుంచి ఆ ప్రశ్న ఊహించలేదు మరాళ. కొంత సేపు మౌనంగా వుండిపోయింది ఏమీ చెప్పకుండా.

సముద్రపు ఘోరు మరింత స్పష్టంగా వినిపిస్తోందిప్పుడు.

బరువుగా ఊపిరి వదిలి చెల్లెలి ముఖంలోకి సూటిగా చూస్తీఅన్నది మరాళ.

"ఆశ ఆవేశం వెన్నుతడితే ఏదో వుందన్న భ్రమతో ఎండమావుల వెంట పరుగెత్తానమ్మా, దానికి నేను చెల్లించిన మూల్యం చెప్పలేనంత! నేను సంపాదించిన దాని కన్నా పోగొట్టుకున్నదే ఎక్కువ. అందుకే నేను చేసిన తప్పు మీరు చెయ్యకూడదనుకుంటున్నాను" మరాళ మాటలు బరువుగా వున్నాయి.

ఇంకా చాలా చెప్పాలని వుంది ఆమెకు. తన హృదయంలోని రహస్యాలన్నీ విప్పి చెప్పెయ్యాలని వుంది. తన గతం అంతా చెప్పుకుని తేలికపడాలని, చెల్లెలి కళ్ళు తెరిపించాలని .....కాని చెయ్యలేకపోతూంది.

"స్వప్నా పెద్ద పెద్ద నటులు, నిర్మాతలు తమ కొడుకులను ఈ రంగంలోకి తీసుకు వస్తున్నారే గాని కూతుళ్ళను తీసుకు రావటం లేదు. ఎందుకో తెలుసా?- ఆలోచించు, అన్నీ నీకే అర్థమవుతాయి!"

అంతకన్నా చెప్పాల్సింది ఏమీలేనట్లు లేచివెళ్లి కారు స్టార్టు చేసింది, రివర్సు చేసి స్వప్నను ఎక్కించుకుని ముందుకు పోనిచ్చింది.

రోడ్లన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. అలాంటి సమయంలో మరాళవంటి తార ఒంటరిగా కారులో వెళ్లటం చాలా ప్రమాదం. అది ఆమెకూ తెలుసు.

"ఏ డాక్టర్నో ఇంజనీర్నో చూసి నీకు పెళ్లిచేస్తాను స్వప్నా. అతనితో సుఖంగా కాపురం చెయ్యి!" హృదయంలోని విషాదాన్నంతా ప్రక్కకునెట్టి అంది మరాళ.

"ఇంత సంపాదించావుకదా. ఇక నటించటం మానేసి నువ్వూ పెళ్లి చేసుకోవచ్చుకదాక్కా!" నిజాయితీగా అడిగింది స్వప్న.

"పెళ్లా, నన్నెవరు చేసుకుంటారే" నిస్పృహగా అంది స్వప్న.

"నువ్వు ఊ అనాలేగాని మన ఇంటిముందు క్యూలో నిలబడతారు."

ఇంతసేపటికి తేలిగ్గా పోయిగా నవ్వింది నరాళ!

"నువ్వన్నది నిజమే. కాని ఆ వచ్చేవాళ్లందరూ నా మనసును చూసికాదు చేసుకునేది. తెరమీద వారికి కనిపించి ఊరించిన నా అందాన్ని నా వెనక వున్న ఆ సంపదను చూసి! పెళ్లయిన వారంరోజుల్లో వారికి నామీద మోజు తగ్గుతుంది. ఆ తరువాత నా ప్రవర్తన నా ఇతర సంబంధాలు నా గతమంతా గుర్తుకు వస్తుంది. అంతే ఆ క్షణంనుంచి నరకం అవుతుంది బ్రతుకు. చాలామంది నటీమణుల పెళ్లిళ్లు విఫలం కావటానికి కారణం ఇదే!" నిట్టూర్చింది మరాళ.

"నేను నటిని కావాలన్న కోరిక నాకన్నా అమ్మకు ఎక్కువగా వుంది." చెప్పకూడదు అనుకుంటూనే చెప్పేసింది స్వప్న.

"అంటే నువ్వు మనోహర్ దగ్గరకు వెళ్లిన విషయం అమ్మకు తెలుసుకదూ?"

"ఊ..."

సముద్రం పొంగినట్లు హృదయంలోనుంచి పొంగిన కోపం ముఖంమీద ప్రతిఫలించింది మరాళలో. యాక్సిలేటరు బలంగా నొక్కింది.

కారు ఇంటి ఆవరణలోకి తిరిగింది.

కారు దిగి గబగబా లోపలికి నడిచింది మరాళ ఆమెను అనుసరించి స్వప్న!

హాలులోనే కూర్చుని వున్నారు జోగయ్య, నరసమ్మ, సహన వారికోసమే ఎదురుచూస్తున్నారు.

జోగయ్య ముఖం నిరాశగా వుంది. డబ్బంతా పేకాటలో పోయినట్లు డీలాగా వుంది. తాగినదానికి గుర్తుగా కళ్లు ఎర్రగా వున్నాయి.

"చెప్పకుండా ఎక్కడికెళ్లావే. నీకోసం..." గతుక్కుమన్నది నరసమ్మ! మరాళ వెనుక వస్తున్న స్వప్నను చూసి!

నేరుగా తల్లిముందుకు వెళ్లి నిలచింది మరాళ.

"బుద్ధుందా నీకు. అసలు నువ్వు మనిషివేనా. పాపింగ్‌కు వెళ్లిందని నాకు చెప్పి దాన్ని ఎవడి దగ్గరకో పంపిస్తావా! నువ్వు తల్లివా - రాక్షసివా?" కోపంతో ఊగిపోతూ గర్జించింది!

మరాళలో అంతకోపం ఎప్పుడూ చూడలేదు వాళ్లు! నరసమ్మ నోటమాటరాలేదు. మరాళవంక నిలువుగుడ్లేసి చూస్తూ వుండిపోయింది! జోగయ్య కిదేం పట్టలేదు. అక్కడ నిర్వికారంగా వున్నది సహన ఒక్కతే.

"మాట్లాడవేం? నీకు నీ మొగుడికి నేను సంపాదించింది చాలటంలేదా. ఇంకా ఎంత కావాలి? ఎంత సంపాదిస్తే తీరుతుంది నీ దాహం? దానికి పెళ్లిచేసి అత్తింటికి పంపాల్సిందిపోయి, పరాయివాడితో పడక పంచుకొమ్మని పంపిస్తావా నువ్వు తల్లివా!?" కసిగా అరచి మనసు రోదననంతా వెళ్లగక్కింది మరాళ!

పనివాళ్లు ఆ మాటలు వింటున్నారనికూడ ఆమె పట్టించుకోలేదు.

"అతనేదో వేషం ఇప్పిస్తానంటే..." నసుగుతున్నట్లు అంది నరసమ్మ.

"ఛీ నీక్కూడా వేషం ఇప్పిస్తానంటే నువ్వు కూడ...!?" ఆమె తల్లి అన్న విషయం గుర్తువచ్చి అక్కడికి ఆగిపోయింది మరాళ!

ఆమె ముక్కుపుటాలు అదురుతున్నాయి. కోపంకన్నా అసహ్యం, కసి ఎక్కువ వున్నది ఆమెలో.

"ఏమన్నావే!" కోపంగా చెయ్యిపైకెత్తాడు జోగయ్య. ఉరుముతూ చూసింది మరాళ అతని ముఖంలోకి -

"కూతురి సంపాదనతో తాగి తందనాలాడే నువ్వు ఒక తండ్రివి! సంపాదనకోసం కూతుర్ని బయటికి పంపించే ఈమె ఒక తల్లి! మీరు మనుషులా? కూతుళ్ల రక్తమాంసాలు మానమర్యాదలూ అమ్ముకుతినే రాబందులు!" కోపం దుఃఖంగా మారి రెండుచేతులతో ముఖం మూసుకుంది ఆమె.

(ఇంకావుంది)

మందాకిని మాతృదేవత తీరు!

[మరాళ తల్లి నరసమ్మ కూతురు స్వప్నకు చూపించిన మార్గం ఫీల్డుకు కొత్తేంకాదు. అక్కడ అంతటా కనిపించేదే అది!

ఓ చిన్న ఉదాహరణ కావాలంటారా, ఎక్కడిదాకానో ఎందుకు-సినీతార మందాకినికి ఆమె మాతృమూర్తి చూపిస్తున్న దారినిమీరేచూడండి-]

మందాకిని- ఓ ముగ్ధ మంజారం!

ఆమె తల్లికి- 'కూతురంటే' పంచ ప్రాణాలు!

ఆరుగు కదిపితే- 'అమ్మ' అల్లుకావాలి!

తన కూతురు- నట 'పామ్మాళ్ళి' కావాలి!

అందుకేం చేయాలి! నిర్మాతలు- తన కూతురు ప్రతిభ- ప్రజల స్వయంగా చూడాలి!

ఆ "మహాతల్లి" తన 'నీలి కళ్ళ' కూతుర్ని నిర్మాతల దగ్గరకు స్వయంగా- తనే తీసుకువెళ్ళి... "పిలి... ఓ మంచి శ్యాన్సు చేసి చూపించమ్మా!!" అంటూ కూతుర్ని మురిపిస్తూ- నిర్మాతల్ని ప్రేమరసంపజేస్తుందట!!

"మీరజాలగలవా నీ అతి అమ్మా!" అంటూ—మందాకిని గట్టి కర్చుందట.

"మాకు గట్టిల శ్యాన్సు వస్తే- ముద్దుల శ్యాన్సు కావాలా"ని నిర్మాత అడిగితే...? ఆ తల్లి సమాధానం ఏమిటి?

ఆ కూతురు- ప్రతిస్పందన ఏమిటి??

నీలికళ్ళ సుందరి బతుకు 'సురయా' మార్గంలో కి ప్రవేశిస్తుందా?? - ఏమో!!

రాసుకుంటూపోతే- రోజు, ఫలా, కిమికొట్కుర్.... అమ్మకాపింగ్.... సీలమ్.... ఎందరెందరో తారలకు యీ తల్లుల 'బాధ' తప్పుడం తెలేమో అన్పిస్తోంది!

మరి- తండ్రులేం చేస్తున్నట్టు??

ఏం చేస్తున్నట్టంటే, మరి అందరూ 'మరాళ' తండ్రి జోగయ్య లాగా....క్లబ్బుల్లో కులాసాగా పేకాడుకుంటారు, కూతుళ్ళ సంపాదన మీద పీకల దాకా తాగి పడుకుంటునూ ఉంటుంటారు!

ద్రవ్య దృష్టి

కంపెనీల స్థితిగతులు

15 శాతం డివిడెండ్ చెల్లిస్తున్న రుచి సోయా

15 నెలలకు గాను (మార్చి 1989 చివరి నాటికి) రుచి సోయా 16 శాతం డివిడెండ్ వాటాదారులకు ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కశాతం కూడా డివిడెండ్ ప్రకటించలేదు. కంపెనీ మొత్తం లాభం రు. 153.30 లక్షలను సాధించింది. రు. 62.60 లక్షలు డివిడెండ్ చెల్లించేందుకు నిర్ణయించుకుంది.

నష్టాలనుండిలాభాలబాటలో 'కొఠారి ఇండస్ట్రియల్'

1987-88 లో కొఠారి ఇండస్ట్రియల్ 49.59 కోట్ల టర్నోవర్ సాధిస్తే 1989 జూన్ చివరికి రు. 58.82 కోట్లు టర్నోవర్ చేసింది. గతంలో రు. 1.83 కోట్లు నష్టం ఉంటే ఈ ఏడాది నష్టాన్ని అధిగమించి రు. 5.27 కోట్ల మొత్తం లాభాన్ని సాధించింది. పని సామర్థ్యం కూడా పెరిగింది. 12.5 శాతం డివిడెండ్ చెల్లించటానికి కంపెనీ నిర్ణయించింది.

రెండింతలు టర్నోవర్ సాధించిన సీకల్స్‌లిమిటెడ్

గడచిన 18 నెలలకు గాను (మార్చి 1989 చివరి నాటికి) 'సీకల్స్ లిమిటెడ్' రు. 11.2 కోట్లు టర్నోవర్ సాధించింది. గతంలో కేవలం రు. 5.81 కోట్లు మాత్రమే టర్నోవర్ చేసింది. లాభాన్ని కూడా సాధించింది. గతంలో రు. 33.18 లక్షలు లాభం ఉంటే ప్రస్తుతం రు. 124.50 లక్షలు లాభం సాధించింది. 27 శాతం వాటాదారులకు డివిడెండ్ చెల్లించాలని (రు. 15.01 లక్ష) కంపెనీ నిర్ణయించింది.

18 శాతం డివిడెండ్ ప్రకటించిన విప్పి సాల్వెక్స్

15 నెలలకు గాను (మార్చి 1989 వరకు) విప్పి సాల్వెక్స్ 18 శాతం డివిడెండ్ ప్రకటించింది. గత సంవత్సరం కేవలం 10 శాతం మాత్రమే వాటాదారులకు డివిడెండ్ చెల్లించింది.

టర్నోవర్ ఏడాదికి రు. 31.10 కోట్లు ఉంటే గత సంవత్సరం రు. 16.07 కోట్లు మాత్రమే వున్నది. మొత్తం లాభం కూడా మూడురెట్లు పెరిగింది. గత ఏడాది మొత్తం లాభం రు. 63.12 లక్షలు మాత్రమే. అయితే ఈ ఏడాది రు. 187.43 లక్షల లాభాన్ని 'విప్పి సాల్వెక్స్' సాధించింది.

లాభాల బాటలో గుజరాత్ ఫిలమెంట్

ఈ ఆర్థిక సంవత్సరంలో గుజరాత్ ఫిలమెంట్ రు. 708.83 లక్షల అమ్మకాలను సాధించింది. ఇంతకు ముందు 15 నెలల కాలవ్యవధిలో రు. 560.33 లక్షల అమ్మకాలు మాత్రమే సాధించింది. గత ఏడాది మొత్తం ఆదాయం రు. 76.49 లక్షలు ఉంటే ప్రస్తుత ఏడాది రు. 174.93 లక్షల ఆదాయం ఉన్నది.

గతంలో 9.6 శాతం మాత్రమే డివిడెండ్ ఇస్తే ప్రస్తుతం 20 శాతం డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

మనీ ఆపర్చునిటీస్

కొత్త ఇష్యూలు

మధుసూధన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఈ సంస్థ పేరు వింటే ప్రముఖంగా వనస్పతిని ఉత్పత్తిచేసే మధుసూధన్ విజిటబుల్ ప్రోడక్ట్స్ కంపెనీ గుర్తుకు వస్తుంది. ఈ సంస్థ వనస్పతి, సిరామిక్స్ రంగాలలో సంచలనం సృష్టించింది. 1945 లో రోజుకు కేవలం 25 టన్నులు మాత్రమే వనస్పతిని ఉత్పత్తి చేస్తుండగా ప్రస్తుతం సంవత్సరానికి 25,500 టన్నుల ఉత్పత్తులను సాధిస్తున్నది. 45 వేల టన్నుల మేరకు ఫలితాలను సాధించటానికి కృషి చేస్తున్నది. 'ఉజలకింగ్' బట్టల సబ్బుల ఉత్పత్తులు కూడా పారిణీయంగానే ఉన్నాయి. నెలకు 300 టన్నుల సబ్బులను ఉత్పత్తి చేస్తున్నది.

1980-81 లో ఈ సంస్థ సిరామిక్ శానిటరీవేర్ రంగంలో ప్రవేశించింది. మొదటి ఏడాది 3,600 టన్నుల ఉత్పత్తులను సాధించిన ఈ సంస్థ అనతికాలంలోనే ప్రముఖ శానిటరీవేర్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. 1990 చివరి నాటికి తమ ఉత్పత్తి సామర్థ్యం 14 వేల టన్నులు చేయాలని తలుస్తోంది.

తమ కంపెనీ సామర్థ్యాన్ని పెంచుకొనేందుకు రు. 7.70 కోట్లతో ఒక ప్రణాళికను తలపెట్టింది. దీనికి కావలసిన నిధులను ఈక్విటీ రూపంలో రు. 3.60 కోట్లు, రుణ సంస్థలనుండి రు. 3.25 కోట్లు, సంస్థనుండి రు. 85 లక్షలతో సమకూర్చుకుంటున్నది.

ఈ సంస్థ రు. 10 ల విలువగల 12,00,00 ఈక్విటీ షేర్లను విడుదల చేస్తున్నది. షేర్లపై రు. 20 వసూలు చేస్తారు. పబ్లిక్ ఇష్యూలు అక్టోబరు 3 నుండి మొదలవుతాయి.

ఉషా రెక్టిఫయిర్

ఎలక్ట్రానిక్, స్టీల్, ఇండస్ట్రియల్ టెక్నాలజీలో గత 25 సంవత్సరాల నుండి జయప్రదంగా ఉన్న ఈ సంస్థ తమ ఉత్పత్తులను పెంచుకొనేందుకు, 800 వేల టన్నుల స్పాంజ్ ఐరన్ ఉత్పత్తి చేసేందుకు రు. 711 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ సంస్థ ప్రపంచంలోని పెద్దవైన పలు సంస్థల విశ్వాసం చూరగొన్నది. తమ సంస్థలో 150 వేలమందిని భాగస్వాములను చేర్చుకొని అత్యధిక వార్షిక లాభాలను అందిస్తున్న ఈ సంస్థ తమకు కావలసిన నిధులను చేకూర్చుకొనుటకు రు. 100 లతో డిబెంచర్లను విడుదల చేస్తున్నది. దరఖాస్తు చేసిన రోజు నుండి 14 శాతం వడ్డీ చెల్లింపు, సంవత్సరానికి 400 శాతం వార్షిక రాబడి ఉంటుందని కంపెనీ ప్రకటిస్తున్నది. పబ్లిక్ ఇష్యూ ప్రారంభం అక్టోబర్ 11.

మోడరన్ వులెన్స్ లిమిటెడ్

1974-75 లో 300 కండెలతో ప్రారంభమైన మోడరన్ ఉలెన్స్ నేడు 2400 కండెల ఉత్పత్తికి చేరుకుంది. వులెన్ కార్పెట్ నూలు ఉత్పత్తిలో ఈ సంస్థ ప్రముఖంగా వుంది.

1988 నుండి ప్లాట్‌సాకో లోపెల్ లిమిటెడ్, యు.కె. వారి సాంకేతిక పరిజ్ఞానంతో 'వర్‌స్టెడ్ బ్లెండెడ్ యార్న్' ఉత్పత్తిని చేపట్టింది.

వర్‌స్టెడ్ బ్లెండెడ్ యార్న్ ఉత్పత్తిని 4,800 కండెలకు పెంచేందుకు పెట్రాయ్ అండ్ మాక్‌నాట్ లిమిటెడ్, యు.కె. వారి సాంకేతిక సహకారంతో చేపట్టేందుకు రు. 30 కోట్లతో ప్రణాళికను తయారుచేసింది. తమకు కావలసిన నిధుల సేకరణలో భాగంగా రు. 120 విలువగల 12 లక్షల కన్వర్టబుల్ (14 శాతం) డిబెంచర్లను విడుదల చేస్తున్నది. వాటి అప్లికేషన్లు యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కాన్ బ్యాంక్ ఫైనాన్సియల్ సర్వీస్ లిమిటెడ్ శాఖల్లో లభిస్తాయి. ఇష్యూ ముగింపు అక్టోబరు 7.

సుజన డొమెస్టిక్ అప్లయిన్సెస్

గృహోపకరణ వస్తువులను ఉత్పత్తి చేస్తున్న సుజన డొమెస్టిక్ అప్లయిన్సెస్ ఫ్యాన్ల ఉత్పత్తిలో 'పద్మిని' పేరుతో అడుగుపెట్టి అనతికాలంలోనే ఖ్యాతి సాధించింది. ప్రతిరోజూ 12 వేల ఫ్యాన్లను ఉత్పత్తిచేస్తున్న ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో 1500 మంది డీలర్ల ద్వారా, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా వినియోగదారులకు తమ ఉత్పత్తులను అందిస్తున్నది.

'సుజన' అతి తక్కువ కాలంలోనే లాభాల బాటలో నడుస్తున్నది. 1983 మే చివరికి నికర లాభం రు. 22.20 లక్షలు కలిగివున్న ఈ సంస్థ తమ ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు రు. 264.34 లక్షలతో నూతన ప్రాజెక్టును చేపట్టింది.

దీనిలో భాగంగా రు. 10 విలువగల 6,25,800 ఈక్విటీ షేర్లను విడుదల చేస్తున్నది. సుజన తమ పబ్లిక్ ఇష్యూలను అక్టోబరు 16 నుండి విడుదల చేస్తున్నది.

ఎల్. అండ్ టి.

ఆర్థిక మద్దతుతో ఇంజనీరింగ్ రంగంలో ప్రథమమైన ఎల్. అండ్ టి. టర్న్‌కీ ప్రాజెక్టులను సాధించటానికి, అధికంగా లాభాలను పొందటానికి అవకాశంగా ఉన్న రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు భారత దేశంలో అతి పెద్దది, ప్రపంచ స్థాయికి చెందిన గ్యాస్ క్రేకర్‌ని స్థాపేట్ రంగంలో నెలకొల్పటానికి అనుమతి సాధించింది.

ఇప్పటికే 9 ఉత్పాదక సంస్థల్లో 1500 మంది నిపుణులైన పనివారిని కలిగిన సంస్థ ఎల్. అండ్ టి.

తమ ఈ బృహత్తర ప్రాజెక్టులో ప్రజలను వాటాదారులుగా చేసుకోవటానికి అక్టోబరు 4 నుండి పబ్లిక్ ఇష్యూలను ప్రవేశపెడుతున్నది. రు. 300 విలువ చేసే రు. 169 కోట్ల డిబెంచర్లను ఈ సంస్థ ప్రవేశపెట్టింది. పబ్లిక్ ఇష్యూ అక్టోబరు 4 నుండి ప్రారంభమవుతుంది.

- కొత్త చక్రవర్తి

విశ్వదర్శనం

"కక్కుర్తివద్దు-ఖర్చుపెట్టండి!"

ఇది మన భారత ప్రజలకిచ్చే సందేశం కాదు. జపాన్ ప్రభుత్వం తమ ప్రజలకిచ్చే సరికొత్త సందేశం. గత నలభై ఏళ్లుగా జపనీయులు జాగ్రత్తగా దాచుకున్న మొత్తాన్ని జల్సాగా ఖర్చుపెట్టమని ప్రభుత్వం కోరింది. దాంతో స్పందించిన జపనీయులు "రాక్షస టీవీలు" తళతళ మెరిసే ఆభరణాలు, అమానాతనమైన దేవతా వస్త్రాలు, అలరించే ఖరీదైన కార్లు, విలువైన ఆటవస్తువులు, ఇంకా విదేశీ యానాలు. వీటికి విశేషంగా ఖర్చు పెట్టడం ప్రారంభించారు.

సాధారణంగా ఒక జపాన్ యువతి నెలకు ఒక లక్షా డబ్బైవేల 'యెన్'ల జీతంతో బోనస్, ఇతర అలవెన్సులు కలిపి ఇరవైవేల అమెరికన్ డాలర్లు సంవత్సరానికి సంపాదిస్తున్నది. (తొమ్మిది వందల యెన్‌లు మన 100 రూపాయలకు సమానం). వారు తమ ఒక పూట భోజనానికి 400 యెన్‌లు ఖర్చుపెడుతున్నారు. ఆదాయపు పన్ను, ఇన్స్యూరెన్స్ జీతంలో మినహాయించగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి ఒక లక్షా ముప్పయివేల 'యెన్'లను తీసుకెళుతున్నారు. సరాసరిగా ఇప్పుడున్న జపాన్ ప్రజలు తమవంతు ఒక లక్షా ముప్పయియైదు వేల డాలర్స్ (ఒక డాలర్ 16 రూపాయలకు సమానం) తమవంతు నిలువ పెట్టినట్టు తెలుస్తుంది. ఇది ఇన్స్యూరెన్స్‌గానో, కంపెనీ డిబెంచర్‌గానో వుంది. నవజపాన్ యువతకు అప్పచేయడం, తాకట్టు పెట్టడం అంటే అప్పులు తెలియదంటే నమ్మండి! వారు తాము కోరిన వస్తువు కొనుక్కోవడానికి ఎంత దూరమైనా వెళ్లివస్తారు! సుమారు 15 కిలోల బరువుతో హాంకాంగ్ వెళ్లి తిరిగి అక్కడి నుంచి వచ్చేటప్పుడు కేవలం 35 కిలోల బరువు మాత్రమే వస్తున్నారని జపాన్ ఎయిర్‌లైన్స్ తెలియజేసింది. ఏ వస్తువుల ఖరీదు ఎక్కువో అదే నాణ్యమైనదని భ్రమించే జపనీయులను అతి తేలిగ్గా బుట్టలో వేయవచ్చని యూరోపియన్‌ల సర్వేలో తేలింది.

ఇంత సొమ్ము దగ్గరున్నా జపనీయులకు ఇల్లు కట్టడంగాని, కొనడం గాని వాళ్ల జీవితంలో జరగదు. తమ 18 సంవత్సరాల పూర్తి ఆదాయం దాచుకుని ఇంటి నిమిత్తం ఖర్చు పెడితే గాని ఒక ఇల్లు కట్టడం టోక్యోలో సాధ్యపడని స్థితి జపనీయులది.

-శాంతి

రైల్లో గతవైభవం!

సోవియట్‌లో విలాసవంతమైన ఒక స్పెషల్ రైలును తయారు చేయాలన్న ఆలోచన వచ్చింది. ఈ రైలులో 'జార్' కాలంలోని దుస్తులు, ఫర్నిచర్ వగైరాలు పెట్టి ఆ కాలం నాటి దుస్తులు ధరించిన రైలు అధికార్లను నియమించి, గత వైభవం పెల్లుబికేలా తయారు చేయాలని ఆలోచన. ఈ రైలు 1991 కల్లా తయారై వస్తుందని 'టాస్' వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ ప్రత్యేక రైలు పారిస్ నుండి వ్లాడివోస్టాక్ వరకు ప్రయాణం చేస్తుంది. ఈ రైలు ద్వారా టూరిస్టులను ఆకట్టుకుని కొంత విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం. పాత పద్ధతులు, సాంప్రదాయాలకు సాధారణంగా సోవియట్ రష్యాలో చోటు వుండదు, కాని ఈ ప్రత్యేక రైలు ఎవరికాన్ని మాస్తుంటే రష్యా తన పాత పద్ధతులను, అమాయకతను మార్చుకున్నట్లు అనిపిస్తుంది.

ఈ రైలులో ప్రతి క్యాబిన్‌లో 16 మంది పండరు. టిక్కెట్టు ఖరీదు వగైరాలు ఇంకా తెలియలేదు. మామూలుగా పారిస్ నుండి వ్లాడివోస్టాక్‌కు 11 రోజుల ప్రయాణం వుంటుంది. మరి ఈ రైలు ఎన్నాళ్ల ప్రయాణిస్తుందో వేచి చూడాలి. ఎందుకంటే సాంప్రదాయకమయిన ప్రత్యేక రైలు గదా?

నల్లగొండ రాజకీయ దృశ్యం

జిల్లాలో మిత్రపక్షాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ చీలినందున రాబోవు ఎన్నికలలో తెలుగుదేశంపార్టీకి గండిపడే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నవి. అలాగే కాంగ్రెస్ పార్టీ సమైక్యంగా కృషి చేస్తే చాలా లాభపడే అవకాశాలు కనబడుచున్నవి.

మిత్రపక్షాలతో చీలిన సిపిఐ. పార్టీకి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో కొన్ని చోట్ల అతిగా మరికొన్ని నియోజకవర్గాలలో స్వల్పంగా ఓటర్లు గలరు.

గత జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో సి.పి.ఐ. పార్టీకి ఒక లక్షా 42 వేల ఓట్లు లభించినవి. దేవరకొండ, రామన్నపేట, మునుగోడు నియోజకవర్గాలలో సి.పి.ఐ. పార్టీ అభ్యర్థులే అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మిత్రపక్షాల కూటమి ద్వారా ఎన్నికైనారు.

మండల ప్రజాపరిషత్ ఎన్నికలలో చిలుకూరు, డిండి, దేవరకొండ, చందంపేటలలో సి.పి.ఐ. విజయం సాధిస్తుంది. చెప్పుకోదగ్గ ఓటర్లు గల మండలాలలో వలిగొండ, మోత్కూరు, పేళ్లచెర్వు, పెద్దఅడిశర్లపల్లి మర్రిగూడెం, హుజూర్‌నగర్, గుండాల, నారాయణపురం, చింతపల్లి, ఆత్మకూరు, కనగల్, చండూరు, ఆలేరు, యాదగిరిగుట్ట గలవు.

శాసనసభ నియోజకవర్గాల వారీగా కోదాడ నియోజకవర్గములో సుమారు 14 వేల ఓటర్లు, మిర్యాలగూడెం నియోజకవర్గములో 12 వేలు, ఆలేరులో 14 వేలు, నల్లగొండ నియోజకవర్గములో 10 వేలు ఓటర్లు గలరు. అలాగే 5 వేల నుండి 6 వేల వరకు ఓటర్లు గల నియోజకవర్గాలలో సూర్యాపేట, చలకుర్తి, నక్రేకల్, తుంగతుర్తి, భువనగిరి గలరు.



నల్లగొండ జిల్లా లేఖ

జిల్లా మొత్తం మీద సుమారు 1 లక్షా 60 వేల వైగా వుండగలరు. అలాగే మండల ప్రజాపరిషత్ ఎన్నికలలో తమ గుర్తుపై పోటీ (సి.పి.యం.) ఒక లక్షా 44 ఓట్లు పొంది మిత్రపక్షాల కూటమిలో సి.పి.యం. పార్టీ 17 మండల ప్రజాపరిషత్‌లలో విజయం సాధించింది. ఒక లక్షా 44 వేల ఓట్లలో తెలుగుదేశం, ఇతర మిత్రపక్షాల ఓటర్లు కూడా సి.పి.యం.కే ఓటు వేశారు. ఒక విధానం ప్రకారంగా చూస్తే తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ), తరువాత సి.పి.ఐ. పార్టీయే స్వతంత్రంగా జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో 3వ స్థానాన్ని పొందింది. ఒంటిరిగా రాబోవు, ఎన్నికలలో సి.పి.ఐ. పోటీ చేస్తే అభ్యర్థులు అసెంబ్లీకి ఎన్నిక కాక పోవచ్చు. కాని తెలుగుదేశం పార్టీకి మాత్రము. తీవ్రవ స్థానాన్ని కల్గించవచ్చు. మాజీ మంత్రి, తెలుగునాడు రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ శ్రీ కె. జానారెడ్డి వల్ల కూడా తెలుగుదేశం పార్టీకి కొన్ని నియోజకవర్గాలలో నష్టం జరగవచ్చు. అందులో చలకుర్తి, కోదాడ, హుజూర్‌నగర్, నల్లగొండ, దేవరకొండ గలవు.

తెలుగునాడు, సి.పి.ఐ. వల్ల తెలు

ఒడులేయని యువరించిన నరనర యుక్తియును తన మనంబునకగుదా
పొరుకుమని పేయకునికి నరాయణము పరమ ధర్మవిధములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

ఖాకీ కండకావరం

పోలీసులు ప్రజలను వేధించి, హింసించినప్పుడూ నష్టపోయేది ప్రజలే. అందుకు నిరసనగా ప్రజలు పోలీసుల మీద తిరగబడినప్పుడూ వాని జరిగేది ప్రజలకే. అరిటాకు ముల్లు మీద పడినా, ముల్లు అరిటాకు మీద పడినా నష్టం అరిటాకుకే అన్న సామెత పోలీసులు-ప్రజలు విషయంలో అక్షరాల వాస్తవం అవుతున్నది.

పోలీసుల అన్యాయాలు, అక్రమాల గురించి వారి కీచక, దుశ్శాసన లీలల గురించి దేశం నలుమూలల నుంచి ప్రతిరోజు వార్తలు వస్తూనే ఉన్నాయి. ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటమాడుతూ, జరిపే పైశాచిక క్రీడ గురించి వివరించి చెప్పకోనవసిన పని లేదు. ఖాకీ ఖలులు సాగిస్తున్న మానభంగాలు, లాకప్ హత్యల వంటి దుర్వార్తల చరిత్ర అనంతమైనది. అనుదిన భయంకర గాథా స్రవంతి అది. ఈ నరకంలో సోమవారంనాడు మన రాష్ట్రంలోనే మరొక ఘాతుక సంఘటన జరిగింది. గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపంలోని రెంటచింతల గ్రామంలో పోలీసు దౌష్ట్యానికి ఒక అబల మానభంగం అర్పణకాగా, అనంతరం జరిగిన పోలీసు కాల్పులలో ఒకరు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఈ సంఘటనలో ప్రజలు కోపోద్రిక్తులు కావడానికి పోలీసు నీచ కీచక ప్రవృత్తే కారణం.

ఆగ్రహావేశులైన ప్రజలను అదుపుచేసి వారి ఆగ్రహం చల్లారేటట్టు, ఆ ఉపద్రవం తొలగేటట్టు చేయడానికి పోలీసులు బుర్ర ఉపయోగించి తెలివిగా వ్యవహరించిన సందర్భాలు అరుదనే చెప్పాలి. చేతిలో ఉన్న తుపాకిని ఉపయోగించడం తేలిక. దానివల్ల రక్తపాతం, ప్రాణనష్టం జరుగుతుందనే స్పృహ ఉండి ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు అన్యమార్గాలలో ప్రయత్నించితే అది ఎంతో లెస్సగా ఉండేది. ఎందుచేతనో పోలీసులు బలప్రయోగానికి సిద్ధపడినంత తరచుగా బుద్ధిబల ప్రయోగానికి ప్రయత్నించరు. గతంలో విజయనగరం సమీపంలోని ఒక గ్రామంలో ఇదే విధంగా ప్రజలు పోలీసు దుశ్చర్యకు ఆగ్రహించి తిరగబడగా పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పులకు ఒకటి రెండు అమాయక ప్రాణాలు బలి అయ్యాయి. ఆగ్రహించిన ప్రజలను, సామూహిక తిరుగుబాటును అదుపు చేయడానికి గత్యంతరంలేని పరిస్థితులలోనే కాల్పులు జరిపామని పోలీసులు చెప్పవచ్చు. కాని, అది పూర్తిగా నమర్థనీయంకాదు.

సోమవారంనాడు రెంటచింతల గ్రామంలో జరిగిన దుర్ఘటనలో పోలీసులు దౌష్ట్యం అనుమానాతీతంగా రుజువయింది. తెల్లవారు జామున ఓ ఆడ కూతురిని నిద్రలేపి దాహానికి మంచి నీళ్లు ఇవ్వవలసిందని అడగగా ఆమె నీళ్లందించే ప్రయత్నంలో ఉండగా ఆమె మీద అత్యాచారం జరిపిన ఆ ముష్కర 'ఖాకీ' నురుడిపై ఆగ్రహంతో ప్రజలు పోలీసు స్టేషన్‌పై దాడికి సమకట్టడం, శాంతి భద్రతలను తమ చేతుల్లోకి తీసుకోవడం తప్పే. అయినా ఆ పోలీసు నరాధముడి కీచక చర్యకు క్రుద్ధ వృకోదరులై తిరగబడిన ప్రజల ఆగ్రహాన్ని నేటి పోలీసు అవ్యవస్థ పట్ల అనివార్యంగా పెల్లుబికిన సామూహిక దురాగ్రహంగా దానిని అర్థం చేసుకోవల్సి ఉంది. అతడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పినప్పటికీ నమ్మకుండా ప్రజలు ప్రాణాలకు సైతం తెగించి సాయుధులైన పోలీసుల మీద తిరగబడ్డారంటే పోలీసు వ్యవస్థపట్ల ప్రజలలో విశ్వాసం ఎంతగా సడలిపోతున్నదో అర్థం చేసుకోవచ్చు.

అత్యాచారానికి పాల్పడిన పోలీసు కీచకుడు ఆ సమయంలో బాగా తాగి ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ముద్దాయిని పట్టి తెచ్చే విధి నిర్వహణ కోసం వెళ్లిన ఈ పోలీసు ఆ పనిని సగంలోనే ఇంకొకరికి అప్పగించి ఈ వైచ్యానికి పాల్పడ్డాడని తెలుస్తున్నది. పోలీసు ఉద్యోగి విధి నిర్వహణలోనే కాదు ఆ ఉద్యోగంలో ఉన్నంత కాలం ఇంటి వద్ద సైతం మద్యపానం చేయకూడదనే కఠిన నిబంధన విధించి అది గట్టిగా అమలు అయేటట్టు చూడవలసి ఉన్నది. మొత్తం పోలీసు బలగంలోనే ప్రజలంటే లొత్తిగా గౌరవభావంలేని దుస్థితి నేటికీ కొనసాగుతున్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నిత్య తానందం కోసం ప్రజలను వేధించడమే విధిగా భావించిన అనాటి వలస పోలీసు నీతి ఈనాటికి కూడా రాజ్యమేలుతూ ఉంది. చట్టబద్ధ జీవితం గడిపే ప్రజల పట్ల భక్తి గౌరవాలతో మెలగడం అనే ఆక్షరాన్ని మన పోలీసులకు అలవరచవలసి ఉంది. అన్యాయానికి, అక్రమానికి గురై ఫిర్యాదు చేసుకోవడానికి వచ్చే అవన్నుడిని కూడా అనుమానించి అవమానించే దుష్ట సంస్కృతిని పుణికి పుచ్చుకొన్న మన పోలీసు వ్యవస్థను సమూలంగా సంస్కరించవలసి ఉంది.

సోమవారంనాటి రెంటచింతల సంఘటనలో మానభంగ ప్రతాపానికి పాల్పడిన పోలీసుపై కఠిన చర్య తీసుకోవడంతోబాటు ప్రజలపై పోలీసులు కాల్పులు జరపవలసివచ్చిన పరిస్థితులపై నిష్పాక్షికమైన దర్యాప్తును కూలంకషంగా జరిపించడం అవసరం. కోపోద్రిక్తులై ప్రజలు తిరగబడిన సమయాల్లో ప్రాణ నష్టానికి ఆస్కారం లేని రీతిలో వారిని శాంతపరచడం లేదా అదుపు చేయడానికి అవలంబించదగు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం అవసరం.

పోలీసులు మానభంగాలకు పాల్పడడం కొత్తకాదు. అస్సాంలో, బీహార్‌లో మరి పెక్కు చోట్ల అమాయక, అదివాసీ స్త్రీలను చెరచిన 'ఘనత' పోలీసుకు ఉంది. యూనిఫాం వేసుకొని, నెత్తిన టోపీ ధరించి, లాఠీయో, తుపాకియో చేబూనినంతనే తనకు ఎదురులేదనే దురహంకారం పోలీసులో చోటు చేసుకొంటున్నది. దీనిని అరికట్టడానికి ఏం చెయ్యాలో సామాజిక శాస్త్రజ్ఞులు న్యాయశాస్త్ర నిపుణులు ఆలోచించాలి.

మంచిమాట

మనం సలహాలను బకెట్లకొద్దీ ఇస్తాం. కానీ తీసుకొనేది మాత్రం వడ్లగింజంత.

-ఆల్టర్

విద్యావ్యాపారంలో మరొక అడుగు

ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, పబ్లిక్ స్కూల్స్, సహకార రంగంలో జూనియర్ కళాశాలలు, కాన్వెంట్లు అందును ఇంగ్లీషు మీడియం పై విపరీతమైన మోజు పెరిగిపోతోంది. చాలా వ్యాపార సంస్థలు విద్యను లాభాల కురిపించే వ్యాపారంగా మార్చి, అక్షలాది రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్నారు. దానికి దోహదం చేస్తోంది మనరాష్ట్ర ప్రభుత్వం, అటు విద్యార్థులను, ఇటు టీచర్లను కూడా అడిగేవారు లేరన్న ధీమాతో బహిరంగంగానే కొనేషన్సు వసూలు చేస్తూ ఘరానాగా మోసం చేస్తున్నారు.

సాధారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరడానికి అయ్యే ఖర్చు వందలేక రెండు వందల రూపాయలకు మించదు. అటువంటి మూడు, నాలుగు వేల వాటాధనం, ఆపై సబ్జెక్టురుసుం, పై చెప్పు కళాశాల రెగ్యులర్ ఫీజులు, బిల్డింగ్ ఫండ్స్, ఆ ఫండ్స్ ఈ ఫండ్స్ పేరిట, యిష్టం వచ్చినట్లు ఫీజులు చెల్లించి, ఓ గ్రామీణవిద్యార్థి సహకార రంగంలో నున్న జూనియర్ కళాశాలలోగల చేరగుండా అనేది మొదటి ప్రశ్న.

దీనికితోడు మన రాష్ట్ర ప్రభుత్వం అట్టి వారికి చేయూతనివ్వడం కేవలం విద్యను వ్యాపార మయంగా మార్చడమేనన్నది స్పష్టం. ఇది ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదు. ఎవ్వరికి ఉపయోగమో మరింత గందరగోళ పరిస్థితి.

అసలు మనదేశంలో మొత్తం మీదే విద్యా విధానం అస్తవ్యస్తంగా ఉంది. దానికితోడు ప్రభుత్వనేతలు విద్యారూపంలో శాస్త్రీయ దృక్పథాన్ని వదిలేసి, దూరదృష్టిని అసలే మర్చేపోయి. తరుచు మార్పులు చేస్తూన్నారు. ఇవి జనాకర్షణ పథకాలని అందరికీ తెలుసు. అయినా పెద్దలు విద్యావేత్తలు, అధికార్లు పెదవి విప్పరు. కారణం రాజకీయాలు, స్వార్థం పెచ్చుపెరగడమే.

మన రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి సారిగా విద్యాలయాల్లో ఫీజుల్ని క్రమబద్ధం చేసి, డొనేషన్లు తీసుకోరాదనే నియమాన్ని ఏర్పరిచింది. అదే ప్రభుత్వం మళ్లీ, తమ పాలసీని మార్చుకుంది. నేడు ప్రభుత్వం రంగంలో కళాశాలల్ని తెరవడం తగ్గించి,విద్యను ప్రైవేట్ రంగానికప్పగించింది. దీంతో మొదలైంది చదువులలో వ్యాపార సరళి.

మండల వ్యవస్థలో, మండలానికో జూనియర్ కళాశాల ఏర్పరుస్తామన్నారు. అదిపోయి,దానిస్థానే, సహకార రంగం పేరిట జూనియర్ కళాశాల వద్దతిని ప్రకటించింది. ఇది చాలదన్నట్లు మామూలు విద్యతో బాటుగా చదువుతో "సంపాదన" అనే, నినాదం క్రింద వృత్తి విద్యాకోర్సుల్ని కూడా ఏర్పాటచాలనే ధ్యేయంతో, బిల్లును శాసనసభలో హడావుడిగా ప్రవేశపెట్టారు. దీని వల్ల ధనవంతులకే కాని పేదలకు ప్రయోజనం లేదని వాదించినా ప్రయోజనం శూన్యమైంది. అసలు వృత్తివిద్యాకోర్సులు మనకు క్రొత్త వేమీకావు. కీ.శే. వేమూరి రాజారావు పంతులుగారు, కృష్ణాజిల్లా బందరులో 1920-21 ప్రాంతంలోనే అనేక రకాలైన వృత్తి విద్యలను ప్రవేశపెట్టి, సఫలీకృతులైనారు. ఆశయంలోనూ ఆచరణలోను కూడా. అదే విధంగా మన బూర్వాడ బేసిక్ ఎడ్యుకేషన్ పద్ధతి విజయవంతమైంది. కాని యిటీవల గల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వృత్తి విద్యాకోర్సులు మాత్రం చాలా చోట్ల విఫలమైనాయని, అవి ఒక విధంగా నిరుపయోగమవడమే కాకుండా, సాధారణ విద్యకు చాలా నష్టం వాటిల్లిందని వాపోతున్నారు చాలా విద్యా సంస్థలకు చెందిన పెద్దలు. ఇది వాస్తవం. పైగా మెటీరియల్‌పై పెట్టిన ఖర్చు వృధా అయిపోవడమే కాకుండా మటుమాయమై పోతున్నాయి. వీటిని బోధించవలానికి నియమించబడిన ఉపాధ్యాయులు ఫిక్స్‌డ్ సేలరీస్ మీద ఒప్పుకొని వచ్చిన వారైనప్పటికీ ఏనాడూ విద్యాలయాలకు వచ్చినట్లు కనబడదు. దీనిపై విద్యాశాఖకు సంబంధించిన అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు మెదలకుండా వుండటమే కారణం.

అసలు మన రాష్ట్రంలో అక్షరాస్యతా శాతం ఎంత? కేవలం 29 శాతం. దాన్ని అధిగమించడానికి కృషి చెయ్యడం మర్చేపోయాం. ఉన్న వ్యవస్థను బాగు చెయ్యడం మానేశాం. కేవలం కొందరు వ్యాపారస్తులు బాగుపడడానికి సంపన్నుల నుండి, డిగ్రీలు సంపాదించుకోవడానికి ప్రభుత్వం ప్రత్యక్షంగానే బహిరంగంగానే బలవరుస్తోంది. ఇది విద్యారంగం మొత్తాన్నే కలుషితం చేస్తున్నదనే సగ్గనత్యాన్ని విస్మరించడం విచారకరం. సహకార రంగంలో జూనియర్ కళాశాల స్థాపన ధనస్వామిలకే ప్రయోజనకరమౌతుంది తప్ప సామాన్యులకు కాదు. కాదనేది వాస్తవం.

ఈ కళాశాల నడిపించడానికి ఓ సొసైటీ ఏర్పడాలి. దీంట్లో మూడు రకాలైన సభ్యులు తమ వాటా ధనాన్ని కట్టాలి. అది ఏ, బి, సి క్లాసులుగా విభజించబడింది. మరి దీన్ని పోషించగల స్తోమత సామాన్యులకుందా? అంటే లేదు. మరెవ్వరికి లాభం. పెట్టుబడిదార్లం వారికి లాభసాటి వ్యాపారం అనడంలో అతిశయోక్తి లేదు. కళాశాలల్ని నడిపించటానికి నిధుల్ని, ఆయా సొసైటీలే సమకూర్చుకోవాలి. అజమాయిషి మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే. నియామాకాలు, జీతభత్యాలు సొసైటీ పేరిట నున్న మేనేజిమెంట్ వారిదే. వారు ఎన్నికలు నిర్వహించుకోవచ్చు. ఎంపిక చేసుకోవచ్చు. ఈ కళాశాల ఆడిట్, వచ్చిన లాభాల సంపకం మిగిలిన విషయాల్ని సహకార చట్టాలకు లోబడి జరుగుతాయి.

ఉన్న ప్రభుత్వ కళాశాలల్ని మెరుగుపరచడం కోసరం ప్రయత్నిస్తే విద్య వ్యాపారంగా మారడానికి అవకాశం లేదు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఉపయోగంగా ఉంటుంది.

అది ఇది గాక అసలు ప్రభుత్వ కళాశాలల్లో వున్నటు వంటి సౌకర్యాలన్నీ ఇందులో ఏర్పాటు చేయడానికి ఎంతకాలం పట్టగలదో ఊహించగలరా?- ఉదాహరణకు స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు, బుక్ బ్యాంకుల సదుపాయం, ప్రయోగశాల, గ్రంథాలయ సౌకర్యాలు కల్పించడానికి అందించడానికెన్ని సంవత్సరాలు పడుతుందో ఊహించగలమా? ఇక ఆటల సామగ్రి సరఫరా సంగతి చెప్పనవసరం లేదు. కూల్స్‌కూల్స్‌గానే ఉంటాయి. సొసైటికి నిండుగా నిధులుండాలి. మెండైనా హృదయముండాలి కదా!

వాస్తవానికి అధ్యాపకులు పూర్తి జీతం తీసుకుంటారా? పూర్తి వ్యక్తిత్వంతో మనుగడ కొనసాగించగలరా?- పుస్తకాల్లో మాత్రం సరైన అంకెలు [illegible] ఉద్యోగానికాలు వచ్చునా, గ్యారంటీగా వుంటాయాందనే నమ్మకమేమిటి?- దీనివల్ల నష్టపోయేదెవ్వరు? అధ్యాపకవర్గం- విద్యార్థులేనన్నది నిర్వివాదాంశం.

విద్యను ప్రైవేట్ పరం చేస్తే ఫీజులెక్కువైనా- చదువులు బాగా వస్తాయనే దురభిప్రాయాన్ని తొలగించాలి ముందు. తల్లితండ్రులోన్లను ప్రభుత్వం వారి లోను అది చాలా ముఖ్యం. కీలకమైన అంశం.

డబ్బులున్న వారికే విద్యా! మరి దారిద్ర్యరేఖకు దిగువన నుండి చదువుకోవాలన్న ఆకాంక్ష ఉన్న వారి సంగతేమిటి?-

ఈ సహకార సంస్థల ద్వారా విద్యార్జన పథకాలు కేవలం ధనవంతుల కొరకే- వ్యాపారం కొరకే నన్నది స్పష్టం. ఆ సంస్థలు కొందరి జేబు సంస్థలే అందులో ఏ మాత్రం అనుమానం లేదు. అవి సమాజశ్రేయస్సును కాంక్షించలేవు. ప్రభుత్వ పరంగా నున్న వాటిని పటిష్టం చేసే ప్రయత్నాలు విస్తరణ పథకాలు ప్రభుత్వం ప్లస్ ప్రభుత్వాధికార్లు విద్యాధికార్లు, ఉపాధ్యాయ సంఘాలు ఎందుకు ఆలోచించరో అర్థం కాదు. అధ్యాపక వర్గం పాలేరు తనం చేస్తారన్న మాట. సృజనను ప్రతిభను వదులుకుంటారు. యాజమాన్యానికి తలవంచి పనిచెయ్యాల్సి ఉంటుంది. అప్పుడిక చదువుల తల్లికి "సంకెళ్లు" వేసినట్లే. అక్షమార్జనకు దగ్గరగా దారులు మూసివినట్లే. "చదవుకమ్మ బడును కొనబడును" అనే నానుడి వాస్తవం చేసిన వాళ్లం అవుతున్నాం కదా! విద్య అందరికీ అందుబాటులో ఉండదు. కొందరికే పరిమితమై ఉంటుంది. సీట్లు అమ్మబడును, ఉద్యోగాలకు వేలం పాటలు పాడచ్చు.

ఆలోచన సదుద్దేశమైనా అది ఆచరణలో సాధ్యా సాధ్యాలు గమనించాలి. విద్యావేత్తల సలహా సంప్రదింపులవసరం. విదానం ప్రదానం. అసలు విద్యకుమూల కారణమైన ప్రాథమిక విద్య పూర్తిగానిర్లక్ష్యానికి గురవుతుంది. కాన్వెంటు మోజు ఎరగడం దురదృష్టకరం. మధ్య తరగతి ప్రజల మనస్తత్వాల్లో కూడా యీ మార్పు గమనార్హం. గర్హనీయం. ఇక కేంద్ర నవోదయ పాఠశాలకు శ్రీకారం చుట్టింది. ప్రతిపక్షం గ్రామీణ ప్రాంతాల వారికి, బడుగు వర్గాల వారి కోసమని, వాస్తవాలు వెలుగులోకి తీసుకెళ్లి వాటిలో సీట్లు సంపాదించుకునేదెవ్వరో అందరికీ తెల్సిన విషయాలే.

> ఒక వైపు ప్రభుత్వరంగ కళాశాలను అభివృద్ధి చేయకుండా, మరొకవైపు ప్రైవేట్ కళాశాలల పట్ల మోజు పెంచుతోన్న ప్రభుత్వం సరికొత్తగా ప్రారంభించిన సహకార రంగంలోని విద్య విద్యావ్యాపారంలో మరొక అడుగేనని, ఈ దుస్థితిని సవరించేందుకు ఇప్పటికైనా పూనుకోవాలని వాదిస్తున్నారు
> -వేమూరి రాధాకృష్ణమూర్తి.

అసలు విద్యాశాఖను సక్రమాన చెయ్యాలి. ఇంటి దొంగల్ని, ఉమ్మడి వ్యాపారస్తుల్ని, మధ్య దళారీ వర్గాల వారిని ఓ పట్టు పట్టాలి కానీ, ఊహాగానాల్లో సేకమేడలు నిర్మించి ప్రయోజన మేముంది?-ద్వంద్వ విధానాల్ని విడనాడాలి. ఖచ్చితమైన అభిప్రాయాలుండాలి. తిరుగుతున్న విద్యాప్రమాణాల్ని పెరుగుతున్న సమస్యల్ని పరిష్కరించాలి. ఉన్న వ్యవస్థను మెరుగుపరిచి విశ్లేషించడం ముఖ్యమని తలచాలి. ఈ అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించడానికి జంకు, బిడియం వదిలేయ్యాలి.

పూర్వం తరగతిగదిలో-బయటా ఉపాధ్యాయుల, విద్యార్థుల మధ్య కొన్ని మౌలికమైన విలువలుండేవి. కొన్ని ఆరోగ్యకరమైన ప్రమాణాలుండేవి. శిష్యుల్ని తమంతటి వారిగా తీర్చి దిద్దాలనే సంకల్ప బుద్ధి ఉండేదానాడు. మరీనాటి బెల్, బిల్, తప్పు, అదేచుట్టరేటు రాజకీయ అధికార్ల [illegible]

కనుకవిద్యా ప్రమాణాలు దృష్ట్యా, భావిభారత పౌరులక్షేమం దృష్టిలో పెట్టుకుని,విద్యారంగాన్ని క్రమాన చేసి ప్రభుత్వ పరంగానే నడపడం మంచిది. కాని సహకార రంగం పేరుతో విద్యను వ్యాపారమయం చెయ్యడం అంతమంచిది కాదు. సమాజశ్రేయస్సు కాదు అనేది పెద్దలకు తెల్సు.కాని చెదవి విప్పరు. విప్పడం లేదు. అదే మన దురదృష్టం. ఆ విషయాన్ని అందరూ ఆలోచించాలి.

జనంకోసం !

"అదయ్యా సంగతి" అన్నారు జెండారావుగారు.

అర్థంకాలేదు ఆయన ముందు కూర్చున్న వంది మాగాత బృందానికి. ఏ సంగతి చెప్పకుండా 'అదయ్యా సంగతి' అని ఆయన అనే సరికి ఏదో చెప్పడానికి జెండారావుగారు ఉపోద్ఘాతం మొదలెట్టారని గ్రహించి సర్దుకుని కూర్చున్నారు. వందిమాగధులు తమ బృందం అటెన్డన్‌లో కొచ్చిందని క్రీంగంట మాశారు జెండారావుగారు.

"తప్పుడు జనం దగ్గరికి మనమెల్లాలా లేక మనదగ్గరికి జనం రావాలా అన్నది పాయింటు...." అన్నారు.

బృందం అర్థం కానట్లు ముఖం పెట్టారు. "మనం వుపన్యాసం జనం అర్థం చేసుకోవాలా లేక జనం అర్థం చేసుకోనేట్టు మనం మాట్లాడాలా అనే పెనయ్యా నా పాయింటు...." అని కాస్త వివరించారు.

ఈ సారి అర్థమయిపోయిందన్నట్లు బృందం గంగిరెద్దుల్లా తలూపారు. "అంటేత జనం బాసలో మనం మాట్లాడాలి. జనం బుర్రలోకి పలుగేసిదిగేసినట్టు నాటుకు పోయేలా మనం వుపన్యాసం ఇవ్వాలన్నమాట...."

"అవునండీ...." అన్నారు కోరస్‌లా వంది మాగాధులు. "అవునా....అలాగయితే మనం తిట్టాలి.. నోటినిండా ఏదీ షష్టం వాడిని తిట్టిన తిట్టు తిట్టకుండా సుక్కతివ్వకోకుండా తిట్టాలా..."

"తిట్టాల్సిందే." మళ్లీ కోరస్, "రేపు సెంటర్లో బహిరంగ సభ యెట్టండి. అదీ మన ఎలక్షన్ ప్రచారానికి ప్రథమ నాంది పెట్తానన్నమాట.." అవేశంగా అనేసి డిపిరి పీల్చుకున్నారు జెండారావు గారు.

"నిజమే అనుకోండి. సభ పెట్టడానికి సమయం, సందర్భం అంటూ ఉండాలి కదా!" ఓ భృత్యుడు ప్రశ్నించాడు.

"ఉండాలంటావా? రేపు ఏ నాయకుడూ పుట్టినోజు, చచ్చినోజు కాదా!" "కాదండీ"

"కాదా..."అని కాస్సేపు ఆలోచిస్తూవుండి అన్నారు. "నేను రాజకీయాల్లో చేరి పాతికేళ్లు రేపటికి పూర్తవుతాయి... కాదంటావా?" అన్నారు లాజిక్కుగా.

"ఐదేళ్ల క్రిందటే తమరు రాజకీయాల్లో కొచ్చింది... అని ఎవరేనా ప్రశ్నిస్తే... " అని ప్రశ్నించాడు వంది మాగధ అజ్ఞాని సంశయంతో

"ఎవడయ్యా అలా ప్రశ్నించేది. నేను పాతికేళ్ల క్రిందటే రాజకియాల్లో కొచ్చాను. అంటే... అంటేత సభపెట్టయ్యండి.నేను రాజకీయాల్లోకొచ్చి పాతికేళ్లయిన సందర్భంగా" మళ్లీ గంగిరెద్దులు తలలూపాయి.

"సరేనయ్యా సభ యెట్టేస్తున్నారు గదా! మరి వుపన్యాసం సంగతి.'

"దాందేవుంది...రాయిద్దాం. బట్టి పదురురునాని, అన్నాడు ఉపన్యాసాలు సిద్ధంచేసే అనుచరుడు "అమ్మమ్మా..రొటీన్ వుపన్యాసాలిస్తే ఇంకే వుందయ్యా బాబూ మటాష్ అయిపోయా..ఇందాకట్నుంచి నే చెప్పేదేంటి మీరు యిన్నదేంటి.. జనం తెలివికి మనం యెల్లాలి. యెల్లి మాట్లాడాలి. ఆళ్లనెవుల్లో వుపన్యాసం గింగుర్లెట్టాలి.. అంటేత తిట్టాలి... పెతిపెచ్చంపోడ్ని పోటినిండా తిట్టాలి... అదయ్యా సంగతి..."

"ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలీక బొమ్మల్లా కూర్చున్న అనుచర భృత్యగణాన్ని చూసి మనసారా చిరునవ్వు నవ్వుకుని, భుజాలు సర్దుకుని అన్నారు జెండారావుగారు.

'తిట్లురాసిపెట్టే మడిసి కావాలమనకి. ఓ మంచి తెలుగు పంతుల్ని పట్టుకురండి. రకానికో ఏవైనా తిట్లు రాయించుకుని వుపన్యాసంలో దంచికొట్టావనుకొండి, జనం చెవులు రిక్రించి మరి యింటారు, సీపరోళ్లు పెద్ద పెద్ద అచ్చరాల్లోనూ యేస్తారు. దాంతో బాబు పెతిపెచ్చం పోడ్కి ఏ రష్యా ఏజంటో, ఏ బ్రిటిష్ ఏజంటో అని కూడా తిట్టావనుకోండి మరి మరి చెప్పకుంటారు. అంటేత..తిట్లు చెప్పగల్లే పోడు కావాలి... అన్నారు జెండారావు.

"నిజమే అనుకోండి...ఇంతకీ రేపు ఎలక్షన్స్‌లో సీటు మీకే వస్తుందని గ్యారంటీ ఏమిటండీ? ఎందుకంటే గూండారావుగారు ఈసారి తనకి సీటు ఖాయంగా ఖాయం అని చెప్పుకుంటున్నారు మరి. అప్పుడే ప్రచారం కూడా మొదలెట్టార్ట...."

ఓ అంతరంగిక అనుచరుడు అనేశాడు. "ఏచారం మొదలెట్టాడా అమ్మ.. సీటు వస్తుందంటున్నాడా..పోరినీ... "

ఆ తర్వాత జెండారావు వారికి కోపం, ఉక్రోషం. సీటు తనకి రాదేమోనన్న భయం అన్నీ ఒక్కసారి అవహించడంతో వళ్లు మర్చి పోయేరు. వరి నరాలు మర్చి పోయేరు. గూండారావు చర్యల్ని, ఆయన అర్థరాత్రి బాగోతాల్ని వగైరా వగైరా చీదరుగురించి, కాండ్రించి, గుక్కతిప్పకోకుండా ఏకరవు పెట్టి తిట్టి విమర్శల్లో ఫస్టు మార్కు తెచ్చుకున్నారు.

తిట్టి తిట్టి ఆయాసం వచ్చిన తరువాత చటుక్కున గుర్తొచ్చింది. అది తన ఇంట్లో అంతరంగికి సమావేశమనీ, బహిరంగసభ కాదనీను...

"మీ వాగ్ధాటి తెలుగు పంతుల్లకేం వస్తుంది..మీ భాషా పాండిత్యం తెలుగు భాషలో ఎక్కడ చచ్చింది. మీరు వాడిన తిట్టు పదాలు తెలుగు, సంస్కృతి, కన్నడ, తమిళ భాషల్లో ఎక్కడా లేని అద్భుతాలు, ఈ తిట్లు విన్నాక ప్రతి పక్షం వాడు బ్రతికి ఉంటాడని మేం అనుకోం...." అంటూ వందిమాగధ బృందంలో మెజారిటీ సభ్యులు ముక్తకంఠంతో పలకడంతో జెండారావుగారు సంబరపడి, పోయారు.

అంటేత రేపు సభ ఖాయం. అవతల వాడిని తిట్టడం ఖాయం అనుకుంటూ సభా ఏర్పాట్లకు విక్కడమించారు బృందం.

జెండారావుగారు ఇందాకా అనేశంగా అనేసినదంతా మననం చేసుకోవడానికి ప్రయత్నించారు...అంటేత అదండి సంగతి !!

-సర్వజిత్

గర్హనీయం

జనబోష (సెప్టెంబర్ 24)లో "జ్ఞానపీఠానికే అవమానం" అన్న గురజాడ రామగోపాలం జగ్గంపేట (తూ.గో. జిల్లా) నుండి ఘోష పెట్టడం చూస్తే, పలువురు సాహితీవేత్తలకు శోషరాక మానదు. సినారె కవిత గురించి, సాహితీ సేవలు గురించి ఆయనకే బొత్తిగా తెలియకపోవటం అతని దురదృష్టం. తన దురదృష్టం గురించి వేరొకరిని నిందించటం క్షమార్హం కాదు.

సినారె కవిత ఎంత అపురూపమైనదో, ఎంత సమున్నతమైనదో తెలుసుకోగోరటం అతనికి ఎంతైనా అవసరం. అందుమూలంగా తన జ్ఞానలేమిని బాపుకొనటమే గాక, సద్విమర్శలు చేయాలి తప్ప ఇలాంటి అజ్ఞానపూరితమైన, అర్థరహితమైన, ఆధారరహితమైన, హాస్యాస్పదమైన అతితెలివి ప్రాతలు వ్రాయకూడదనే కనీస ఇంగిత జ్ఞానమైనా అబ్బే అవకాశముంది. సినారె రచనలు ఎన్నో ఉన్నాయి. అన్నీ కాకపోయినా, కొన్ని కాకపోయినా ఏదో ఒకటైనా చదివితే బాగుంటుంది. అప్పటికీ అందులోని సారం ఆయనకు అర్థంకాకపోతే, ఆయనకు కవిత్వమంటే ఏమిటో బొత్తిగా తెలియదని, సహజంగానే ఆయనలో "అనలు రసజ్ఞతే లేద"ని అనుకోవాలి. ఒక వ్యక్తి గురించి గాని, ఒక విషయం గురించి గాని బొత్తిగా తెలియకుండా ఏదో అనేసికొని ఏదో రాసేస్తే సరిపోదు. పలువురు అసహ్యించుకుంటారు. తెలుసుకొని ఏవైనా లోపాలు, దోషాలు ఉంటే చక్కగా వివరిస్తూ సద్విమర్శలు చేస్తే సెహాష్ అంటారు.

సినారె గురించి చెప్పాలంటే సూర్యుణ్ణి దివిటీతో చూపటమే అవుతుంది. పుట్టుగ్రుడ్డికి సూర్యుని గురించి చెప్పటం శుద్ధ దండగ. సినారెకు జ్ఞానపీఠం అవార్డు వచ్చినాక, వివిధ పత్రికల్లో పలువురు విజ్ఞులు ఆయన రాసిన వ్యాసంగమునైనా చదివితే శ్రీ రామగోపాలం గారికి కొంతైనా తెలిసిఉండేదేమో. అయినా అప్పటికే అనుమానమే. పైగా జ్ఞానపీఠం అవార్డు ప్రదానం చేయటంలో ఏదో మతలబు, పొరపాటు ఉందని వారు అపోహపడటం మరింత విడ్డూరంగా ఉంది. ఏదో మన తెలుగువాడికి వచ్చిందని సంతోషించటం తప్ప, మరేమీ కాదని వారు వాళ్ళు చెప్పటం మరింత అసహ్యం కలిగిస్తుంది. (ఇలాంటి వ్రాతలు ప్రచురించటం పత్రికలకే అవమానం.)

సినారె కవితా వైశిష్ట్యం సాటిలేనిది. ఆయన రచనలు అపురూపమైనవి. ఆయన సాహితీ సేవ ఎనలేనిది. అవి ఆంధ్ర భాషామతల్లికి అపూర్వమైన ఎనలేని వైభవం, సహజంగానే తనెలాలికే తెలుగు భాషకు మరింత తియ్యదనం కల్పించి, తెలుగు సారస్వతాన్ని సునందనం చేసిన మహాకవి సినారె. ఆయనకు జ్ఞానపీఠం అవార్డు అంత గ్రుడ్డిగా ప్రదానం చేయలేదు. అందులో రాజకీయమేమీ లేదు. నలభై యేండ్లుగా రసజ్ఞుల నలరిస్తూ, పలువురు సాహితీవేత్తలను దిగ్భ్రమపరుస్తూ, అపురూపమైన రచనలు చేస్తూ, తనదంటూ ప్రత్యేకమైన శైలితో సారస్వత రంగంలో తన కంటూ ప్రత్యేక గౌరవ స్థానం సంపాదించుకున్న అద్వితీయ మహాకవి సినారె. ఆయనకు జ్ఞానపీఠం అవార్డు చంద్రునికో నూలుపోగు వంటిది.

సరగడ శివరామిరెడ్డి,
విజయవాడ-1.

దోమలు బాబోయ్ మలేరియా దోమలు!

మనుష్యుల ఆరోగ్యాన్ని రెండురకాల దోమలు ఎక్కువగా నష్టపరుచుతాయి. అందులో ఒకటి అనాఫలిస్ అను దోమ మలేరియా ను, కూలెక్స్ అనే దోమ లోదకాలు అను రోగములు వ్యాప్తి చేస్తాయి.

మలేరియాను కలుగజేసే ఈ అనాఫిలిస్ దోమలు విస్సన్నపేట మండలంలో ఎక్కువగా ఉన్నవి. మలేరియా బాగా వ్యాపించింది. తగు చర్యలు ఆరోగ్య అధికారులు తీసుకోవాలి. మురికిగుంటలు ఎక్కువగా ఉన్నాయి. వాటిని తొలగించాలి.

ఆగిరిపల్లి పద్మ
విస్సన్నపేట

శిథిల స్థితిలో వీరంకిలాకు వంతెన

కృష్ణాజిల్లా, పమిడి ముక్కలలో 'వీరంకిలాకు వంతెన'గా పిలువబడే బ్రిటీషుకాలంలో నిర్మించబడి, నేటివరకు మరమ్మత్తులు లేక, దినం దినం రద్దీ పెరుగుతున్నందున, శిథిలావస్థక

ధరల విశ్లేషణసంఘాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 4: ఎ.ఐ.సి.సి. నిర్ణయంమేరకు నిత్యావసరవస్తువులధరలను అదుపుచేసేందుకు రాష్ట్రంలో పలుస్థాయిల్లో "ధరల విశ్లేషణ సంఘాల" ను ఏర్పాటుచేస్తున్నట్లు పి. సి.సి. కార్యదర్శి శ్రీ ఎ. మదన్ మోహన్ తెలిపారు.

మంగళవారం ఆయన ఇక్కడ ఒక పత్రికావిలేఖరుల సమావేశంలో పైవిధంగా పేర్కొంటూ పి.సి.సి. స్థాయిలో ఈ సంఘంలో శ్రీ వేణుగోపాల్ రెడ్డి, శ్రీమతి రోడ్డాబుత్రి, శ్రీ ఎం.వి. నారాయణరావు, శ్రీ ఎ.కె. మాదుల్, శ్రీమతి లలిత చంద్రకాంత్‌గిర్, శ్రీ ఎం. ఆనందం, శ్రీ ఎం.వి.ఎస్. బ్రహ్మానందం, శ్రీ కె. చంద్రయ్య, శ్రీ కె. బాబూరావువర్మలను నియమించినట్లు తెలిపారు.

ఇదే విధంగా బ్లాక్‌స్థాయిలో, గ్రామ పంచాయితీస్థాయిల్లోకూడా ఏర్పాటుచేస్తున్నామని ఆయన చెప్పారు.

ఎ.ఐ.సి.సి. పిలుపుమేరకు అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా తమపార్టీకి చెందిన పలుఅనుబంధసంస్థల సమావేశాలు ఈ విధంగా జరగనున్నాయని ఆయన తెలిపారు.

వైజాగ్‌లో 22న మహిళాసదస్సు, కడపలో 25న యువజనకాంగ్రెస్ సదస్సు, నల్గొండలో 21న సేవాదళ్ సదస్సు, ఒంగోల్‌లో 27న కిసాన్ కాంగ్రెస్‌సదస్సు, రంగారెడ్డిజిల్లాలో 22న ఎక్స్‌సర్వీస్‌మెన్ సదస్సు, శ్రీకాకుళంలో 28న స్వాతంత్ర్యసమరయోధులసదస్సు, గుంటూరులో 26న చిన్నవ్యాపారులసదస్సు, విజయవాడలో 23న న్యాయవాదులసదస్సు, కర్నూల్‌లో 24న వైద్యులసదస్సు, ఖమ్మంలో 27న ఎస్.సి., ఎస్.టి.ల సదస్సు, గుంటూరులో 8న మైనారిటీలసదస్సు, కరీంనగర్‌లో 22న వెనుకబడినతరగతులవారి సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

అదేవిధంగా డి.సి.సి. సమావేశాలు 18న విజయనగరం, 19న విశాఖపట్నం, 20న కృష్ణా, 21న కర్నూలు, 29న రంగారెడ్డి, 29న సిద్దిపేట(మెదక్), 29న ఆదిలాబాద్, 28 న ఖమ్మం, 26న కరీంనగర్‌లలో జరుగుతాయని, 25న విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నం, 28న గుంటూరు పట్టణాల్లో సమావేశాలు జరుగుతాయని ఆయన అన్నారు.

గ్రామసీమలపట్ల రాజ్యాంగంచిన్నచూపు

విజయవాడ, అక్టోబరు 4: (నవవార్త): గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు. అటువంటి గ్రామాలపట్ల రాజ్యాంగం చిన్నచూపుచూడటం విచారించతగిన విషయం. గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యం 42 సంవత్సరాల పాటు మన నేతలు మరిచిపోయి ఇప్పుడే గుర్తుకు తెచ్చుకున్నారని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

గాంధీ ఎర్వత సంస్థ ఆధ్వర్యంలో గాంధీజి 121వ జయంతి సప్తాహం రెండవరోజు జరిగిన 'గ్రామ స్వరాజ్య సమ్మేళనం' కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం పంచాయితీ బిల్లు ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకురావడం ఎన్నికల ఎత్తుగడగా విమర్శకు గురవుతోందని ఆయన అన్నారు.మన రాజ్యాంగం బ్రిటిష్, అమెరికా రాజ్యాంగాల నమునరించి తయారు చేసిందేనని ఆయన అన్నారు.

గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యం సాధించడానికి భారతజాతి నడుం గట్టాల్సిన అవసరం వుందని శ్రీ వావిలాల ఉద్బోధించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ప్రభుత్వం హరిజన, గిరిజన తరగతుల కమిషనరు శ్రీ బ్రహ్మదేవరశర్మ ప్రసంగిస్తూ, గ్రామస్థాయి నుంచే పాలనా వ్యవస్థ వుండాలని, పరిపాలనా విధానంలో కేంద్రీకృత వ్యవస్థ ప్రజాస్వామ్యంలో పనికి రాదని అన్నారు. మండల స్థాయి నుంచి కిందస్థాయి వరకూ అధికారాలు కేంద్రీకృతమై వుండడం వల్ల గ్రామాలకు సరైన మేలు జరగడం లేదని అన్నారు.

గ్రామస్వరాజ్య మంటే గ్రామ ప్రజలు సమిష్టి నిర్ణయాలు తీసుకుని అమలు పరుచుకోవాలని, గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకూ ఇదే విధానం అమలులో వుండాలని అన్నారు.

గ్రాము సభకు సంపూర్ణ అధికారం వుండాలని, దేశ సాంప్రదాయాలను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకుపోవాల్సి వుంటుందని ఆయన ఉద్బోధించారు.

కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ సిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, పంచాయితీ వ్యవస్థ మండలాలు అమలులోకి వచ్చాక పూర్తిగా నిర్వీర్యమై పోయి, పంచాయితీరాజ్ వ్యవస్థ సమూలంగా తుడిచిపెట్టుకు పోతున్నదని అన్నారు. ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ రాజ్యాంగంలో తీవ్రమైన మార్పులు తెచ్చి గ్రామ పంచాయితీలు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తూ తీసుకున్న చర్య హర్షణీయమని అన్నారు.

గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్య విధానాన్ని శ్రీ రాజీవ్ గాంధీ పాయాంలో అమలులోకి రావడం ద్వారా గ్రామీణ వ్యవస్థలో పరికొత్త మార్పు వస్తున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన రేట్ ఆఫ్ ఎంక్వయిరీస్ విషయంలో నివేదికను అడగటం జరిగిందని, ఇకమీదట కమిషన రేటు ఆఫ్ ఎంక్వయిరీస్ ప్రభుత్వ పరంగా విచారణ జరుపుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో వరద నష్టాయిక చర్యలు చేపట్టడానికి వెంటనే మరో 44 కోట్ల రూపాయలను మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి మరో విజ్ఞప్తి పత్రం పంపామని ఆయన చెప్పారు.

నర్సరావుపేటలో స్టేడియం నిర్మాణానికి, శ్రీకాకుళంలో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ నిర్మాణానికి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు. గత నెల 25వ తేదీన ఢిల్లీలో సంఘర్షణ దినోత్సవ ర్యాలీలో తాను భాగస్వామిగా పాల్గొన్న అంశాలను తాను ఈ రోజు జరిగిన మంత్రి మండలి సమావేశానికి వివరించానన్నారు.

20వేలమంది జైల్ భరో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 4: పి.సి.సి. పిలుపుమేరకు "జైల్ భరో" కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లాలో 20వేల మంది అరెస్టయ్యారని డి.సి.సి. అధ్యక్షులు శ్రీమతి డమూవెంకటలక్ష్మారెడ్డి తెలిపారు.

మంగళవారం ఆమె ఇక్కడ ఒక పత్రికావిలేఖరులసమావేశంలో పైవిధంగా తెలిపారు.

మహేశ్వరం, మందుబూరు, షేద్బల్ మండలాల్లో రెండువేలమంది బొప్పన, కుత్బుల్లాపూర్ పేయి, షాబీర్‌పేట 400, కేసర 900, బికారాబాద్ 500, ధారూర్ 540, బాయత్‌నగర్ 700, మట్కీసర్ 500, చొప్పన ఒక్కోమండలంలో అరెస్టయ్యారని ఆమె తెలిపారు.

పుట్టపర్తివద్ద దారిదోపిడీ

అనంతపురం, అక్టోబరు 4: పుట్టపర్తికి 12 కి.మీ. దూరంలో గల పుట్టపర్తి-బెంగుళూరు రోడ్డుపై గతమంగళవారం రాత్రి గుర్తుతెలియని నలుగురువ్యక్తులు ఒక మెటడోర్ వ్యాన్‌ను అటకాయించి అందులో ప్రయాణిస్తున్న వ్యక్తుల వద్దనుండి నగదు, వస్తువులను దోచుకున్నట్టు ఇక్కడికి ఆలస్యంగా అందిన సమాచారం వల్ల తెలిసింది. వ్యాన్‌లో ఆరుగురు మగవారు, మహిళలు వున్నట్టుతెలిసినది. గుర్తుతెలియని వ్యక్తుల చేతులలోని కర్రలు, ఇనుపరాడ్‌లతో బెదరించి ఒక సూట్‌కేస్‌ను చేజిక్కించుకున్నట్లు తెలిసింది.

అదే సమయంలో అక్కడికి రెండు కార్లు రాగా దుండగులు కార్లపై రాళ్ళను విసిరి కార్లను ఆపినారని, కార్లవెనుకగా ఒక లారీ రావడంతో దుండగులు పారిపోయారని తెలిసింది. దుండగులందరూ ఆ పట్టుపక్కల వారేనని అందరు దాదాపు 25 సంవత్సరాల లోపువారేనని తెలియవచ్చింది.

ఈ సందర్భంగా పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. విజయదశమి సందర్భంగా శ్రీ సత్యసాయిబాబా భక్తులు పలుప్రాంతాలనుండి ఇక్కడికి రావటం అనవాయితి. కనుక ప్రస్తుత రద్దీకంటే ఈ పండుగల సందర్భంగా రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రాత్రివేళలలో గస్తీకి ఈ రహదారిపై గట్టిఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.(వి)

వంతెన కూల్చివేత

బారిపడ, అక్టోబరు 4: ఒరిస్సాలోని మయూర్‌భంజ్‌జిల్లాకి చెందిన పాసపాషిలో జార్ఖండ్ విద్యార్థి యూనియన్‌కి చెందిన కార్యకర్తలు ఒక వంతెనను ప్రేల్చివేసినట్లు అధికారవర్గాలు మంగళవారం తెలిపాయి.

గత రెండువారాలుగా జరుగుతున్న సంఘటనల్లో ఇది మూడవది. రాంపూర్ గ్రామంలో ఎ.జె.యస్.యు. కార్యకర్తలు హరానుల్ల ప్రాంతంపై ఉన్న వంతెనను డైనమైట్లతో ప్రేల్చివేశారు. ఆ తరువాత రీరు పాలుబేడ ప్రాంతంలో మరో వంతెనను ప్రేల్చివేయటానికి ప్రయత్నించారు.

మంగళవారం ద్విడ్డిప్రేలిపోతుండలన రాయురంగపూర్, గోరుముహిషి ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. చారుమ్‌గట్టి ప్రాంతంలోని అన్నివంతెన అవద్ద ప్రభుత్వం పోలీస్ పికెట్లను ఏర్పాటుచేసింది.

ఇదిలా ఉండగా సెప్టెంబర్ 23న అరెస్టయిన ఆరుగురు ఎ.జె.యస్.యు. నాయకులు తమని విడుదలచేయాలంటూ నిరాహారదీక్ష ప్రారంభించారు.

యూనికార్న్ బయోటెక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు : 1.10.44/1/1. చిక్కడపల్లి గార్డెన్స్, బేగంపేట్. హైదరాబాదు-500016

1989 సెప్టెంబరు 25 నాడు జరిగిన కంపెనీ సభ్యుల వార్షిక సార్వత్రిక సమావేశంలో సభ్యులచే ఆమోదింపబడివున్న నియమ నిబంధనల ప్రకారం శ్రీ అమల్ బి సంఘానీని 1989 సెప్టెంబరు 1 నుండి 5ఏండ్ల పాటు కంపెనీకు మేనేజింగ్ డైరెక్టరుగా నియమించు విషయమై 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 269మరియు ఇతర వర్తించు నిబంధనల క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి అంగీకారం పొందుటకై కంపెనీ దరఖాస్తు చేయదలచి వున్నదని 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 640 B ప్రకారం ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బోర్డు ఉత్తర్వులో
రాజేష్ బి సంఘాని
డైరెక్టర్
తేది: 1989 సెప్టెంబర్ 30

సి.పి.డబ్ల్యుడి. హైద్రాబాద్

హైదరాబాద్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వర్క్సగల నివాసేతర భవనంనకు 1989-90 సంలో వార్షిక మరామత్తులు మరియు నిర్వహణ కోసం ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన టెండర్లు ఆహ్వానించడ్డ రేట్ కాంట్రాక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. III, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ చే 13.10.89 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి, అదే రోజు మ. 3.30 గంటలకు తెరవబడును. అంచనా విలువ రూ. 1,76,133/- దరావత్తు సొమ్ము రూ. 4,403/-

నిబంధనలు మరియు టెండరుఫారములను రూ. 100/- + అమ్మకం పన్ను చెల్లించి (తిరిగి యివ్వబడదు) ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చి 11.10.89నాడు సా. 4 గంటల వరకు పొందవచ్చును.

గత 5 యేండ్ల కాలంలో ఒక్కొక్కటి రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయిలు మాత్రం) విలువకు తక్కువగాని యిటువంటి స్థాయి మరియు స్వభావంగల కనీసం రెండు(2) పనులను పూర్తి చేసినట్లు తగిన అధికారుల నుండి ధృవీకరణపత్రాలు సమర్పించిన పక్షంలో మాత్రమే టెండర్లు అంగీకరించబడును.

ఈ టెండర్లు అన్ని అర్హత గల కాంట్రాక్టర్లకు టెండరు ఫారములు జారీ చేయబడును.

davp 635 (1095) 89

దక్షిణమధ్యరైల్వే

టెండరు నోటీసు

No. 17/89-90/Const

సికింద్రాబాద్ ప్రాంతంలోని మౌలాలీ, కాచిగూడ, S/LGD మరియు IRISET కంప్లెక్స్ సబ్-స్టేషన్‌వద్ద హెచ్చు కెపాసిటీగల ట్రాన్స్‌ఫార్మర్లను మార్చుట ద్వారా హెచ్.టి. మరియు ఎల్.టి. పవర్‌సరఫరా ఏర్పాట్లుచేయుట. ఓవర్‌హెడ్ మెయిన్‌లను దృఢపర్చు పనికి అనుభవంగల కాంట్రాక్టర్లను నుండి సీలువేసిన టెండర్లు క్రింది సంతకందారునుండి కోరబడుచున్నవి.

(1) అంచనాఖరీదు: రూ. 12,80,000/-.
(2) డిపాజిట్లు చేయవలసిన దరావత్తుసొమ్ము: రూ. 20000/-.
(3) టెండరు డాక్యుమెంటు ఖరీదు: 130 (టెండర్లు డాక్యుమెంట్ల ఖరీదు రూ. 122+5 1/2 % వంతున ఎస్.టి. రూ. 6.71+ ఎస్.టి.పై 10 % వంతున సర్‌చార్జి రూ. 0.67పై + డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిన పక్షంలో రూ. 50/-.)
(4) టెండరు అందుకొను ఆఖరితేది మరియు సమయం: 8-11-89 మ. 3-00గం.
(5) టెండరు తెరుచుతేది: 8-11-89 మ. 3-15 గం.
(6) పనిపూర్తికాలం: అంగీకారం వుత్తర్వు అందుకొన్న తేదినుండి ఆరునెలలు.

1) టెండరు డాక్యుమెంట్లను నిర్ణయించిన ఖరీదును డివిజనల్ క్యాషియర్(పే) దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికి లేదా సంబంధిత స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి ఆ మీదట పొందిన నగదు రసీదును దాఖలుపర్చి డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)/సికింద్రాబాద్, డివిజనల్ రైల్వే మేనేజర్ వారి కాంపౌండు, దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాదు-500371 కార్యాలయంనుండి 20-10-89 నుండి 7-11-89 వరకు ఏ పనిరోజునైనా ఉ. 10 గం. మరియు మ. 1 గం.ల మధ్య టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

2) నిర్ణీత ధరావత్తు సొమ్ము సీనియర్ డివిజనల్ అకౌంట్సు ఆఫీసర్/ఎం.జి./ హైద్రాబాద్ వారిపేర్న ఒక షెడ్యూల్డు బ్యాంకు నుండి పొందిన డి.డి. రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా డివిజనల్/ క్యాషియర్(ద.మ. రైల్వే, సికింద్రాబాదు) వారికి చెల్లించి ఆ మీదట పొందిన నగదు రసీదును కొటేషన్లతో పాటు పంపవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)

PUB 402/89-90. సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

చీఫ్ సివిల్ ఇంజనీరు కార్యాలయం, ముషీరాబాద్, హైదరాబాదు-500020.

టెండరు నోటీసు నం. 6/CCE

తేది: 19-9-89

ఈ క్రిందిగల పనులకు లంప్‌సం కాంట్రాక్టు పద్ధతిమీద చేయుటకై ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి చెందిన కాంట్రాక్టర్లనుండి విడివిడిగా సీలుచేసిన టెండర్లు చీఫ్ సివిల్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్‌వారిచే 16-11-89 నాడు మ. 2 గం.లవరకు అందుకోబడును. ఆర్. అండ్ బి. రైల్వేలు, మునిసిపాలిటీలు మరియు ప్రభుత్వ శాఖలకు చెందిన రిజిస్టర్ కాంట్రాక్టర్లుకూడా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. నందు నమోదు కాబడుదురునే షరతులోబడి టెండర్లు పెట్టవచ్చును. టెండర్లు ఆదేరోజు మ. 2-30 గంటలకు తెరువబడును. టెండర్లు తెరిచే సమయంలో టెండరుదార్లు లేదా వారి ప్రతినిధులు హాజరుకావచ్చును.

క్రమ సంఖ్య	పనిపేరు	పనిసుమారు విలువ (లక్షలలో) రూ.	ధరావత్తు సొమ్ము టెండరుతో హెచ్చు 2 1/2% వంతున డి.డి.	పనిపూర్తికి గడువు	అమ్మకపు పన్నుతోసహా డాక్యుమెంట్ల ఖరీదు	డిమాండుడ్రాఫ్టు ఈక్రిందివారిపేర పొందాలి	ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. రిజిస్ట్రేషన్‌తరగతి ప్రకారం టెండరు పెట్టుటకుఅర్హులైన కాంట్రాక్టరుతరగతి
1	2	3	4	5	6	7	8
1)	ముషీరాబాద్‌వద్ద కొత్తబస్సుడిపో నిర్మాణం (సివిల్ పనులు)	20-90 లక్షలు	50,000/-	12 నెలలు	500.00 +44.00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (మెయింటెనెన్స్) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, హైదరాబాదు -డిటో-	Iమరియు అపై తరగతి సివిల్ కాంట్రాక్టర్లు
2)	పికెట్‌వద్ద బస్‌డిపోకోసం 105' x 75' సైజు షెడ్డుకు ఆర్ ఎస్‌టి స్ట్రాంచియన్ వర్కైస్, రాష్ట్రంలో సుపా ఎం.ఎస్. ట్యూబులర్ ట్రస్సులకు సవ్వయిచేసి, నిర్మించి, బిగించుట.	2.20 లక్షలు	5,500/-	2 నెలలు	250.00 + 22.00	-డిటో-	స్ట్రక్చరల్ కాంట్రాక్టర్లు
3)	కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల బస్ డిపో వద్దనున్న అనుబంధ భవనాలపై మొదటి అంతస్తులో డిపో మానేజర్ల ఆఫీసు మరియు ట్రాఫిక్ సెక్షన్ నిర్మాణం.	3.00 లక్షలు	7,500/-	6 నెలలు	300.00 +26.40	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కరీంనగర్	IIIమరియు అపై సివిల్ కాంట్రాక్టర్లు.
4)	కర్నూలుజిల్లా చేతంపల్లివద్ద బస్‌స్టేషన్ భవనం మరియు అనుబంధ లంకాల నిర్మాణం	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.,కడప	-డిటో-
5)	మెదక్‌జిల్లా నారాయణఖేడ్‌వద్ద ప్రస్తుతం గల బస్‌స్టేషన్ భవనంపై మొదటి అంతస్తులో డిపో మానేజర్ కార్యాలయం మరియు ట్రాఫిక్ సెక్షన్ నిర్మాణం.	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(జి.ఆర్) ఏపిఎస్ఆర్‌టిసి, హైదరాబాదు	-డిటో-

గమనిక:

(1) టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకంపన్నుతోసహా 7వ కాలంలో చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వారిపేరున ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకునుండి తీసుకున్న బ్యాంకు డ్రాఫ్టును టెండరు డాక్యుమెంట్ల నిమిత్తం పంపుకొను దరఖాస్తును జతపరిచి 31-10-89 తేదికి మించకుండా ఈక్రింది సంతకందారునకు చేరునట్లు పంపవలెను.

(2) టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకంపన్నుతోసహా ఎట్టి పరిస్థితులయందు తిరిగి ఇవ్వబడదు.

(3) ఏ కారణం తెలియజేయకనే ఏదైనా లేదా అన్ని టెండర్లు తిరస్కరించుటకు/వాయిదావేయుటకు/విభాగించుటకు మరియు పూర్తిగా లేదా పాక్షికంగా పనిని అప్పగించుటకు చీఫ్ సివిల్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., హైద్రాబాద్‌వారు అధికారం కలిగివున్నారు.

(4) ఏ కారణం తెలుపకుండానే టెండరు షెడ్యూళ్ళు జారీచేయకుండా తిరస్కరించుటకునూ మరియు టెండరు షెడ్యూళ్ళను దరఖాస్తులు తిరస్కరించుటకు కూడా చీఫ్ సివిల్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., హైద్రాబాద్‌వారు అధికారం కలిగివున్నారు.

(5) పనులకు సంబంధించిన ప్లానులు చీఫ్ సివిల్ ఇంజనీర్ వారి కార్యాలయంనందు 6-11-89నుండి తనిఖీనకు లభించును.

(6) టెండరు షెడ్యూళ్ళు 6-11-89నుండి మ.12గంటలవరకు జారీచేయబడును.

(7) నిరుద్యోగ మరియు తొలగింపబడిన ఇంజనీర్లు, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్‌వారిచే చిన్నతరహా పరిశ్రమలుగా నమోదు అయిన సంస్థలు, వడ్డెర లేబర్ కాంట్రాక్టు సహకార సంఘాలు దరావత్తు సొమ్ము చెల్లింపునుండి మినహాయింపబడును.

(8) దరావత్తు సొమ్ము క్రింద మనియార్డర్లు, చెక్కులు, బ్యాంకులు లేదా ఇతర స్యూరంటీలు అంగీకరించబడవు. దరావత్తు సొమ్మును 7వ కాలమ్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి పేరున ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకునుండి తీసుకొన్న క్రాస్‌డ్‌చెక్ బ్యాంకు డ్రాఫ్టురూపంలో డిపాజిట్ చేయవలెను. దీనిని టెండరుకు జతపరుచవలెను.

(9) దరావత్తు సొమ్ములేని టెండర్లు లేదా తక్కువ దరావత్తుసొమ్ముతోగల టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

(10) టెండరుదారులు వేర్వేరు ఐటంవారీగా లక్షరూపాలలోనూ, అంకెలలోనూ కోట్ చేయవలెను. లేదంటే టెండర్లు తిరస్కరించబడును.

(11) ఎ.పి.డి.ఎస్.ఎస్.నకు చెందిన "టెండరుచేసిన వ్యక్తులకు సూచన" ప్రకారం ప్రతివానికి పంపు దరఖాస్తునకు అనుభవం నిదర్శనం. రిజిస్ట్రేషన్ వివరాలు, ఇన్‌కంటాక్స్ క్లియరెన్సుల సర్టిఫికేట్ వగైరా విడివిడిగా జతపరచవలెను.

(12) ఎవరి టెండరైతే పరిశీలనలో వుందో వారు టెండరు దారులు సంప్రదింపులకు రావలసిందిగా ప్రాతమూలకంగా తెలియజేసిన తేదినాడు సి.సి.ఇ కార్యాలయానికి హాజరుకావలెనని అతని టెండరు ఆమోదించబడినట్లు సమాచారం అందిన మీదటనూడా అతడు సి.సి.ఇ కార్యాలయానికి వచ్చునప్పుడు దరావత్తు సొమ్ముతో పాజరై ఒప్పందంమీద సంతకం చేయవలయును. ప్రాతమూలకంగా తెలియజేసిన తేదినాడు టెండరుదారుడు సి.సి.ఇ కార్యాలయానికి హాజరుకాని పక్షంలో దరావత్తు సొమ్ము స్వాధీనపరుచుకోబడును.

గమనిక:

పైన 11వ కాలంలో చూపించినప్రకారం సమాచారంలేకుండా అందుకొన్న దరఖాస్తులు తిరస్కరించబడును.

(సం) కె. నరసింహం,
చీఫ్ సివిల్ ఇంజనీర్

PR1/10 (288)/89PRD

చిక్కుల్లో దళ్, బి.జె.పి. సీట్ల సర్దుబాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 4: జనతాదళ్, భారతీయ జనతాపార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లు రామజన్మభూమి, ఉర్దూ సమస్యలపై చిక్కుల్లో పడినట్లు కనిపిస్తున్నదని దళ్ సీనియర్ నాయకుడు శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ నేడిక్కడ అన్నారు.

"ఈ సమస్యలపై వారు (బి.జె.పి.) ప్రస్తుత విధానాన్ని కొనసాగించే పక్షంలో వారితో మాకు సీట్ల సర్దుబాటు సాధ్యమవుతుందని నేను భావించటం లేదు" అని పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ ముఫ్తీ మహమ్మద్ అన్నారు.

అంతకు ముందు దళ్ నాయకులు శ్రీయుతులు వి.పి. సింగ్, రామకృష్ణ హెగ్డే, అజిత్‌సింగ్, అరుణ్ నెహ్రూ, ఐ.జె. గుజ్రాల్ తదితరులు ఇష్టాగోష్ఠి చర్చలు జరిపి కాంగ్రెస్ (ఐ) పాలిత రాష్ట్రాలలో మత అల్లర్లు, హింసాకాండ పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారని, ఈ చర్చలలో తాను కూడా పాల్గొన్నానని శ్రీ సయీద్ వివరించారు.

రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ప్రజలను మత ప్రాతిపదికపై విభజించాలని కాంగ్రెస్ (ఐ) చూస్తున్నదని, బి.జె.పి. తన చర్యల ద్వారా కాంగ్రెస్ (ఐ)కి తోడ్పడుతున్నదని శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ ఆరోపించారు.

బి.జె.పి. నాయకుల దృష్టికి ఈ వ్యవహారాన్ని దళ్ నాయకత్వం తీసుకెళుతుందని చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో ఉర్దూకు రెండవ అధికార భాషా స్థాయి కల్పించటాన్ని బి.జె.పి. వ్యతిరేకించటంలో అర్థం లేదని అన్నారు. పొరుగున వున్న బీహార్‌లో కూడ ఉర్దూకు అదే స్థానం కల్పించారని ఆయన అన్నారు. "ఉర్దూకు ఉత్తరప్రదేశ్ జన్మస్థానం వంటిది. అటువంటప్పుడు దానిని వ్యతిరేకించటం ఎంతవరకు సబబు" అని ప్రశ్నించారు.

ఉర్దూపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తాము పార్లమెంటులో సమర్థిస్తామన్నారు. అయితే రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల స్టంట్‌గా మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికి పార్టీ వంక తప్పదన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని బదాన్ పట్టణంలో అల్లర్ల గురించి తన అభిప్రాయాన్ని తెలియ జేసేందుకే ఈ పత్రికాగోష్ఠిని ఏర్పాటు చేశానని ఆయన అన్నారు. సకాలంలో ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే ప్రమాదకర పరిస్థితి నివారించబడి ఉండేదని పేర్కొన్నారు.

ఈ అల్లర్లలో 24మంది పనిపోగా వారిలో 22మంది మైనారిటీలకు చెందిన వారని అయన అన్నారు.

రాజ్యసభ సీటు వద్దు: త్రిపాఠి

వారణాసి, అక్టోబర్ 3: ఉత్తరప్రదేశ్ శాసనసభ నియోజక వర్గం నుండి రాజ్యసభ స్థానానికి పోటీ చేసేందుకు తాను సుముఖంగా లేనని వృద్ధ కాంగ్రెస్(ఐ) నాయకులు శ్రీ కమలాపతి త్రిపాఠి అన్నారు.

అయితే ఈ విషయమై అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన రాలేదని ఆయన అన్నారు.

'అటువంటి ప్రతిపాదనను అమోదించరాదని నా ఆత్మగౌరవం నన్ను శాసిస్తున్నది. అటువంటి ప్రతిపాదన వస్తే తన్నినిరిగా' తిరస్కరిస్తాను' అని యు.ఎన్.ఐ. ప్రతినిధితో శ్రీ త్రిపాఠి చెప్పారు.

వింతవ్యాధికివెలుగుచూపిన ఆత్మహత్యాయత్నం

న్యూఢిల్లీ, అక్టోబరు 4: ఇటీవల ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరికి చెందిన ఒకకుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ఒక వింతవ్యాధి గురించి తెలియవచ్చింది. ఈ వ్యాధి క్రొత్తదికానప్పటికీ తిరిగి వెలుగుచూడడం బహుశా ఇదే ప్రథమం. ప్రోగ్రెస్‌వ్ మస్క్యులర్ డిస్ట్రాఫీ (కండరాలు క్షీణించి మనిషి క్రమేణా కృశించే వ్యాధి-కండరాలవ్యాధి) అనే ఈ వ్యాధికి సాధారణంగా 5నుండి10 సంవత్సరాల వయస్సుకల పిల్లలు బలవుతూ ఉంటారు.

ప్రస్తుతం ఇంతవరకు ఎవరూ వ్యాధి నిరోధానికి ఔషధం కనిపెట్టలేదు. తమ ఇద్దరి పిల్లలకు ప్రబలిన కండరాలవ్యాధిని బాగుచేయించడానికి ఈ కుటుంబం చివరి రూపాయవరకు ఖర్చుపెట్టి ఆస్తులు తాకట్టుపెట్టుకొని, ఇక గత్యంతరంలేని పరిస్థితిలో ఆత్మహత్యాయత్నానికి తలపడింది.

'సూడో మస్క్యులర్ హైపెర్‌ట్రఫీ' అనికూడా పిలిచే ఈ వ్యాధిని 1861లో ఫ్రాన్స్‌కు చెందిన డాక్టర్ డుకాన్ గుర్తించారు. పిక్క కండరాలు వాయడం, పెన్నెముక పటుత్వంతప్పి ఒంగడం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు. ఈ వ్యాధిగ్రస్తులు విపరీతంగా 'లావై ఇతరుల దయాదాక్షిణ్యాలమీద కదలవలసివస్తుంది.

మేనరికవివ

నిర్మాత వట్టికూటి శ్రీనివాస్, దర్శకుడు సాంబశివరావు

భానుచందర్ హీరోగా "బడి" సాంబశివరావు చిత్రం

"బడి" చిత్రంతో అభిరుచిగల దర్శకుడుగా గుర్తింపుపొందిన కావూరి సాంబశివరావు దర్శకత్వంలో నిర్మాత చిత్రం రాబోతోంది.

ఇంతవరకు నటించని వెరైటీ హీరో పాత్రమ ప్రసిద్ధ హీరో భాను చందర్ పోషిస్తారు. నాయిక పాత్రకు కొత్త అమ్మాయిని ఎంపిక చేస్తారు. బడి తాలాజీ ప్రాముఖ్యతగల పాత్రలో కన్పిస్తారు. ప్రసాదమూర్తి, చాపా రామకోటేశ్వరరావు, చంద్రమౌళి, చిరంజీవి రాజు, తాతా అప్పారావు, పి.ఆర్.కె. ప్రసాద్, అంకం భాస్కరరావు మొదలైన ప్రసిద్ధ రంగస్థల నటులు తక్కిన పాత్రలు ధరిస్తారు. యువ నిర్మాత వట్టికూటి శ్రీనివాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

డిశంబర్‌లో పాటల రికార్డింగ్ చేసి, జనవరిలో షూటింగ్ ప్రారంభిస్తారు. రాజమండ్రి ఆ పరిసర ప్రాంతాలలో జరిగే సింగిల్ షెడ్యూల్‌లో ఈ

సినిమా...

చిత్రం పూర్తవుతుంది.

"బడి చిత్రం చూసి కావూరి సాంబశివరావును దర్శకుడిగా ఎన్నుకొన్నాను. సమకాలీన జీవితాలకు అద్దం పట్టే ఈ చిత్రం కమర్షియల్ బాణీలో ఉంటుంది. ఈ కథను దర్శకుడే రూపొందించారు." అని నిర్మాత వట్టికూటి శ్రీనివాస్ తెలిపారు.

రాజీవ్ క్రియేషన్స్ 'తొలకరి వయసు'

రాజీవ్ క్రియేషన్స్ అనే నూతన చలనచిత్ర నిర్మాణ సంస్థ తమ తొలి ప్రయత్నంగా తమిళంలో విజయం పొందిన ఓ చిత్రాన్ని తెలుగులోకి "తొలకరి వయసు" పేరిట అనువదించారు.

రెండు యువ జంటల మధ్య జరిగిన చిత్ర విచిత్రమైన సంఘటనలు ఈ చిత్ర ఇతివృత్తం. ఇందులో మొదటి కథా నాయకుడికి తమ మాసే ప్రతి స్త్రీని తాను స్వంతం చేసుకున్నట్లు స్వప్నం కంటుంటారు. వివరికి ఇతని కళ్లు తెరిపించడమే ఏకాక దృశ్యం అని నిర్మాత ధనంజయ చెప్పారు.

డబ్బింగ్ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని అక్టోబరు మొదటివారంలో విడుదల కావించేందుకై సన్నాహాల్ని జరుపుతున్నారు.

'తొలకరి వయసు'లో దోష - రజనీశర్మ

దోష - రజనీశర్మ, శరత్‌బాబు రూపా జంటలుగా నటించిన ఈ చిత్రంలో సోమన్, జయమాలిని, జలజ తదితరులు ఇతర పాత్రల్ని పోషించారు.

మూగాపు అమ్మిరాజు మాటలు, పాటలు సమకూర్చిన ఈ చిత్రానికి సంగీతం ; జాయ్, ఎడిటింగ్ : మదు, దర్శకత్వం : ప్రేమ్‌కుమార్, నిర్మాత ధనంజయ్.

-కె. ఉమామహేశ్వరరావు

చిత్రసమీక్ష

బలిపీఠంపై భారతనారి

ఉన్యాసాలు, నినాదాలు, పిడికిలి బిగింపులతో విప్లవాలురావు. సమాజపరిస్థితులు జనం మనోభావాలను మార్చుతూ సామాజిక మార్పుదిశగా నడిపిస్తాయి. నేటిదేశకాలపరిస్థితులలో సాయుధసామూహికవిప్లవాలురాగల అవకాశాలు దాదాపుమృగ్యం. అయినా మనసినిమాలలో యీ సత్యంగుర్తించకుండా ప్రచారమేప్రధానంగా పాత్రలు, సన్నివేశాలు, డైలాగులు గుప్పిస్తున్నారు.

శ్రీ వేణుగోపాల్ ఆర్ట్‌మూవీస్ నిర్మించిన 'బలిపీఠంపై భారతనారి' రొటీన్ గావచ్చే చిత్రాలకోవలోనే వుంది. రాజకీయనాయకుల అక్రమాలు, వారుచేసే అత్యాచారాలు చూపించి ప్రతీకారం వ్యక్తిగతంగాగాక సామూహిక స్థాయిలో వుండాలని నిర్దేశించారు. పరాత్పరరావు, అతని కుమారుడు ప్రజాపతి దుష్టులు. ఎన్నో అక్రమాలు చేస్తారు. అమాయకులను బలిగొంటారు.

ఎర్రన్న అనే ధీరుడు వారిని ఎదుర్కొంటాడు. మరో ప్రపంచంచూపిస్తానంటూ బాధితులకు తన ఆశ్రమంవద్ద ఆశ్రయమిస్తాడు. అక్కడబాలలు విప్లవవీరులుగా తీర్చిదిద్దబడుతూ వుంటారు. భారతమ్మ తన కొడుకు రాజేష్ త్రాగుబోతు, పాంతకుడు వ్యభిచారిగా మారడంతో ముగింపులో ఆగ్రహంతో అతన్ని నరికి చంపుతుంది. అలాగే రాజకీయనాయకుని భార్యస్వహస్తాలతో భర్తను సజీవంగా దహనంచేస్తుంది అందరిఎదుట.

మాదాలరంగారావు విప్లవవీరుడుగా నటించాడు. అతనినటనలో ఏమీమార్పులేదు. వల్లంనరసింహారావు దమ్మోగిస్తూ అతనికి సహాయంగా వుండేపాత్ర పోషించాడు.

చిత్రానికి మార్గనిర్దేశకత్వం మాదాల రంగారావు, సంపాదకత్వం జనార్దన్, సంగీతం ఫిలిప్, కథ, దర్శకత్వం టి. కృష్ణ, సంధ్య70, గోకుల్, సురేష్ థియేటర్లలో విడుదలయినది. (డి.కె.ఎం.)

మసీదులో రామనామం! ఎమ్మెల్యేఖండనం

వనపర్తి, అక్టోబరు 4: మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణం బండారునగర్‌లోని మసీదులో శ్రీరాముని నినాదాలు వ్రాయడాన్ని స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ ఎ.బాలకృష్ణయ్య ఖండించారు.

ఇలాంటి నినాదాలు వ్రాయడం మత సామరస్యానికి విరుద్ధమని శాసనసభ్యుడు డాక్టర్ బాలకృష్ణయ్య అన్నారు. వనపర్తి యం.పి.పి. శ్రీ ఎ.కృష్ణారెడ్డి, రాష్ట్రయువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ జి.చిన్నారెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ గులాం ఖాదర్‌ఖాన్, కె.జి.మూర్తి తదితరులు మసీదుకు వెళ్ళారు. స్థానిక ఎస్.ఐ. శ్రీ పండరీనాథ్‌ను ఎమ్మెల్యే మసీదుకు పరిపించారు. పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేయాలని ముస్లీంలు ఎస్.ఐ.కి విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణ బి.జె.పి. అధ్యక్షులు శ్రీ ఎం.రవిందర్, జిల్లా ఆర్.ఎస్.ఎస్. సంఘచాలక్ శ్రీ ఎం.చల్మారెడ్డి మసీదును సందర్శించారు.

కాగా మసీదు గోడలపై వ్రాసిన రాముడి నినాదాలపై ఎ.బి.వి.పికి సంబంధంలేదని రంగారెడ్డి జిల్లా ఎ.బి.వి.పి ప్రముఖ్ శ్రీ బండార్ జగన్‌మోహన్, విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. (కం)

కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం

ఆదోని, అక్టోబరు 4: తిరుమల సేవాసంస్థ ఆధ్వర్యాన కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించడం జరిగిందని, ఆదోని తిరుమలనగర్ ప్రాంతవాసులకు అస్పత్రిగాకూడ ఉంటుందని సంస్థ అధ్యక్షులు శ్రీ జి.ఎన్. మూర్తి అన్నారు. వెలుగోడు గ్రామీణ అభివృద్ధి సొసైటీ దీనిని నిర్వహిస్తుందని, ఈ కేంద్రాన్ని భారతదేశంలో న్యూజిలాండు రాయలారి కుమారి ప్రిస్లా విలియమ్స్ ప్రారంభం అక్టోబర్ 2న చేస్తారని, కర్నూలు ఎస్.పి. శ్రీ దినేష్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ టి.జి. వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీ మూర్తి తెలిపారు. (కం)

నిధులుమింగినసర్పంచ్;పార్టీమార్చినసభ్యులు

నిజామాబాద్, అక్టోబరు 4: కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామసర్పంచ్ శ్రీ మోతిరాం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆ గ్రామ ఉపసర్పంచ్ డాక్టర్ నర్సయ్య, ఏడుగురు వార్డు మెంబర్లు ఇచ్చిన ఫిర్యాదుమేరకు జిల్లా పంచాయతీ అధికారి విచారణ జరపారని కమ్మర్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి.వి. భాస్కరరావు తెలిపారు.

ఆ విచారణలో సర్పంచ్ అనేక అవకతవకలకు పాల్పడినట్లు వెల్లడయిందని ఆయన తెలిపారు. గ్రామ మురికికాల్వల నిర్మాణంలో రెండువేల రెండువందలు, పేడవేలంలో ఆరువేల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు వెల్లడైందని ఆయన పేర్కొన్నారు.

కాగా, సర్పంచ్ ప్రవర్తనకు నిరసనగా తాము ముగ్గురం తమ వెయ్యిమంది అనుచరులతోకలిసి కమ్మర్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి.వి. భాస్కరరావు సమక్షంలో తెలుగుదేశంపార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఉపసర్పంచ్ డాక్టర్ నర్సయ్య, సభ్యులు శ్రీ ఎం. సత్యారెడ్డి, డాక్టర్ మురళి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

పత్రికలపై కాంగ్రెస్ కౌన్సిలర్ కన్నెర్ర

పత్రికలు ఇష్టంవచ్చినట్టువ్రాస్తూ కౌన్సిలర్లను అపఖ్యాతిపాలు చేస్తున్నాయని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ ఎస్.ఎం. ఎక్బాల్ పత్రికలపై విరుచుకుపడ్డారు.

ఈ నెల 25న జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎలేఖరులు "ప్రెస్‌క్లబ్"కోసం స్థలం కేటాయింపు అభ్యర్థనపై కౌన్సిలర్ శ్రీ ఇక్బాల్ పైవిధంగా పత్రికలపై మండిపడ్డారు.

కౌన్సిలర్లతో సహకరించని పత్రికల వారికి ప్రెస్‌క్లబ్‌కోసం స్థలం కేటాయించడం సమంజసంగాలేదని, అందుకు తాను వ్యతిరేకిస్తానని పదే పదే కౌన్సిలర్ శ్రీ ఎక్బాల్ మిగతా కౌన్సిలర్లతో వాదోపవాదాలకు దిగారు.

ఈ విషయమై కౌన్సిల్‌లోని అన్ని పార్టీలవారు అభిప్రాయాన్ని తెలియజేయాల్సిందిగా సమావేశానికి అధ్యక్షత వహించిన వైస్‌చైర్మన్ శ్రీ సతీష్‌పవార్ కోరారు.

ప్రపంచంలో పత్రికలకు ఎంతో ప్రాధాన్యతవుందని, పత్రికాస్వేచ్ఛను అరికట్టాలనుకోవడం సమంజసంగాలేదని, పత్రికలరాతలు అర్థంచేసుకోవాలేతప్ప అపార్థంచేసుకుని పత్రికలను నిందించడం సరైందికాదని సి.పి.ఐ.(ఎం.ఎల్) కౌన్సిలర్ శ్రీ వి. కృష్ణ అన్నారు. ప్రెస్‌క్లబ్‌కోసం స్థలం కేటాయించాల్సిందేనని శ్రీ కృష్ణ తన అభిప్రాయం తెలిపారు.

పత్రికలకు స్వాతంత్ర్యంవుందని, పత్రికలకు ఏమైనా వ్రాసేహక్కువుందని, పత్రికావార్తలు ఇబ్బందికరంగా వుంటే ఖండనవంపితే పత్రికలు తప్పకుండా ప్రచురిస్తాయని కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ బి.ఎల్. గంగారం, శ్రీ ముక్తార్‌సింగ్, టి.డి.పి. కౌన్సిలర్ శ్రీ పి. అక్కంరెడ్డి, మజ్లిస్ కౌన్సిలర్ శ్రీ ఖాదర్, ఇండిపెండెంట్ కౌన్సిలర్ శ్రీ సాయికుమార్‌లు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాల్సిందేనని తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

మునిసిపాలిటీగురించి పత్రికలువ్రాసిన వాస్తవాలు చాలాతక్కువేనని, ఇంకా ఎన్నోవాస్తవాలు, ప్రజల సాధక బాధకాలువున్నాయని, సభ్యుల్ని అప్రదిష్టపాలు చేస్తున్నాయని సమావేశంలో పత్రికలను విమర్శించడం సరైందికాదని కౌన్సిలర్ శ్రీ సాయికుమార్ కౌన్సిలర్ శ్రీ ఎక్బాల్ వాదనను ఖండించారు.

అందరి అభిప్రాయాలువిన్న వైస్‌చైర్మన్ కౌన్సిల్‌లోని అన్నిపార్టీలవారు ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయింపును సమర్థించడంతో తానుకూడా ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నట్లు ప్రకటించి, ప్రెస్‌క్లబ్‌కోసం తప్పకుండా స్థలం కేటాయించడం జరుగుతుందని హామీయిచ్చారు.

ఇటీవల గణేష్ నిమజ్జనం సందర్భంగా చెలరేగిన అల్లర్ల అణచివేతకు పత్రికలు ఎంతో సహకరించాయని, వారి సహకారంతోనే ఆనాటి సమస్యకు పరిష్కారం దొరికిందని వైస్‌చైర్మన్ శ్రీ సతీష్‌పవార్ పత్రికలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సహకారంయిలాగే కొనసాగాలని, పత్రికల బాధ్యతను గుర్తుచేశారు. వాస్తవాలు వ్రాసి పట్టణాభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రత్యేకంగా కోరారు.

స్వార్థపరులకుట్ర ఫలితమే గంజ్‌బంద్

నిజామాబాద్‌లోని గంజ్‌లో రైతులను రెచ్చగొట్టి వ్యాపారులను, హమాలీలను ఆర్థికంగా దెబ్బతీయడానికి కొన్ని శక్తులు పూనుకున్నాయని జిల్లా రైస్‌మిల్లర్స్, నిజామాబాద్ మర్చంట్స్ అసోసియేషన్‌లు సంయుక్తంగా ఏర్పాటుచేసిన పత్రికావిలేఖరుల సమావేశంలో ఆరోపించారు.

రైతులను రెచ్చగొట్టి, గతవారం రోజులుగా గంజ్‌లో వ్యాపార లావాదేవీలు మూతపడడానికి కారణం మార్కెట్ కమిటీ కార్యదర్శితోపాటు శ్రీ ఆలూరు గంగారెడ్డి, శ్రీ మామిడి విక్రంరెడ్డి ప్రయత్నించారని రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు శ్రీ బెజుగం వీరయ్యగుప్త, మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మంజుబాయి, కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావు ఆరోపించారు.

ఈ సంవత్సరం విదేశాలనుండి ప్రభుత్వం దాదాపు లక్షన్నర క్వింటాళ్ళ మొక్కజొన్నను క్వింటాలుకు కేవలం నూట తొంభై రెండు రూపాయలకే దిగుమతి చేసుకోవడమేగాక, దేశంలోని పలుప్రాంతాల్లో మొక్కజొన్న ఎక్కువస్థాయిలో పండడమేగాక, మొక్కజొన్న సీజన్‌కుముందే మార్కెట్‌లోకిరావడం మూలాన ధర పడిపోయిందని వారు వివరించారు.

ఇదిలావుండగా, ఈ నెల 11న పదిహేను శాతం కమీషన్‌పోను నూట ఎనభై రూపాయలకు క్వింటాలుచొప్పున స్థానిక మార్కెట్ యార్డులో ధరనిర్ణయించారని వారు చెప్పారు. ఇతరప్రాంతాల్లో ధర ఎక్కువగావుందని, ఇక్కడి రైతులను, వ్యాపారస్తులు దోపిడీ చేస్తున్నారని కొందరు స్వార్థపరులు రైతులను రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించారని, ఈ విషయమై మార్కెట్ కమిటీ కార్యదర్శివద్దకు వెళ్ళిన రైతులకు ఇతరప్రాంతాల్లో ధర ఎక్కువగానేవుందని కార్యదర్శి తప్పుడు సమాచారం అందజేయడంతో రైతులు మరింత రెచ్చిపోయారని వైఅసోసియేషన్స్ ఆరోపించాయి.

ఆ రోజు గంజ్‌లో 60శాతానికి పైగా రైతులు సరుకును అమ్మడానికి ముందుకువస్తే శ్రీ ఆలూరు గంగారెడ్డి, శ్రీ మామిడి విక్రంరెడ్డిలు రైతులను అడ్డుకుని, వారిని రెచ్చగొట్టి వ్యాపారులపై దౌర్జన్యానికి పాల్పడ్డారనీ, ఇప్పటికీ రైతులు గంజ్‌కు సరుకుతేకుండా రోడ్లపై సరుకు లారీలను ఆపి టైర్లను కోసివేస్తున్నారని, గంజ్‌లో పనిచేస్తున్న దాదాపు వదివేల కార్మికుల పొట్టనుగొట్టిన వారేగాక, వ్యాపారులకు, రైతులకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టారని పేర్కొన్నారు.

ప్రభుత్వంవెంటనే కలుగజేసుకుని పరిస్థితిని అర్థంచేసుకుని సమస్యను పరిష్కరించాల్సిందిగా వైఅసోసియేషన్స్ కోరాయి.

మందలించినందుకు ఆత్మహత్య!

బాల్కొండ మండలంలోని నాగాపూర్ గ్రామస్తుడైన గూండ్ల కులానికిచెందిన మగ్గిడి నర్సింహులు (15) అనే బాలుడిని తండ్రి పెద్ద హన్మాండ్లు చెడు తిరుగుళ్ళు తిరగవద్దని మందలించినందులకే ఈ నెల 23న రాత్రి నర్సింహులు దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు.

శవపంచనామాచేసి బాలుని శవాన్ని పోస్టుమార్టంకుపంపారు. కేసుదర్యాప్తులోవుంది.

మంచినీటిసమస్యను పరిష్కరించండి

తొర్రూర్, అక్టోబరు 4: నల్లలబావిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ జనాభాకు సరిపోనేటంత ట్యాంక్ లేనందున వరంగల్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రం ప్రజలు మంచినీటికోసం అల్లాడిపోతున్నారు. మేజర్ గ్రామపంచాయతి తొర్రూర్ వార్షిక ఆదాయం పదిలక్షలకు పైగా ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు లేక పురజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తొర్రూర్ పట్టణాన్ని పట్టిపీడించేది మంచినీటిసమస్య.

సుమారు 10 సంవత్సరాలక్రితం ఆనాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని 4,300 లీటర్ల నీరుపట్టే ట్యాంక్ నిర్మించారు. కాని ఇప్పటికి తొర్రూర్ పట్టణం పదింతలు పెరిగింది. జనాభా పదివేలకు చేరుకుంది. పదిరెట్లు ఆదాయం కూడా పెరిగింది. కాని అభివృద్ధిలో మాత్రం అధమస్థానంలో ఉంది. ఇలాంటిపరిస్థితుల్లో మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారంకోసం తీసుకుంటున్న చర్యల మాటెలా ఉన్నా, ప్రస్తుతం సరఫరా అవుతున్న నీటిని అక్రమంగా మెయిన్‌పైపులనుంచి మోటారుపంపుసెట్టుల ద్వారా పొందుతున్న ఇళ్ళ యాజమానులపై చర్య తీసుకోకపోవడం మూలంగా నీరు దొరకడంలేదు. పైగా కొందరు అధికార బలంతో ఒకటికంటే ఎక్కువ పైపుకనెక్షన్‌లను తీసుకొని పెద్దపెద్ద అండర్‌గ్రౌండ్ ట్యాంక్‌లను నిర్మించుకొన్నందున పదికుటుంబాలకు చేరవలసిన మంచినీరు ఒకే కుటుంబం వారికి చెందడంతో నీటిఎద్దడి మరింత జటిలంగా పరిణమిస్తున్నది.

ఇక నల్లాలబావికి అమర్చిన కరెంటుమోటార్లు నెలలో రెండుమూడు సార్లు కాలిపోతాయి. అయినా గ్రామపంచాయతి అధికారులు పట్టించుకోరు. సుమారు రూ. 20 వేల విలువచేసే పరికరాలు కొనుగోలుచేసి వృధాగా పడవేయడంతో అవి తుప్పుపట్టిపోతున్నాయి. ప్రస్తుతం త్రాగుచున్న నల్లాలబావిలోని నీటివల్ల కీళ్ళనొప్పుల్లాంటి రోగాలు సంభవిస్తాయని డాక్టర్ పరీక్షలో తేలినట్లు తెలిసింది. బావిలోనూ, వాటర్‌ట్యాంక్‌లోనూ దినం తప్పి దినం బ్లీచింగ్‌పౌడర్ కలుపవలసి ఉండగా సంవత్సరానికోసారి కలపడంతో నల్లాల్లో పురుగులు ప్రవహిస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. పక్కారోడ్లు లేక వర్షాకాలంలో బురదలో నడువవలసివస్తున్నది. మురికికాలువలుగాని, మరుగుదొడ్లుగాని లేకదోమలు వ్యాపించి అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఈసారైనా గ్రామపంచాయతివారు శ్రద్ధతీసుకొని ఓవర్‌హెడ్‌ట్యాంక్ నిర్మాణం చేపట్టి మంచినీటి సమస్యను తీర్చాలని తొర్రూర్ ప్రజలు కోరుచున్నారు.

సి. కె. పల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ బదిలీ

ధర్మవరం, అక్టోబరు 4:(నవవార్త): ధర్మవరం సబ్‌డివిజన్‌లోని చెన్నేకొత్తపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి.రమణ కదేకల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

కదేకల్ ఎస్.ఐ.గా నున్న శ్రీ సుకుమార్ యాడికి గ్రామానికి బదిలీ అయ్యారు.

దంపెట్లలో ప్రజాసదస్సు

ధర్మవరం, అక్టోబరు 4: (నవవార్త): బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామంలో గతనెల 24 న ప్రజా సదస్సు జరిగింది. రాష్ట్ర పట్టు, చేనేత, చక్కెర పరిశ్రమల శాఖా మాత్యులు శ్రీ జి. నాగిరెడ్డి సదస్సులో పాల్గొని కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించారు.

తమకు అంగన్‌వాడి సెంటర్ కావాలని, నెత్తివారంపల్లి చెరువుకట్ట నిర్మించాలని ఆ గ్రామ ప్రజలు మంత్రిని కోరారు. పిన్నదరిలో గృహాలు తమకు నిర్మించాలని షెడ్యూల్డ్ కులాలవారు మంత్రిని కోరగా, మరో 10 యిళ్ల నిర్మాణానికి మంత్రి శ్రీ నాగిరెడ్డి అక్కడికక్కడే ఆదేశాలు జారీచేశారు.

గుమ్మలగుంటలో పశువుల ఆస్పత్రి కావాలని రక్షితనీటి సరఫరా పథకాన్ని పూర్తిచేయాలని ముఖ్యంగా తమకు 'స్టోరు' కావాలని ఆ గ్రామస్థులు కోరారు.

గుమ్మలగుంట గ్రామంలో పెటర్నరీ ఆస్పత్రి త్వరలో ప్రారంభించబడుతుందని నీటిపథకం మంజూరైందని మంత్రి వివరించారు. 250 కార్డులకు తక్కువవుంటే ప్రత్యేకంగా స్టోరు ఏర్పాటు అసాధ్యమని బత్తలపల్లి ఎం.ఆర్.ఓ. శ్రీ నరసింహమూర్తి మంత్రికి వివరించారు.

ధర్మవరం-తాడిమర్రి వయా అప్పరాశ్చర్యు, సంఘమేశ్వరం రహదారి మరమ్మత్తు గావించాలని వారు కోరారు.

దంపెట్ల చెర్లోపల్లి ఎన్.టి.కాలనీలోనికి వంకనీరు యిళ్లలోకి వస్తున్నాయని, యీ విషయమై తగుచర్యలు గైకొనాలని సింగిల్ విండో అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర్లు మంత్రిని కోరారు.

ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పట్టుపరిశ్రమను అభివృద్ధిలోకి తేవాలన్న దృఢనిశ్చయంతో వుందని, రైతులు సమిష్టిగావుంటూ ఆర్థికంగా బాగుపడాలన్న ఉద్దేశ్యంతోనే ఎన్నో పథకాలను ప్రవేశబెట్టి యితోధిక సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు

ఇందులో భాగంగానే చేనేత పనివారికి గృహవసతితోబాటు ఆర్థికసాయం, మగ్గాలను కూడా ప్రభుత్వం రుణరూపేణా యిస్తుందని మంత్రి వివరించారు. దంపెట్ల, రామాపురం, కొడేకండ్ల, గెరిశంపల్లి, నెత్తివారంపల్లి, జ్వాలాపురం గ్రామాలలో సుమారు వందకుపైగా నేతపని వారున్నందున వారు ముందుకువస్తే వారందరకూ ఒకే ప్రాంతంలో గృహసముదాయాన్ని ఏర్పాటుచేయుటేలుండని కూడా మంత్రి వివరించారు. ఇందుకై స్టేట్ హైవేస్ కార్పొరేషన్ కూడా సిద్ధంగా వున్నట్లు ఆయన చెప్పారు.

సెరికల్చర్ డిప్యూటీడైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి రైతు తమకున్నపొలంలో ఒక ఎకరా మల్బరీ పంటపెడితే సంవత్సరానికి 20 వేల దాకా ఆదాయముండగలదని అందువల్ల రైతాంగం ముందుకువస్తే, తగుసౌకర్యాలు కల్పించగలమని అన్నారు. రైతులు ఆర్థికంగా బాగుపడాలంటే యిది ఎంతో అవసరమని యీ విషయమై రైతులు ఆలోచించాల్సిందిగా ఆయన కోరారు. ఆర్డీఓ శ్రీ వీరభద్రరావు, సెరికల్చర్ ఎ.డి.శ్రీ సి.మనోహరరెడ్డి, ఎస్.ఎఫ్.సి. మేనేజర్ శ్రీ టి.కుమారస్వామి తదితరులు ప్రసంగించారు.

సెరికల్చర్ అధికారులతోబాటు, రెవెన్యూ, హౌసింగ్, పి.ఆర్.తదితర డిపార్టుమెంట్ అధికారులు సదస్సుకు హాజరయ్యారు.

ధర్మవరం పట్టణ "దేశం" అధ్యక్షులు శ్రీ యం.రాజగోపాల్, బత్తలపల్లి సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు శ్రీ కృష్ణమాచార్యులు, సూర్యనారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

చేర్యాలలో ఇటీవల జరిగిన వయోజన విద్యా కార్యకర్తల ఉరేగింపు

తమవికాని మునిసిపాలిటీలపై తె.దే.పక్షపాతం

కర్నూలు, అక్టోబరు 4: కర్నూలు మునిసిపాలిటీ బకాయిపడిన రెండుకోట్ల రూపాయలను విడుదలచేయాలని కాగ్రెస్(ఐ) పార్టీ రెండవదినంకూడా కలెక్టరు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టింది. నిరాహార దీక్షా శిబిరంను డి.సి.సి.ఐ ప్రెసిడెంట్ శ్రీ బొజ్జా వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ బొజ్జా వెంకటమ్మ మాట్లాడుతూ నిధులు రాకుండా అడ్డుపడుతున్న టి.డి.పి. ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రెండవరోజున బుధవారం జరిగిన దీక్షకు నాయకత్వం వహించిన మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ సలాంబాష మాట్లాడుతూ 'దీక్షలేకాదు ప్రాణత్యాగానికైనా' సిద్ధపడుతామని అన్నారు.

చైర్మన్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 75 మునిసిపాలిటీలలో కాంగ్రెస్‌పార్టీ అధికారం కైవసం చేసుకున్నందుకు తెలుగుదేశం ముఖ్యమంత్రి మునిసిపాలిటీలపట్ల కన్నెర్రచేశారని ఆరోపించారు.

'ఇది విశ్వామిత్ర షూటింగ్‌కాదు. పట్టణానికి ప్రభుత్వంనుండి రావలసిన నిధుల సమస్య' అని ముఖ్యమంత్రిని ఎద్దేవా చేస్తూ బాధ్యత గుర్తించాలన్నారు.

ఈ కార్యక్రమమునకు కర్నూలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కల్కూర చంద్రశేఖర్, జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ బి.జె.ఎల్లయ్య, రాష్ట్ర పి.సి.సి.ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ప్రకాశ్ రెడ్డి ఇతర కాంగ్రీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ముందు కాంగ్రెస్‌నాయకుల బైఠాయింపు

కర్నూలు, అక్టోబరు 4: కర్నూలు మున్సిపాలిటీకి రావలసిన రెండుకోట్లరూపాయల బకాయిల సత్వరవిడుదలకై రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు మూడురోజులుగా చేస్తున్న ఆందోళన ఈ నెల 27నాటికి క్రొత్త మలుపు తిరిగింది. 25వ తేదీ రాత్రి 7గంటలకు రెండవటౌన్ పోలీసులు నిరాహారదీక్షా శిబిరం షామియానాలు తొలగించారు. జిల్లా పోలీస్‌కార్యాలయం ప్రవారిగోడముందు నిరాహారదీక్షలు చేయరాదని పోలీసులు ఆజ్ఞ్ఞపణ తెలిపారు. దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రెండవటౌన్ పోలీస్‌స్టేషన్‌ముందు ఆకాశాన్ని మిన్నంటే నినాదాలుచేశారు. పోలీసు జులుం నశించాలి, సన్యాసిరాజ్యం నశించాలి, అవినీతి ముఖ్యమంత్రి రాజీనామాచెయ్యాలనే నినాదాలతో తొలగించిన షామియానాను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. కర్నూలు ఎమ్మెల్యే శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి, మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం. సుధాకర్‌బాబు రాష్ట్ర పి.సి.సి.(ఐ) కార్యదర్శి శ్రీ ప్రకాశ్ రెడ్డి, కర్నూలుపట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ కల్కూర చంద్రశేఖర్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. ప్రెసిడెంట్ శ్రీ సూర్యనారాయణ, జిల్లా ఎన్.టి.యు.సి. ప్రెసిడెంట్ శ్రీ ప్రభాకర్ రెడ్డి రెండవ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారిలో వున్నారు.

షామియానా తిరిగివేసేందుకు సమ్మతించకపోవడంతో కార్యకర్తలందరు స్టేషన్‌ముందు దాదాపు అర్ధగంటసేపు బైఠాయించారు. ఎమ్మెల్యే శ్రీ వి రాంభూపాల్‌చౌదరి పోలీసులతో చర్చలు జరుపగా పోలీస్టులు తిరిగి షామియానావేస్తామని అంగీకరించడంతో వారు కలెక్టరు కార్యాలయంముందు నిరాహారదీక్షకు పూనుకున్నారు.

ఆంధ్రపత్రిక

FIRST & FOREMOST CHOICE OF TELUGU READERS FOR OVER 81 YEARS NOW.

Presents

సూపర్ హీరో

By మన్నెంశారద



తెర్పై అతను యావదాంధ్రుల హృదయ విపేత. కానీ తెర వెనుక అతను జీవితంలో పడ్డ ఘర్షణలూ, పోరాటాలూ తెలుసుకోవాలంటే...

"సూపర్ హీరో" అంతరంగాన్ని చదువండి!

20-10-'89 సంచికలో ప్రారంభం!

Printed and Published for NageshwaraRao, EstatesLtd., by S. NageshwaraRao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editorial Adviser: S.Radhakrishna,

విజయదశమికి ప్రత్యేకబస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:
విజయదశమి పండుగ సందర్భంగా శెలవులలో విజయవాడ, కర్నూలు, మాచెర్ల, కరీంనగర్, వరంగల్ తదితర ప్రాంతాలకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడుపుతున్నది.

ఈ నెల 7, 8 తేదీలలో నగరంలోని గౌలిగుడా, సికింద్రాబాద్ పికెట్ జూబిలీ బస్సు స్టేషన్, దిల్‌సుక్‌నగర్‌లనుంచి ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతుందని, అడ్వాన్సుగా సీట్లను ఈబస్సు స్టేషన్లలో రిజర్వు చేసుకోవచ్చునని, సచివాలయం వద్దకూడా రిజర్వేషన్ కౌంటర్‌లో ఈ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది

తిరుపతి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకరైళ్ళు

మధ్యరైల్వే ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నది.

రెండు ప్రత్యేకరైళ్ళు ఈనెల 5, 7 తేదీలలో హైదరాబాద్ నుంచి తిరుపతికి కాజీపేట, విజయవాడ, గుంటూరు మీదుగా నడుస్తాయి. 5, 7 తేదీలలో రాత్రి 7 గంటలకు హైదరాబాదు స్టేషన్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10-50 నిమిషాలకు తిరుపతి చేరుకుంటాయి.

తిరుపతిలో 6, 8 తేదీలలో రాత్రి 9-50 నిమిషాలకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాద్ చేరుకుంటాయి.

సికింద్రాబాద్, విశాఖపట్టణం, తిరుపతిలకు మరో రెండు ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నారు.

ఈ నెల 6, 13 తేదీలలో సికింద్రాబాద్ నుంచి రాత్రి 7-15 నిమిషాలకు బయలుదేరి మరసటిరోజు ఉదయం 8-50 నిమిషాలకు విశాఖపట్నం చేరుకుంటాయి. 7, 14 తేదీలలో విశాఖపట్నంలో మధ్యాహ్నం 2-15 నిమిషాలకు ఆ రైళ్ళు బయలుదేరి తిరుపతి మరసటిరోజు ఉదయం 5-10 నిమిషాలకు చేరుకుంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అటవీశాఖ

35వ వన్యప్రాణిసప్తాహం సందర్భంగా

భాగ్యనగర్ నందనవన ప్రాజెక్టుకు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

డా. నందమూరి తారకరామారావుగారు

తేది: 5-10-89 సా. 5-00 గం.లకు

ప్రారంభోత్సవంచేస్తారు

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖామాత్యులు

శ్రీ కె. సురేందర్ రెడ్డి గారు

అధ్యక్షత వహిస్తారు

సభాస్థలి: నారపల్లి, హైదరాబాదు-వరంగల్ రహదారిపై ఉప్పల్‌రోడ్డు రవాణాసంస్థడిపోనుండి మూడు కి.మీ.దూరమున

కార్యక్రమం

సాయంత్రము:

* 5-00 గం.లకు
* ఆంధ్రప్రదేశ్ గౌ. ముఖ్యమంత్రి గారిచే మొక్కలునాటుట
* దుప్పులను వనములోనికి వదులుట
* భాగ్యనగర్ నందనవన ప్రాజెక్టు ప్రారంభోత్సవము
* శ్రీ పుష్పకుమార్, ముఖ్య ప్రధాన అటవీసంరక్షణాధికారిచే స్వాగతము
* గౌ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్ జిల్లాపరిషత్, రంగారెడ్డి అధ్యక్షులు గారి ఉపన్యాసము
* గౌ. శ్రీ కె. సురేందర్ రెడ్డి అటవీశాఖామాత్యులువారిచే అధ్యక్షోపన్యాసము,
* ముఖ్యమంత్రిగారి ప్రసంగము, బహుమతి ప్రదానము

అందరూ ఆహ్వానితులే

తెలుగునమాచారంRo.No. 780/Ad1/C2/89

మున్సిపల్ నిధులకై చైర్మన్ ధర్నాకొనసాగింపు

కర్నూలు, అక్టోబరు 4:
కర్నూలు మున్సిపాలిటీకి కేటాయించిన రెండుకోట్లరూపాయలను వెంటనే విడుదల చేయాలని, మున్సిపల్ చైర్మన్ శ్రీ సుధాకర్‌బాబు అధ్యక్షంలో కలెక్టర్ ఆఫీసుముందు ధర్నా నిర్వహిస్తుండగా కిందటినెల 27 వతేదీ రాత్రి పోలీసులు ధర్నా ప్రదేశంలోని షామియానా తదితర వస్తువులను తీసివేసారని ధర్నాకార్యక్రమానికి అంతరాయం కలిగిందని తీసివేసిన షామియానాను తిరిగి ధర్నాప్రదేశంలో నిర్మించేవరకు పోలీసుస్టేషనుముందుకూడా శాంతియుతంగా ఆందోళనకార్యక్రమం చేపడతామని కాంగ్రెస్ కార్యకర్తలు, ఐ.యన్.టి.యుసి. కార్యకర్తలు తెలిపారు.

ప్రభుత్వం బర్తరఫ్ రిట్ త్రోసివేత

హైదరాబాదు, అక్టోబర్ 4:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేయటానికి గవర్నర్ కుముద్‌బెన్ జోషికి కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీచేయాలంటూ శ్రీ సుధాకర్ రెడ్డి రాష్ట్రహైకోర్టులో దాఖలుచేసిన రిట్‌పిటీషన్‌ను స్వీకరణస్థాయిలోనే న్యాయమూర్తులు బుధవారం డిస్మిస్‌చేశారు.

స్పీకర్‌పై సుప్రీంకోర్టులో "కంటెమ్ప్టు" కేసు జరుగుతున్నది గనక ఆ రిట్‌ను దాఖలు చేయాల్సిన అవసరంలేదని న్యాయమూర్తులు తమతీర్పులో పేర్కొన్నారు.

జర్నలిస్టు శేషాద్రి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 4:
సీనియర్ జర్నలిస్టు, శ్రీ ఆర్. వి. శేషాద్రి ఈ రోజు తెల్లవారు ఝామున నిజామ్స్ వైద్య విజ్ఞానసంస్థలో మరణించారు. ఆయన వయస్సు 57 సంవత్సరాలు ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా శ్రీ శేషాద్రి హృద్రోగంతో బాధపడుతుండేవారు.

శ్రీ శేషాద్రి గత 40 ఏళ్ళుగా కర్నూలు పట్టణంలో పి. టి. ఐ, యు. ఎన్. ఐ. ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ మొదలగు దినపత్రి

కల విలేఖరిగా పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాదులో 'ఉదయం' సీనియర్ రిపోర్టరుగా పనిచేస్తున్నారు.

శ్రీ శేషాద్రి మరణం పట్ల మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి, మాజీ మంత్రులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, హైదరాబాద్, కర్నూలుపట్టణాల్లోని జర్నలిస్టులు ఈ రోజు పంజాగుట్టలోని ఆయన నివాసానికి వెళ్ళి శ్రీ శేషాద్రి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

హెచ్. యు. జె. సంతాపం

హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. కేశవరావు శ్రీ శేషాద్రి మరణంపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

రెండోదఫాచర్చలకు ఢిల్లీచేరినబోడోలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:
బోడో సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కనుగొనే నిమిత్తం రెండవదఫా త్రైపాక్షిక చర్చల్లో పాల్గొనేందుకు శ్రీ ఉపేంద్ర బ్రహ్మ నాయకత్వంలోని 16 మంది సభ్యుల అఖిలలోడో విద్యార్థి సంఘ ప్రతినిధి బృందం మంగళవారం ఇక్కడకు చేరుకుంది.

అస్సాం ప్రభుత్వం నిర్వహించిన మొదటి దఫా చర్చల్లో పాల్గొన్న సంక్షేమశాఖ సహాయమంత్రి శ్రీమతి రాజేంద్రకుమారిబాజ్‌పాయ్ కేంద్రం తరఫున రెండవదఫా చర్చల్లో పాల్గొంటారు. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా నాయకత్వంలో అస్సాం ప్రభుత్వ ప్రతినిధి బృందం కూడా చర్చల్లో పాల్గొనే నిమిత్తం ఇక్కడకు చేరుకుంటుంది.

ఇంతకుముందు అనుకున్న ప్రకారం రెండవదఫా చర్చలు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

పోలీస్ అధికారిపై నర్సింగ్ స్కూల్ రిట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 4:
విజయవాడ 7వ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారిపై కొన్ని ఆరోపణలు చేస్తూ, విజయవాడలోని "సాయికరుణ నర్సింగ్ స్కూల్" యాజమాన్యం దాఖలుచేసిన రిట్ పిటీషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. వెంకట్రామరెడ్డి విచారణకై గురువారంనాటికి వాయిదావేశారు.

దీనిపై వెంటనే కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వన్యాయవాదిని, న్యాయమూర్తి శ్రీ వెంకట్రామరెడ్డి ఆదేశించారు.

ఇదివరకే ఈ విద్యాసంస్థకు ప్రభుత్వ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ గుర్తింపులేదని ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన వార్త ఆధారంగా దర్యాప్తు పేరుతో పోలీస్ అధికారి ఈ విద్యాసంస్థ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నాడని రిట్‌లో ఆరోపించారు.

హైకోర్టులో రిట్‌ను దాఖలుచేసిన అనంతరం సంస్థలోని బీరువాల తాళాలు బ్రద్దలుకొట్టి రికార్డులతో సహా సుమారు రు.45 వేల నగదును తీసుకువెళ్ళాడని యాజమాన్యం రిట్‌లో ఆరోపించారు.

నర్సింగ్ స్కూలులోని విద్యార్థులంతా కేరళకు చెందినవారేనని, స్కూలుకు చెందిన హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులను పోలీస్ అధికారి శాళిచేయించారని కూడా రిట్‌లో పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ నిర్వహణలో తనకులేని అధికారాలను పోలీస్ అధికారి తీసుకుని వ్యవహరిస్తున్నాడని, విద్యాచట్టం, నర్సింగ్ చట్టాలలో విద్యాసంస్థపై అజమాయిషీచేసే అధికారులను పేర్కొన్నామనీ, పోలీసులకు దానితో ఎటువంటి సంబంధంలేదని కూడా యాజమాన్యం రిట్‌లో స్పష్టం చేసింది.

మార్చికి గ్యాస్‌తో విద్యుత్

రాజమండ్రి,అక్టోబరు 4:: వచ్చే మార్చి మాసానికి గ్యాస్‌తో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కాగలదని, పరిశ్రమలకు ఇప్పటివరకు గ్యాస్ మాత్రమే సరఫరా చేస్తున్నామని, విద్యుత్‌ను కూడా సరఫరా చేయడం జరుగుతుందని ఒ.ఎన్.జి.సి. జనరల్ మేనేజర్ శ్రీ బి.ఎం.ఎన్. రావు తెలియజేశారు.

మొదటిసారిగా విశ్వేశ్వరంలో గ్యాస్ పవర్‌స్టేషన్ నిర్మిస్తున్నామని, ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌వల్ల ఉభయగోదావరి జిల్లాల్లోని పరిశ్రమలకు ఎక్కువ ఉపయోగం లభిస్తుందని ఆయన చెప్పారు.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గ్యాస్ సరఫరా ఎక్కువగా జరుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



కదిలే ప్రాణి ప్రకృతికి అందం అప్పుడే మన జీవితంలో ఆనందం

ప్రకృతి అందాన్ని మరింత శోభాయమానం చేయడమే కాదు చైతన్యమయమూ చేస్తాయి ప్రాణులు. వాటివల్లే ప్రకృతి సమతూకం పరిరక్షింపబడుతుంది. ఉదయించే సూర్య చంద్రులు, కదిలే ప్రవాహము ప్రకృతి అందాన్ని ఎలా యినుమడింపచేస్తాయో ఎగిరే పక్షీ, పరుగెత్తే జంతువూ, ప్రాకే సరీసృపమూ అలాగే ప్రకృతికి వింతశోభను చేకూరుస్తాయి. సాధువైన జింకే కాదు

క్రూరమైన పెద్దపులి కూడా సౌందర్యానికి ప్రతీకే. మానవ జీవితాన్ని రసాత్మకం చేయడానికి యీ రెండూ అవసరమే.

అందుకే వన్యప్రాణుల వేటపై నిషేధం.

అందుకే వన్యప్రాణుల సంరక్షణకు అభయారణ్యం.

వన్యప్రాణుల్ని సహజ వాతావరణంలో చూస్తే నే అందం. ప్రాణభీతితో భయం భయంగా, బితుకు బితుకుగా కదిలే వాటి చలనంలో వాస్తవికత వుండదు. అలరించే గుణం వుండదు. మనసును రంజింపచేసే చైతన్యం కనిపించదు.

అందుకే వాటి మానాన వాటిని బ్రతకనిద్దాం.

వాటివైపు తుపాకీని కాక కెమెరాని గురిపెడదాం.

చంపిన జంతు భాగాలతో కాక తీసిన ఫొటోలతో మన ఇంటి గోడల్ని అలంకరిద్దాం.

కళ్ళముందు నిత్య సౌందర్యాన్ని నిలుపుకుందాం.

ఈ సత్యాన్ని గుర్తించడానికే, పదుగురికీ చాటడానికే జరుపుకుంటున్నాం మనం ప్రతివీటా

వన్యప్రాణి సప్తాహం



బుద్ధ దేవుని సందేశంతో ప్రభావితమైన దేశంలో, ఆచార్య నాగార్జునుని బోధనలు ప్రతిధ్వనించే గడ్డపై సకల జీవజాలం పట్లా కారుణ్య దృక్పథం ప్రదర్శించడం వెన్నతో పెట్టిన విద్య. పక్షుల్నీ, జంతువుల్నీ, సరీసృపాల్నీ పూజించడం అనాదిగా మన సాంప్రదాయం. ఈ సాంప్రదాయాన్ని మనమూ కొనసాగిద్దాం. పూజించకపోయినా కనీసం ప్రేమిద్దాం.

ఆశ్రమ జీవన విధానాన్ని ప్రేమించే మన ముఖ్యమంత్రి

శ్రీ నందమూరి తారక రామారావు గారి సారధ్యంలో

రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రాణుల సంరక్షణకు, వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా అనేక చర్యలు చేపట్టింది. తత్ఫలితంగా వన్యప్రాణి సంపద రాష్ట్రంలో ఎంతగానో అభివృద్ధి చెందింది.

- వన్యప్రాణుల పరిరక్షణ కోసం మొత్తం 10,000 చ.కి. మీటర్ల మేరకు విస్తరించిన 17 అభయారణ్యాలు రాష్ట్రంలో వున్నాయి.
- వన్యప్రాణులను వేటాడి చంపడాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధ చట్టం ప్రస్తుతానికి 1993 వరకు అమలులో వుంటుంది.
- మూడువందల సంవత్సరాల తర్వాత ఏనుగులు మళ్ళీ మన రాష్ట్రంలోని తమ స్వస్థలాలకు చేరుకున్నాయి. చిత్తూరు జిల్లాలో స్థానిక ప్రజలు వీటిని జాగ్రత్తగా సంరక్షిస్తున్నారు.
- 1979లో మన రాష్ట్రంలో కేవలం 36 పెద్దపులులు మాత్రమే వుండగా 1989 నాటికి వీటి సంఖ్య 235కి పెరిగింది.
- అంతరించిపోయినట్టుగా భావించిన "బట్టమేక పక్షి" కర్నూలు జిల్లా రోళ్ళపాడు వద్ద నివాసం ఏర్పరచుకుంది. (ప్రస్తుతం ఈ పక్షులు 70 వరకు యిక్కడ వున్నాయి).
- జర్డాన్స్ కోర్సర్ అనబడే పక్షి ప్రపంచంలోనే అరుదైపోయింది. ఈ పక్షి చిత్తూరు జిల్లాలో 1986లో కనిపించింది.
- హైదరాబాదు, విశాఖపట్నంలలో రెండు జంతు ప్రదర్శన శాలలు వున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన మరొక జంతు ప్రదర్శనశాల తిరుమల వద్ద ఏర్పాటవుతోంది.
- దేశంలోనే మొట్టమొదటి డాల్ఫినేరియం, సముద్ర జలచరాల అభయ ప్రాంతం మనరాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి.
- కృష్ణ జింకను రాష్ట్ర జంతువుగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, వేపచెట్టును రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం ప్రకటించింది.